UNIVERSAL LIBRARY
OU_204275
UNIVERSAL LIBRARY

OUP—881—5-8-74—15,000.

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T83.1 V45K   Accession No. T 2795

Author వెంకటరామశాస్త్రి

Title కథాసరిత్సాగరము

This book should be returned on or before the date last marked below.

6 . వ . భాగము

కథాసరిత్సాగరము

ఆఱవ భాగము.

వేదము వేంకటరాయశాస్త్రి ప్రణీతము.

చంద్రికాముద్రణాలయమున ముద్రితము.

1912.

వేదము వేంకటరాయశాస్త్రి అండ్

4. మల్లికేశ్వరస్వామిగుడి

మహాభిషేక లంబకము.

౧-వ తరంగము.

క. శ్రీకృతిస్నులఁ దాంపెవముప
రాతిరియు దేవుఁడు ప్రేంచు రిపీ నుత్తస్తా
త్యాతత శుండా ఛమను
ప్రాతంబుల నతఁడు విష్ణురా జేలు మిముకా.

అట్లు గోవిందకూటమందు నరవాహనదత్తుఁ డుండఁగా నొకనాఁ డతనిని ఆస్థానస్థితుని ఆకాశమార్గమున వచ్చి సందర్శించి అమృతప్రభుఁ డను విద్యాధరేశ్వరుఁడు మున్నితని నగ్నిపర్వతమునుండి రక్షించినవాఁడు తన్నుం దెలుపుకొని ప్రమోక్క చక్రవర్తి వలనం ప్రీతిపూర్వకంబు నయతిథిసత్కారంబు నడసి యిట్లు విన్నవించెను.—'మహాప్రభూ, దక్షిణదిక్కున మలయమని మహాపర్వతము గలదు. అందు ఆశ్రమంబున వామదేవుఁడని మహాముని కలఁడు. ఆయన నిన్నేమో పనిమీఁద నచటికి ఒంటరిగా రమ్మని కోరుచున్నాఁడు. పిలువ నన్నుం బంపినాఁడు. నేను పూర్వమే నిన్ను నాదారినుగా సాహాయించ కొనియుంటిని గదా, కాన నిప్పుడు వచ్చితిని. మఱి రహస్యముగా ఆ మునికడకు సిద్ధికై పోవుదము.'

అంతట వల్లెయని నరవాహనదత్తుఁడు భార్యలను సేనలను అచటనే యుంచి తరలి నభోమార్గంబున నప్పాడ మలయాచలంబున కరిగి అందు వామదేవమహామునిని ముదిమిచే పాండురత్వ మొంది ఉన్నతమూర్తియై మాంసహీనంపుఁ గనుగుహాలలో మెఱయుచున్న కనుపాపమణులు గలిగి విద్యాధరేంద్రరత్నములకు తావలమై వెల్లజటాలలితుండై సాహాయ్యార్థమే తెంచిన హేమాచలంబుంబోనివానిని దర్శించి యతనిగులకు నమస్కరించెను. మునియు రాజున కాతిథ్య మొసంగి యిట్లు వాక్రుచ్చెను:—“నీవు కాముఁడవు, పూర్వము దగ్ధుఁడ వయ్యాను రతిమీఁదితుష్టిచే శంభునిచే సర్వవిద్యాధరులకును చక్రవర్తివిగా నిర్మింపఁబడినాఁడవు! ఈనాయాశ్రమంబున కడులోఁతయినగుహాలోపల రత్నము లున్నవి, వానిని నేను చెప్పెదను, నీవు సాధింపుము. సిద్ధరత్నునికి నీకు మందరదేవుఁడు జయ్యుఁడగును. ఇంనాలకే ముక్కంటియాజ్ఞచే నేను నిన్నిటను రావించితిని.’ ఇట్లు తెలిపి యాముని నరవాహనదత్తునిక రతి సాధనవిధానము నుపదేశించెను.

అంత చక్రవర్తి సంతోషంబున గుహాం జొచ్చెను. ... నుప్పతిల్లిన నానావిఘ్నములను జయించి యాతం డరుగుచు ... ననర్గళగళగర్జనంబు సేయుచు మత్తవారణేంద్రంబు ఆతనిమీఁదికి వచ్చెను. అంత నాతండు దానిని మొగంబున పిడికిటం బొడిచి ... రెండవగు బుంచి లగుప్రమెఱసి యెక్కి కూర్చుం

డెను. 'బళి! మహాగజరత్నము చక్రవర్తికి నీకు సిద్ధించినది' అని తత్కాలంబున గుహామధ్యంబున నశరీరవాణి వినఁబడెను. అనంతరము ఆతఁడు నాగేంద్రసదృశ మయిన కత్తి నొకటిం గాంచి చక్రవర్తిత్వలక్ష్మీకీల్జడంబోలె దానిని కేలం గొనియెను. 'బళి! నీకు ఖడ్గరత్నము సిద్ధించినది' అని యప్పుడు గుహాలో అశరీరవాణి వినంబడియెను. అనంతర మాతఁడు ఆగుహాలో చంద్రికారత్నమును, కామినీరత్నమును, విధ్వంసిని యను పేరి విద్యారత్నంబును, సాధించెను. ఇబ్బంగిని కోలను గందపు ప్రమానును అని మున్ను పేర్కొన్న యా గెండురత్నంబులతోఁ గూడ నేడు రత్నములను పనివేళ తోడ్పడువానిని మాహాత్మ్య మొసంగువానిని నరవాహనదత్తుఁడు సాధించెను. అంత నతఁడు గుహ వెలువడి వామదేవమహర్షిం గాంచి సర్వము సిద్ధించిన దని తెలిపెను. అంతట ముని ప్రీతిమెయి చక్రవర్తితో 'వత్సా, మహాచక్రవర్తిరత్నము లెల్ల నీకు సిద్ధించినవి. ఇంక రమ్ము, కైలాసము నుత్తరపార్శ్వమందున్న యా మందర దేవుని గెలువుము. ఇరుపజ్జలమహాచక్రవర్తిలక్ష్మిని అనుభవింపుము.' అని పలికెను.

అంత నాతనికి నమస్కరించి చక్రవర్తి అమృతప్రభునితో మింటిదారిం దరలినవాఁడై గోవిందకూటమునందు తన యత్త మహాప్రభావపురాలు ధనవతి కాచుచున్న తనవిడిదలఁ జేరెను. అందు తనరాణివాసంబులును మంత్రులును విద

ధరేంద్రులును తనదారినే యెదురుసూచుచుండి తనరాకకు కరము సంతోషంబునం దేలిరి. అంతటఁ గూర్చుండినవాఁడై చక్రవర్తి వారలకుఁగా వామదేవమహర్షి దర్శనంబును గుహా ప్రవేశంబును రత్నసిద్ధియు వర్ణించెను. అంత దివ్యతూర్య వాదన విద్యాధరీనర్తన పానగోష్ఠీ భూయిష్ఠంబుగా మహో త్సవం బాయెను.

మఱునాఁడు క్రూరగ్రహములు శత్రుస్థానమందును సౌమ్యగ్రహంబులు కేంటకస్థానంబులందును గలిగి సర్వాన్యసంప త్సంపన్నంబయి తనకు బుద్ధిప్రదంబైన శుభలగ్నంబున కృత మంగళుండయి చక్రవర్తి శంభుదత్తం బయిన యాబ్రహ్మనిర్మిత పద్మవిమానం బెక్కి మందరదే[illegible]మూర్ధము ససైన్యుండై అంతఃపురంబులతో నభోమార్గంబున [illegible]యలుదేఱెను. ఇతని చుట్టును దళవాయి హరిశిఖుని యా[illegible]బడి భటులు భీతులు గంధర్వరాజ విద్యాధరాధిపులు నడచిరి. జ్ఞానిని యు[illegible] తల్లి ధనవతితోఁగూడ చండసింహుండును, వీరుఁడు పింగళగాం[illegible] రుఁడును, అట్లే బలాఢ్యుఁడా వాయుపథుఁడును, విద్యుత్పుంజుఁ డును, అమితగతియు, కాలకూటపతియు, మహాదంష్ట్రునితోఁ గూడ మందరుండును, రాజు[illegible]ఁడు అమృతప్రభుండును, సాగరదత్తునితోఁగూడ వీరుఁడు చిత్రాంగదుండును, వీరును ఇంక గౌరిముండుని యాశ్రితు[illegible]న యితరవిద్యాధరేశ్వరు లును ఎల్లవారును తమతమబల[illegible]ములతోడ ఆవిజిగీషునితోఁ

గూడ నడచిరి. ఆసమయంబున ఆకసమెల్ల నితనిసేనచే చాటు పడఁగా ప్రొద్దు ఇతని తేజంబునకు తన తేజము ఓడిపడినలజ్జ చేతనుంబోలె ఎటనో డాఁగిపోయెను. దేవర్షిసమునాయసంసే వితంబయిన మానససరోవరమును దాఁటి నాకస్త్రీలీలోద్యానం బయిన గంధశైలంబును దాఁటి చక్రవర్తి తనకీర్తిప్రవాహ యన స్ఫటికధవళం బయిన కైలాసమహీధరంబుకడ నిలిచెను.

అచట వేలుపుఁటేటిదరిని కూర్చున్న నరవాహనదత్తునితో మందరుండు ప్రణయబంధురంబుగా నిట్లనియె:—'దేవా, ఇచటనే మందాకినిగట్టున నిలువవలయును. ఈ కైలాసమును ఉల్లంఘించుట శుభముకాదు. హరుని నివాసమును దీనిని పై దాఁటినయెడల తత్ క్షణమ విద్యలు నశించును. దీని యుత్తర పార్శ్వమునకు త్రిశీర్షగుహాదారిని పోవలయును. దానిని దేవమాయుఁడను రాజు కాచుచున్నాఁడు. అతఁడు కడు దీనుస గాఁడు ఆతని నోర్వక పోవఁదరముగాదు.' ఇట్లు మందరుఁడు పలుకఁగా ధనవతియు ననుమోదింపఁగా నరవాహనదత్తుఁడు ఆదిన మచ్చటనే నిలిచెను. దేవమాయునికి సామపూర్వకంబుగా దూతం బంపెను. ఆతఁడు మంచిమాటల సరకుగొనక ఇతని శాసనమును తిరస్కరించెను. మఱునాఁడు చక్రవర్తి తన రాజులు యుద్ధసన్నాహంబున తమతమబలంబులతో సిద్ధపడి వెంటరా నాదేవమాయునిమీఁదికి దాడివెడలెను. దాని నెఱింగి దేవమాయుండును. వరాహ వజ్రముష్టి ప్రభృతి బహురాజసము

న్వితుఁడై సేనాసనాథుండై లేచి వచ్చి చక్రవర్తి నెదుర్కొనెను. అంతట నిరువాగుం దలపడఁగా నావెండికొండయందు సురసంఘాతవిమానఘటలు నింగిం గ్రమ్మ, వ్రెచ్చినతలకాయ ముత్తంపువడగండ్లజడు లడలిడ, వీరగర్జారవంబులు పెల్లు మీఱ, ఘోరతరం బయిన కలనివాన కాఱు ప్రవర్తిల్లెను. దేవమాయునిదళవాయి వజ్రయోధుని వరాహుని చండసింహుండు కూల్చుట యబ్రము గాదు, మఱి దేవమాయునే యమాయుఁడు నరవాహనదత్తుఁడు పోర మోఁదుల సోలించి కట్టి తెచ్చుట చిత్రము. వాఁడు కట్టుఁబడఁగానే వాని మొదల వజ్రముష్టి మహాబాహు తీక్ష్ణదంష్ట్రాది మహారథులతోఁగూడ విఱిగిపాఱెను. అంత వేల్పులు బళిబళి యన నెల్లవారును విజయోర్జితుఁ జక్రవర్తిం గొనియాడిరి. అనంతరము ఆమహాప్రభువు కట్టు సేతేఁబడి యెదుట నిల్పంబడినయాదేవమాయుని ఓదార్చి కనికబున కట్లు విడిపించెను. బాహుజితుఁడు దేవమాయుండును వజ్రిముష్ట్యాదిసజానుచరులతోఁ గూడం బ్రణతుఁడై చక్రవర్తి శాసనమును శిరమున గ్రహించెను. అంతట పోరు ముగిసి యాదినము కడవఁగా మఱునాఁడు ప్రాతఃకాలమున ఓలగంబున చక్రవర్తి త్రిశీర్షగుహాప్రవేశేచ్ఛచేత నడుగఁగా పార్శ్వంబునం గొలుచుచున్న దేవమాయుఁడు తచ్చరిత్రంబు నిట్లు వక్కాణించెను.

దేవా, పూర్వము కైలాసంబు నుత్తరదక్షిణ పార్శ్వములు రెండును వేర్వేఱుగా నిద్దఱుచక్రవర్తులక్రింద విద్యాధరాశ్రితంబులై యుండినవి. ఇట్లుండ ఋషభుఁ డను నాతఁడు తపంబున శివుని మెప్పించి రెండు పార్శ్వంబులకును తా నొక్కఁడె చక్రవర్తిగా వర మొందెను. ఆతఁ డొకప్పుడు ఉత్తరపార్శ్వమునకుఁ జనుటకై కైలాసమును పైగా దాఁట బోయినవాఁడై క్రీడిహరుని క్రోధంబునం జేసి విద్యలు పోయి లంగూలెను. అంతట ఋషభుండు వెండియు ఘోరతపంబు సల్పి హరునికరుణ వడసి మునుపటివలెనే యిరుపక్షలకుం జక్రవర్తిగా వర మొంది యిట్లని విన్నవించుకొనెను.—'దేవదేవా, మాకు కైలాసోల్లంఘన మేమో లేదాయెను, మఱి యేదారిని నే నిరుపార్శ్వంబులకును చక్రవర్తిని కాఁగలను.' అంతట పినాకపాణి ఋషభుని కుత్తరదిగ్గమనార్థము కైలాసంబు సపుగుం దొలిచి గొప్పగుహాపథం బేర్పఱిచెను. అట్లు రంధ్రపడి కైలాసుఁడు దుఃఖితుఁడై పరమేశ్వరునితో నిట్లు విన్నవించి కొనియెను.—'స్వామీ, ఈనాయుత్తరభాగము మనుష్యుల కగమ్యమయి యుండినది. ఇపు డీగుహచేత వారికి సయితము గమ్యమైనది. దేవా, నామర్యాద యెప్పటియట్లే భంగపడకుండునట్లుగా కావింపుము.' కైలాసుం డిట్లు మొఱ యిడుకొనఁగా మహేశ్వరుఁడు గుహాల్లో కావలిగా దిగ్గజములను చూపువిసంపుఁబాంపతేండ్లను, గుహ్యకులను ఉంచెను. దాని

దక్షిణద్వారమున మహామాయుఁ డను విద్యాధరేశ్వరుని ఉత్తరద్వారమున చండిక నపరాజితను కాళరాత్రిని కావలి యుంచెను. ఇట్లు గుహను రక్షించి శంకరుఁడు మహారత్నములను సృజించి యీ వ్యవస్థ యేర్పఱిచెను.—'సిద్ధరత్నుఁడైన చక్రవర్తి ఈయిరుపజ్జలకుం జన నేర్చును. వేల్పులకును వారిభార్యలకును తద్భ్రాతలకును ఈదారి గమ్య మగును. ఆచక్రవర్తియనుమతి గల యుత్తరపార్శ్వంపు రాజులకును ఈదారి గమ్య మగును, తక్కొరులకుం గాదు.' ఇట్లు శంభుఁ డానతీయఁగా ఋషభకుఁడు చక్రవర్తిపద మనుభవించుచుండి గర్వాతిరేకంబున దేవతలతో పోరు వెట్టుకొని ఇంద్రునివజ్రాయుధంపు వ్రేటున మడిసెను. ప్రభూ, ఇది యీత్రిశీర్షగుహామ్నాయము మిముబోంట్లకుఁ గాని ఒరులకు ఈగుహ సొరరానిది. కాలక్రమంబున గుహాద్వారరక్షకుఁ డగునామహామాయుని వంశంబున దేవమాయుఁడను నేను జన్మించితిని. 'విద్యాధరులలో వీఁడు పుట్టినాఁడు, పోర నరులకు గెలువ నలవి గాఁడు. వీని గెలుచువాఁడు ఇట చక్రవర్తి కాఁగలఁడు. ఆతఁడు వీనికి దొర యగును, ఆప్రభువును వీఁడు కొలువవలసినవాఁడు.' ఇట్లని నాపుట్టినతఱిని దివ్యవాణి పలికెను. అట్టినన్ను నీవు జయించితివి, నీవు సిద్ధరత్నుఁడవు ప్రభావసంపన్నుఁడవు, కైలాసంబు నిరుపార్శ్వములకుం జక్రవర్తివి, మాదొరవు. కాన ఈత్రిశీర్షగుహను కడచి కడమశత్రువుల జయింపుము.—

అంతట చక్రవర్తి 'మంచిది, పోవుదము, ఈదినము గుహవాకిట నుందము, తెల్లవాఱినంత సంవిధానము సంతరించుకొని గుహం జొత్తము,' అని పలికి రాజు లందఱితోను దరలి వెంటనే త్రిశీర్ష గుహాద్వారంబున విడిసెను. సూర్యచంద్రులు లేక వెలుంగులేని లోతుగడుపుతో నాగుహ ప్రళయకాలంపు బెన్జీఁకటుల పుట్టినిల్లో యనం దోఁచెను. మఱునాఁడు ఆగుహను పూజించి నరవాహనదత్తుఁడు విమానగతుఁడై తలంచినమాత్రాన వచ్చినయానసద్రత్నంబులు తోడుగా సపరివారుఁడై ప్రవేశించెను. చీఁకటులను చంద్రికారత్నముల చేతను, పాములచూపువిషంబును చందనంబుచేతను, దిగ్గజములను హస్తిరత్నముచేతను, గుహ్యకులను ఖడ్గరత్నముచేతను, ఇతరవిఘ్నముల నితరరత్నములచేతను, తొలఁగం ద్రోసి దళంబులతోఁ గూడ గుహం గడచి యుత్తరద్వారంబున వెలువడియెను. అట్లు గుహాగర్భమునుండి వెలువడి మహారాజు వెండి పుట్టువులేని జీవుల లోకాంతరంబుంబోని యాకైలాసోత్తరపార్శ్వంబుం గాంచెను. 'బళిబళి! రత్నప్రభావప్రాప్తమాహాత్మ్యంబున చక్రవర్తీ, నీవు గుహం గడచితివి' అని యాసమయంబున మింట వాక్కు వినంబడియెను.

అంతట ధనవతీదేవమాయులు ప్రభువుతో నిట్లు విన్నవించిరి:—'దేవా, ఇట ద్వారమం దెప్పుడును కాళరాత్రి సన్నిహితయై యుండును. ఈమెరు పూర్వము అమృతమథనావ

సరంబున అమృతహరణోద్యుక్తుల దానవేంద్రులం జీల్చుటకై విష్ణుదేవుఁడు పుట్టించినాఁడు. యథోక్తులు మిముబోంట్లు దక్క-దక్కొరుఁ డెవ్వఁడును ఈగుహం గడవకుండునట్లు ఈమె నిచట శంభుదేవుఁడు కావలి యుంచినాఁడు. నీవు చక్రవర్తివి సిద్ధరత్నుఁడవు దీనిం గడచితివి. కాన నివు డీమెం బూజింపుము, పూజించిన నీమె విజయ మిచ్చును.' ఇట్లు ధనవతీదేవమాయులు నరవాహనదత్తునితో చెప్పినయత్తటిని పగలు తుది ముట్టెను. అంతం గైలాసోత్తరసానువులు సంధ్యారాగరంజితంబులై వెంటనే రానున్న పోకినెత్తుటిచల్లులాటమును సూచించునట్లొప్పెను. గుహాగర్భంబున తన్ను సరకుసేయనితడిపిఁగ చేతనో యన నాతనిబలమును చీఁకటిమొత్తవుం రెక్కొని పొదివికొనెను. తన్నుం బూజింపమిం గలిగిన కాళరాత్రి పగమొలకలో యన భూత బేతాళ డాకినీ ఫేరుకంబులు వేఁటలాడం దొడంగినవి. క్షణములో నాదళ మెల్ల నిదురపోయినట్లు అంతట నిశ్చేష్టం బాయెను. నరవాహనదత్తుఁ డొక్కరుఁడు మాత్రము ఆమోహంబుపాలు గాలేదు. అంత నాతఁ డా యిమము పూజింపమికిం గినిసిన కాళరాత్రివిజృంభితం బని యూహించి నుడిపువ్వుంబుల నిట్లు పూజింపం దొడంగెను. 'శిరశ్చక్రముదాఁక సంచరించు నేర్పరివి, ప్రణవస్వరూపవు, నీవు ప్రాణశక్తివి, జంతువుల బ్రదికించుదానవు, నీకు నమస్కారము! ఎనుపోతు గొంతు నెత్తుటయొండిక లోఁడుచున్న ముమ్మొనవాలు మొన

లచే ముల్లోకముల నాఱడించిన దుర్గాదేవీ, నీకు నమస్కారము.
కేల రురురుధిరంబు నించిన పునుకం ద్రిప్పుచు నర్తించు నీవు
త్రిజగద్రక్షాపాత్రంబుతోడనుం బోలె వెలుంగుదువు. కాళరాత్రి
వయ్యును భవప్రియా నీవు పై కంటివెలుంగు దివ్వెతోడి
కపాలంబునం జేసి చేతికపాలంబునం జేసియు సూర్యచంద్రసనాథ
వుంబోలె నగపడుదువు.' ఇట్లు నుతించినను కాళరాత్రి తుష్టిం
జెందకున్నంతట చక్రవర్తి తనతలయే బలిగా నామె నర్పింప
దొడంగొనియె. అంత నామె యాతనిచే దూసికొన్న కత్తిం
గేలం బట్టి 'పుత్త్రా, సాహసము సేయకుము. వీరునికి నీకు నేను
సిద్ధించితిని, నీకుం గార్యము ఎప్పటియట్లు తెలివిం బొందుము,
జయ మొందుము.' అని నివారించెను. తత్క్షణమే నిదుర మే
ల్కొంచినట్లై వడి నాదళ మెల్ల ప్రకృతిం బొడసెను. అంతట
భార్యలును మిత్త్రులును విద్యాధరేశ్వరులును ఎల్లవారును
చక్రవర్తి ప్రభావమునం బొగడిరి.

అనంతరము చక్రవర్తి ఆహారపానాద్యావశ్యక క్రియల
నిర్వర్తించి యాత్రియామను శతయామముంబోలెం గడపెను.
తెల్లవాఱినంతట కాళరాత్రిం బూజించి అటనుండి తరలి అగ్ర
భాగంబున తనదారి నరికట్టియున్న విద్యాధరుని ధూమశిఖుని
గూర్చి నడచెను. మందరదేవుని ప్రధానుండయిన యాధూమ
శిఖునితో నటం గల్గిన పోరి నే మని వర్ణింపవచ్చును. చద లెల్ల
కత్తు లాయెను, నేలయెల్ల నూగులతలకాయ లాయెను, శబ్ద

మెల్ల కొట్టుకొట్టుమను పలు కాయెను. అందు బలాత్కారంబున ధూమశిఖుఁడు కట్టఁబడి తేఁబడఁగా చక్రవర్తి యాతని సమ్మానించి తన శాసనము గ్రహింపంజేసి శాంతధూమశిఖోద్రేకంబయి యగ్నిదగ్ధేంధనంబుక్రియ నున్న యాతనిపట్టణమునందు ఆదినము విడిసెను.

మఱునాఁడు చక్రవర్తి తనరాకను విని మందరదేవుఁడు తనతోఁ బోరవచ్చుచున్నాఁడని వేగులవలన నెఱింగినవాఁడై ఆమాయావిద్యాధరేశ్వరులతోఁ గూడ నాతనిమీఁదికి తాను విజయార్థము కృతనిశ్చయుఁడై నడతెంచెను. ఇంచుక నడవఁగానే మ్రోల మందరదేవుని దళము బహురాజగణపూర్ణంబై వ్యూహంబు తీరియుండం గని చక్రవర్తి తానును తనదండును ప్రతివ్యూహంబు రచియించి యాతని బలముమీఁదికి నడపుకొని పోయెను. అంత ప్రళయంబున మట్టుమీఱి లేచిన కడలివెల్లికలంబోని యుభయబలంబులకును పెనఁకువ దొరంకొనెను. చండసింహాదిమహారథు లీప్రక్కను కాంచనదంష్ట్రాదిరాజు లాప్రక్కను పోరం దొడంగిరి. అంతట ముల్లోకములుం గ్రక్కదల కులాచలంబు లూటాడ సంగ్రామంబు ప్రళయకాలమారుతంబో యనం జెలరేఁగుచుండెను. అపుడు కైలాసము శూరశోణితకుంకుమలచే నొకపజ్జ నెఱ్ఱనై రెండవపజ్జ భూతిశ్వేతంబై గౌరీశుని చందంబున నందగించుచుండెను. ఖడ్గపట్టంబుల నుదయించిన పెక్కు సూర్యబింబంబుల వెలుంగులు

ఘోరంబులుగాఁగ నిక్కువంబుగా నాకలను శూరులపాలిటికి ప్రళయకాలంబ యాయెను. ఆయుద్ధ మెట్టిదో దీన నూహింప వచ్చును. ఎట్లన దేవాసురయుద్ధములు సూచిన నారదాదులు సయితము దానిం గని యబ్బుర పోయినారు. ఇట్లు విజృంభించిన మహాఘోరరణంబున కాంచనదంష్ట్రుండు బెట్టిదం బయిన గదతో చండసింహుని శిరంబున నడిచెను. ఆ ప్రేటునకు తన సుతుండు చండసింహుండు పడిపోఁగా గని ధనవతి విద్యాబలంబున ఇరుబలంబులను శపించి నిశ్చేతనంబులం గావించినది. ఈవలన చక్రవర్తి నరవాహనదత్తుండును ఆవలన మందరదేవుండును మాత్రము సచేతనులుగా నిలిచిరి. అపుడు లోకసంహారదక్షు నాధనవతిని కుపితం గాంచి వేల్పులు సయితము భయపడి దిక్కు మొగము లైరి. అపుడు ఒంటిగానిని చక్రవర్తిని నరవాహనదత్తుం గాంచి మందరదేవుఁడు కైదు వెత్తుకొని యాతని మీఁదికిం బఱతెంచెను. నరవాహనదత్తుండును విమానము డిగ్గి ఖడ్గరత్నంబు దూసికొని వేగంబున వాని నెదుర్కొనియెను. మాయాబలంబున జయింప నెంచి మందరదేవుఁడు తన విద్యాప్రభావంబున మదపుటేనుంగురూపు గైకొనెను. దానిం గని నరవాహనదత్తుఁడు తన విద్యాతిశయంబు నెరపి ఘోరరూప మయిన మహాసింహం బాయెను. తత్కాలున మందరదేవుండు ఏనుఁగురూపు మానఁగా నరవాహనదత్తుండు సింగంపురూపమును విడిచెను. నిజరూపంబులనే ఇరువురకును పోరు ఘోరం

బుగనేచెను. ఇరువురును నానావిచిత్రకరణులు అంగహారక్రియా
యుతులు మండలాగ్రధరులునై నాట్య మాడుచున్న భంగిం
జెలంగిరి. అంతలో నరవాహనదత్తుండు కరణయుక్తిచే మందర
దేవుని చేతికత్తిని సామ్రాజ్యంబునుం బోలె నొడిసి హరించెను.
కత్తిం గోలుపోయి మందరదేవుండు సురియం గొని పైకొనంగాం
జక్రవర్తి దానిని సయితము తటాలున హరించెను. అంతట
కైదువులేక బాహువులతోనే పోరుచున్న మందరదేవుని చక్ర
వర్తి బుసువున మడమలం దన్ని నేలం గూల్చెను. చక్రవర్తి పగ
తునిఁ బ్రాఙ్ముఖునిఁగా నుంచి, జుట్టుపట్టి తల నఱుక నుంకించునంత
లో మందరదేవి యనుపేరిటి కన్య మందరదేవునిచెల్లెలు వచ్చి
'రాజా, నిన్ను తపోవనములోఁ గాంచి నాభర్తనుగా కల్పించు
కొంటిని, కావున నాయన్నను నీబావమఱఁదిని చంపకుము.'
అని వేఁడి నివారించెను. ఇట్లాసుందరి పల్కఁగా ధీరుఁడు
మహారాజు జితలజ్జితు సమ్మందరదేవుని వదలి యిట్లనియె:—
'నిన్ను నే వదలినాఁడను, విద్యాధరేశ్వరా, నీకు దీన లజ్జ వల
వదు, బవరంబున శూరులకు జయపరాజయంబులు చపలంబులు
గదా.' మందరదేవుఁ డిట్లుత్తరము పల్కెను:—'యుద్ధమున
ఇంతిచే రక్షితుఁడనైన నాజీవిత మేమి జీవితము! నేను
అటవిలో నున్న నాతండ్రికడ కేఁగి తపస్సుచేసికొనియెద, నీవే
యిట నుభయవేద్యర్ధచక్రవర్తివిగా నిర్ణింపఁబడితివి. ఈవిష
యమును నాకు మున్నే మాతండ్రి సూచించియుండెను.' ఇట్లు

పల్కి మానవంతుఁడు మందరదేవుఁడు తండ్రికడకు తపోవనమున కేఁగెను.

అపుడు మింటనుండి వేల్పులు 'బళి బళి! మహాచక్రవర్తి శత్రువుల నెల్లర గెలిచితివి. సామ్రాజ్య మలవరించికొంటివి.' అని కొనియాడిరి. మందరదేవుఁడు పోఁగానే ధనవతి తనతనయునికి చండసింహునికి ఇరుసేనలకును వెండి చైతన్యం బొసంగినది. అంతట నిదురమేల్కాంచినట్లు లేచి శత్రువు పరాజితుఁడాయె నని యెఱింగి యందఱును సచివప్రభృతులు నరవాహనదత్తు నభినందించిరి. కాంచనదంష్ట్రుఁడు అశోకకుఁడు రక్తాక్షుఁడు కాలజిహ్వుఁడును లోనుగాఁ గల రాజులు మందరదేవుని పక్షమువారు నరవాహనదత్తునిశాసనము నందుకొనిరి. కాంచనదంష్ట్రుం గన్నంతనే మున్ను తా నాతనివలనం దిన్నగదప్రేటు జ్ఞప్తియై చండసింహుఁడు కోపంబున కత్తిం బిడికిటం బట్టి ఝళిపింపసాగెను. 'వత్సా, పో రయిపోయినది, పోర నిను గెలువఁ గలవాఁ డెవఁడు కలఁడు? నే నపుడు ఉభయబలక్షయమును తప్పించుటకై యుక్తిచేసి మాయపన్నితిని.' అని పలికి ధనవతి తన కుమారునికోపమును శాంతపఱిచి తనసిద్ధిచేత నరవాహనదత్తచక్రవర్తిసమేతముగా సకలబలమును సంతోషపెట్టెను. ఇవ్విధమున తనమంత్రివర్గమున కపాయము లేక తనకు జితనతపలాయితవైరివీరం బగు సంగ్రామవ్యతికరంబువలన శర్వాచలోత్తరపార్శ్వరాజ్యము లభింపఁగా నరవాహనదత్తుఁడు పరమా

నందభరితుఁడై విజయదుందుభులు మ్రోఁగుచుండ విద్యాధర సుందరుల యాటపాటలు మించుచుండ ప్రియాసచివసంగతుండై రాజేంద్రబృందసమన్వితుం డయి వైరుల ప్రతాపంబుం బోలె మధువుం ద్రావుచు నాదినము కడపెను.

2-వ తరంగము.

అమఱునాఁడు చక్రవర్తి నరవాహనదత్తుఁడు కైలాసం పుఁజఱియనుండి రాణులతో తరలి, కాంచనదంష్ట్రుఁడు ముందు నడుచుచు దారి సూప, మందరదేవుని రాజధాని విమలపురము నకుం బోయెను. పొడవైన బంగారుప్రాకారంపుఁ బెంపునం జేసి కైలాసంబును గౌరవింప వచ్చిన మేరువో యన నున్న యప్పు రంబుఁ గని అతిగంభీరంబును అచ్యుతశ్రీరాజమానంబును అనం తరత్ననిలయంబునై నిస్తోయసాగరంబు పగిది నున్న యద్దా నం జొచ్చి యాస్థానంబున విద్యాధరరాజపరివృతుఁడై చక్ర వర్తి కూర్చుండెను. అంత నాతనికడకు అంతిపురిముదుసళ్లు వచ్చి 'దేవా, మందరదేవుఁడు నీకు నోడి యడవి కేఁగుటం జేసి యాతనిదేవేరులు అగ్నిప్రవేశము సేయ నున్నారు. విని పైని దొరకే యెఱుక.' అని విన్నవించిరి. అంతట చక్రవర్తి అరాణివాసములను మరణమునుండి వారించి వారికి నివాసాదు లొసంగి చెల్లెండ్రనుం బోలె కాపాడెను. అట్లు చేఁతచేత నాచక్ర

వర్తి యావిద్యాధరాధీశవర్గము నెల్ల ప్రేముడిసంకెల వైచెను. కృతజ్ఞుండై యమితగతికి మున్నె యుద్దేశించియున్న ప్రకారము మందరదేవుని రాజ్యమునకు ప్రభువుఁగా పట్టాభిషేక మొనర్చెను. తనయందు భక్తుఁడై జనదాఁటని యాయమితగతికి మందర దేవునిపక్షపు రాజుల నిచ్చివేసెను. ఏడుదినంబులు అచ్చట మహ ర్ధిమండితంబు లయిన యుద్యానంబులయందు క్రొత్తపెండ్లి కూఁతు రగు కైలాసోత్తరపార్శ్వలక్ష్మికవుంగిటం గడపెను.

ఇట్లు నరవాహనదత్తుఁడు ఉభయవేద్యర్ధచక్రవర్తిత్వముం బొందియు, తనివిం జెందక అధికేచ్ఛువై మంత్రులు వల దని వారించినను వినక ఆదిక్కున నున్న యలంఘనీయ మేరుభూములను దేవతాశ్రయంబులను జయింపఁ గోరి పోవ సమకట్టెను. కడుం బెరిగినవారై వెలుంగుచు తేజస్వులు దావానలంబులు వోలె విశేషముం బొందక యూరకుండరు. అంత నారదుండు నరవాహనదత్తునికడ కేతెంచి యాతని కిట్లు బోధించెను:—

‘రాజా, సితిజ్ఞునికి నీ కేమి యిట్టియుత్థానోద్యమము కలిగినది? గర్వాతిరేకంబున నసాధ్యమందుం బ్రవర్తిల్లువాఁడు కైలాసముం బెకలింపం గడంగిన దశాస్యునికైవడి పరాభవము నొందును. మేరువు సూర్యచంద్రులకేనియు దాఁటరాదు గదా. నీకు శంభుఁడు విద్యాధరేంద్రత నొసంగెం గాని సురేంద్రత నొసంగలేదు గదా. విద్యాధరులభూమి హిమవంతము, దానిని నీవు జయింపనే జయించితివి. దేవభూమి యగు మేరువునందు నీ కేమి పని? కావున

ఈచెడుపట్టుదల మానుము. మఱి మందరదేవునితండ్రి యకంపన నామధేయుఁడు అడవిలోఁ దపంబు సేయుచున్నాఁడు గదా, పోయి యాతని దర్శింపుము. నీకు మే లగును.' నారదమహాముని యిట్లు పలుకఁగా నరవాహనదత్తుఁ డంగీకరించెను. అంత నాతని వీడ్కొని ముని నిజేచ్ఛం జనియెను.

మందరదేవి.

చక్రవర్తియు కార్యజ్ఞుఁడై నారదునిచే నివారితుఁడై దేవమాయునివలన విన్న ఋషభుని నాశమును స్మరించుకొని ఆయుద్యమము వదలినవాఁడై రాజర్షి ని అకంపనుం గనువాఁడై పద్మాసనోపవిష్టులై యోగనిష్ఠు లైనబ్రహ్మర్షులచేఁ బరివృతమై బ్రహ్మలోకంబుం బురణించుచున్న యాతని తపోవనమునకుం జనియెను. అందు మహావృక్షంబుంబోలె వృద్ధు నారాజును జటావల్కలధారి నకంపనుని మునిజనాశ్రితుని దర్శించి సమీపించి యడుగుల కెఱఁగెను. రాజర్షియు నాతని నాతిథ్యంబున సత్కరించి ఇట్లు హెచ్చరించెను.—'రాజా, నీ వీయాశ్రమంబునకు వచ్చుట మంచిపని, ఉల్లంఘించి పోయి యుందువేని నిన్ను మహర్షులు శపించియుందురు.' ఇట్లా రాజర్షి చక్రవర్తితోఁ బలుకుచున్న యవసరంబున నచటనే తపోవనంబున మునివ్రత మవలంబించియున్న మందరదేవుఁడు చెల్లెలు మందారవతితోఁగూడ తండ్రికడ కేతెంచెను. ఆతని నరవాహనదత్తుఁడు కంఠాలింగనంబు సేసి గారవించెను. జితశాంతు లగు పగతుర

యందు ధీరులకు నెయ్యమే శోభిల్లును. అట్లు అన్నతోఁగూడ వచ్చినమందరదేవిం గాంచి అకంపనరాజర్షి చక్రవర్తితో నిట్లనియె:—'రాజా ఈకన్య నాకొమారిత, పేరు మందరదేవి, చక్రవర్తికి దేవి యగు నని దివ్యవాణి చెప్పియున్నది. కావున నిక్కుమారిని నీకు నే నిచ్చితిని, పెండ్లికమ్ము.' రాజర్షి యిట్లు పలుకఁగా కూఁతు రిట్లు వాక్రుచ్చెను:—"ఇట నాచెలులు వరకన్యకలు నలువురు కలరు, కాంచనదంష్ట్రునికొమారిత కనకవతి యొకతె, కాళజిహ్వునికూఁతురు కలావతి రెండవది, మూఁడవది దీర్ఘదంష్ట్రునికూఁతురు స్రుత యనుపేరిది, నాలవది పోత్రరాజునాత్మజ యంబరప్రభ, వీరు విద్యాధరేంద్రకన్యలు. వీరితో నే నేనవదానను. మే మెప్పుడును ద్రిమ్మరుచు మున్ను తపోవనంబున నార్యపుత్త్రు నీతనిం గని బాళిగొని యొండొరులతో నిట్లు సమయము గావించితిమి. 'ఈయనను మన యెల్ల నొక్కుమ్మడినే భర్తం జేసికొనవలయును, మనలో నెవ్వతె యేని యీతని వేఱుగా వివాహ మగునేని దానిని గూర్చి కడమవారము తత్క్షణము ప్రాణత్యాగము చేయవలసినది.' అని. కావున ఆసఖులతోఁగాక వేఱుగా నాకు వివాహము యుక్తముగాదు. మముబోంట్లు సత్యము నెట్లుల్లంఘింతురు." ఇట్లా ప్రోడ పలుకఁగా ఆమెతండ్రి యకంపనుఁడు ఆకన్యలతండ్రులగు విద్యాధరేంద్రుల నల్వురను రావించి వృత్తాంతము తెలిపెను. వారును ధన్యులమైతి మని సంతసించి తత్క్షణంబ తమకూఁతుల నచటికి రావిం

చిరి. అంత మందరదేవిం దొట్టి యాయేవురను విద్యాధరకన్యకలను క్రమంబుగా నరవాహనదత్తుఁడు వివాహమాడెను. వారితోఁగూడ పెక్కుదినము లచ్చటన విభవోత్తరంబుగా నుత్సవ మనుభవించుచు మూఁడుసంజలయందును ఋషుల దర్శించి మ్రొక్కుచుం గడపెను.

అంత నకంపనుఁ డాతనితో 'రాజా, మహాభిషేకము కొఱకు ఇప్పుడు ఋషభాద్రికి పొమ్ము' అని హెచ్చరింపఁగా దేవమాయుండును 'దేవా, నీ వట్లే చేయవలయును, ఋషభకాది పూర్వచక్రవర్తు లెల్ల నటనే యభిషేక మొందిరి.' అని విన్నవించెను. ఆమాట విని సమీపంబుననున్న మందరాద్రినే యభిషేకము మేలని హరిశిఖుఁడు పలుకఁగా, ఆకాశము నుండి యిట్లు వాక్కు వినంబడియెను:—'పూర్వచక్రవర్తు లెల్ల మహాభిషేకమును ఋషభపర్వతమందే కావించికొనిరి, నీవును అందులకై యటకే పొమ్ము, ఏలన నది సిద్ధపదము సుమా?' దివ్యవాణి యిట్లు పలుకఁగా విని నరవాహనదత్తుఁడు అకంపనాదిమహర్షులకు నమస్కరించి మంచిదినంబున నటనుండి తరలి యమితగతిప్రముఖ నిఖిల విద్యాధరేశసమన్వితుఁడై యాత్రిశీర్షగుహ యుత్తరద్వారంబు చేరి, అట కాళరాత్రిని పూజించి యాద్వారంబునం జొచ్చి దక్షిణద్వారంబున వెలువడెను. అనంతరము సేనలతోఁగూడ దేవమాయుని వేఁడికోలు మన్నించి యాతనియింట నాదినము విశ్రమించెను.

అటనుండి ఆకైలాసంబున సన్నిహితుని హరుని స్మరించినవాఁడై దర్శింపఁగోరి గోముఖునిం దోడ్కొని వెడలెను. శంకరునియాశ్రమము చేరి కామధేనువును వృషభమునుం గాంచి నమస్కరించి ద్వారగతుని నందిని దక్షిసి ప్రదక్షిణము గావించెను. తుష్టుండై నంది దారి యీయఁగా ప్రవేశించి దేవీసహితుని వృషభధ్వజుని కాంచెను. గౌరినెమ్మోము కాంతికి నోడుటంబోలె నిటలతటంబు జెదరుచున్న చూడాచంద్రునికిరణోత్కరంబులచే దూరమునుండియే ఆహ్లాదం బొసంగుచు, స్వకార్యములందు దత్తస్వాతంత్ర్యములయ్యును లోలంబులయ్యు వశగతంబుల మైయున్న యక్షుంబులతో నక్షుంబులతోనుం బోలె ప్రియుతో సక్రీడ గ్రీడించుచున్న శంకరుం గాంచి నరవాహనదత్తుఁడు ఆవరదునికిని దేవికిని పాదప్రణామంబు లాచరించి ముమ్మాఱు ప్రదక్షిణంబు గావించెను. 'నీవిచటికి వచ్చుట సరి, రావేని అపరాధి వగుదువు. ఇందున నీవిద్యలు ఎప్పటికిని భంగమేఱుఁగనివిగా నుండును. వత్సా, ఇపుడు నీవు సిద్ధక్షేత్రమున గౌవృషభాచలమునకుం బొమ్ము, అచట సమయంబున మహాభిషేకము బొందుదువు.' అని శంకరుఁడు ఆనతిచ్చెను. చక్రవర్తి వల్లె యని గౌరీశంకరులకు మ్రొక్కి యటనుండి దేవమాయుని యింటికి వచ్చెను. 'ఆర్యపుత్ర, ఎటకేఁగితివి? నీమొగంబున సంతోష మగపడుచున్నది, ఇటఁగూడ నీకు మఱి యెవ్వరు కన్యలు దొరకినారా యేమి?' అని మదన

మంచుకాదేవి నర్మగర్భంబుగా నడుగ వాస్తవము తెల్పి సంతోషాంబుధిం దేల్చి సుఖియుండెను.

నరవాహనదత్తుని పట్టాభిషేకము

మఱునాఁడు చక్రవర్తి సర్వగంధర్వవిద్యాధరబలంబులతోఁ గూడుకొన్నవాఁడై తేజస్వియైన తనవలనను సూర్యుని వలనను ఆకాశంబును ద్విభాస్కరంబు నాఁబరఁగఁజేయుచు, అవరోధమంత్రిసమేతంబుగా విమానోత్తమం బెక్కి ఋషభాచలంబునకుం బయనంబు సాగించెను. ఆదివ్యభూధరంబుం జేరి తాపసులవలనం బోలె వాతధూతజటాలతంబులగు పాదపంబులవలనం బుష్పార్ఘ్యంబులు పొందెను. అట నాదార కాయాయి విద్యాధరాధిపతులు ప్రభావసదృశంబులగు మహాభిషేక సంభారంబులను సమకూర్చిరి. అయ్యభిషేకంబునకు నానాదిక్కులనుండి కానుకలు చేతనిడుకొని భక్తిభీతజితాదృతులైన విద్యాధరులెల్ల నరుదెంచిరి. ఆసమయంబున 'దేవా, నీతోఁగూడ పట్టపుదేవిగా నెవరి కభిషేకము సేయవలసినదో సెలవిమ్ము' అని చక్రవర్తిని విద్యాధరాధిపు లడిగిరి. 'నాతోఁగూడ మదనమంచుక కభిషేకము సేయవలయును' అని నరవాహనదత్తుఁడు పలుకఁగా నావిద్యాధరులెల్ల నాలోచనపరులై మొగమొగంబులు సూచుకొన సాగిరి. అంత దివ్యవాణి యిట్లు పలికినది. ఓహో విద్యాధరులారా, ఈమదనమంచుక మానుషిగాదు. మీప్రభువు నరవాహనదత్తుఁడు కాముఁడు, ఈమె రతీదేవి,

యాతనిభార్య మదనమంచుకగా నవతరించినది. ఈమె కళింగసేన యందు మదనవేగునికి జనించినదిగాదు. ఈమె అయోనిసంభవ. కళింగసేన ప్రసవించినక్షణంబుననే దేవతలు మాయచేత ఆశిశువును పుచ్చుకొని ఆచోట నీమె నుంచినారు. కళింగసేనకడుపునం బుట్టినశిశువు ఇత్యకుఁడనువాఁడు బ్రహ్మచే మదనవేగునిపార్శ్వమం దుంపఁబడి యట నున్నాఁడు. కాన నీమదనమంచుక మగనియర్ధాసనమున కధికారిణి. పూర్వ మామెను శంకరుఁడు ప్రీతుఁడై యట్లు వరమొసంగినాఁడు.' ఇట్లు పలికి దివ్యవాణి విరమించెను. విద్యాధరులును సంతోషించి దేవేరిని మదనమంచుకం గొనియాడిరి.

అనంతరము మంచిదినంబున పురోహితుఁడు శాంతిసోముఁడు ఏకచిత్తుఁడై యుండ, మంగళవాద్యఘోషంబులును విద్యాధరాంగనలగీతంబులును, బ్రాహ్మణులవేదఘోషంబులును దశదిక్కులం జెవుడుపఱుప, మహర్షులు నరవాహనదత్తుని సింహాసనంబునం గూర్చుండఁ జేసి యాతనితో నెడమప్రక్కను మదనమంచుకం గూర్చుండఁబెట్టి ఇరువురను నానాపుణ్యతీర్థములనుండి బంగారుగిండియలం దెచ్చినజలంబులతో నభిషేకించిరి. నరవాహనదత్తునిమీఁదల నాజలంబులు పడుచుండ, చిత్రము, శత్రువులమనంబుల గూఢముగా నంటుకొనియున్న వైరమలము కడిగివేయఁబడినది. అతనియభిషేకమునకై తెచ్చిన సముద్రజలముతోఁగూడ బంధుస్నేహంబున వచ్చినదో యన

లక్ష్మి యీజలంబుతోఁగూడ నాతనియంగంబుల నెల్లసాకొత్తుగా నావరించెను. దేవాంగన లతనిపై వైచిన పూలదండలపరంపర స్వయముగా పడుచు బహుస్రోత యగు గంగవోలె నాతని యొడల నొప్పారెను. అనంతర మాభాస్వతుండు ఎఱ్ఱనిమైపూఁత ప్రతాపముతోఁ గైసేయంబడి ఉదయస్థుఁడై అంబుధిజలస్నాతుఁడై వెలుంగుచుండెను. మందారమాల్యంబులు చుట్టి మంచి వలువలును తొడవులుందాల్చి దివ్యకిరీటంబు పెట్టిన చక్రవర్తి సిరి శక్రశ్రీని విడంబించెను. అభిషేకం బొంది దేవిమదనమంచుకయు దివ్యాలంకారంబులు దాల్చి చక్రవర్తిపజ్జను వేల్పుఱేని ప్రక్కను శచియుంబోలె తేజరిల్లెను. దుందుభిమేఘంబులు మొరయ నింగినుండి పువ్వువానలు గురియ, వేల్పుటింటిమెఱుంగులు తుఱుంగలింప, చిత్రమాసుదినంబు దుర్దినం బాయెను! ఆకొండలమిన్నవీట విద్యాధరవరాంగనలుమాత్రము కాదు గాలి రేఁచిన తీవలుసయితము నృత్యములు సేసినవి. అమ్మహోత్సవంబున చారణులు మద్దెళలు వాయింపఁగా ప్రతిధ్వనిమాతంబులుసగుహాలనుఅక్కొండ వాయింపఁబోలును. దివ్యాసవంబులు సేవించి మత్తాగొని సోలువిద్యాధరగణంబు లావరింప నక్కొండయే పానమదంబున ఘూర్ణిల్లుచున్నట్లు తోఁచెను. ఆతని యభిషేకశోభకు ఇదియే వర్ణన, ఏ మన విమానగుఁడయి యింద్రుఁడుసయితము దానింగాంచి తనయభిషేకశోభపై యభిమానము మానెను.

ఇవ్విధమున తాఁ గోరినచక్రవర్త్యభిషేకముం బొంది నరవాహనదత్తుఁడు తండ్రిని సముత్సుకుండై తలంచుకొని గోముఖాదిమంత్రులతోఁ గలయఁబలికికొని వాయుపథుని పిలిచి యిట్లానతిచ్చెను:—"'నరవాహనదత్తుఁడు నిన్నుఁ గరముత్కంఠితుఁడై తలంచుకొనుచున్నాఁడు.' అని చెప్పి వృత్తాంతముం దెలిపి మానాయన నిటకుం దోడ్కొని రమ్ము. దేవేరులను, మంత్రులను, అట్లే చెప్పి తోడ్కొనిరమ్ము." ఆయాన శిరంబునం గొని వాయుపథుఁడు పదుకోటులవిద్యాధరుల వెంటఁగొని మింటిదారిం జని నిముసంబులో కౌశాంబి చేరెను. ఈరాకను భయాశ్చర్యంబులతో పౌరులు కనుచుండ వాయుపథుండు వత్సరాజు నుదయనుని మంత్రిసమేతుని దేవీయుతునిఁ దగినట్లు ఆదరము నెరపుచు దర్శించెను. కూర్చుండి కుశల మడిగి విద్యాధరపతి యెల్లవారును తన్ను కుతుకంబునం జూచుచుండఁగా వత్సరాజుతో నిట్లు వక్కాణించెను :—'రాజేంద్రా, నీతనయుఁడు నరవాహనదత్తుఁడు శంకరు నుపాసించి ప్రత్యక్షము చేసికొని ఆదేవునివరంబున నరదుర్జయంబుల సకలవిద్యలం బడసి దక్షిణంబున మానసవేగ గౌరిముండులను పరిమార్చి ఉత్తరంబున వేద్యర్ధపతిని మందరదేవు నోడించి ఉభయవేద్యర్ధముల విద్యాధరరాజుల నెత్తిని తనశాసనము మోపి ఇరుసగములకును చక్రవర్తియై ఇపుడు ఋషభపర్వతంబున మహాభిషేకము పొంది యున్నాఁడు. మిక్కిలి కోరికతో నిన్ను దేవీసచివాదిసహితుని

తలంచుకొనుచున్నాఁడు. మిమ్ముఁ దేర నన్నుఁ బంపినాఁడు, మీరు త్వరగా రావలయును. పుణ్యవంతులు గదా వంశము నుద్ధరించుసంతానమును గందురు.' ఇట్లు వాయుపథుఁడు పలుకఁగా విని వత్సరాజు ఎంతయు నుత్కంఠితుఁ డై మేఘధ్వనికి హర్షించుచున్న నెమలిదశ ననుభవించెను.

అతనిమాట నంగీకరించి అతనితో తత్క్షణమే వత్సరాజు కళింగసేనం దోడ్కొని భార్యాసచివసమన్వితుఁడై వాయుపథ విద్యాప్రభావకల్పితమై దివ్య మయినపల్లకి యెక్కి వ్యోమమార్గంబున దివ్యమయినయాఋషభపర్వతమున కేఁగెను. అచ్చట వత్సరాజు దివ్యసింహాసనస్థితుని విద్యాధరేంద్రమధ్యస్థుని బహుభార్యాసమన్వితుని నిజతనయుని పొడఁపుగుబ్బలి నెత్తమ్మునం గూర్చుండి గ్రహమండలముచే పరివృతుఁడై బహుతారావళీసంయుతుఁ డైన నిండుచందురు విడంబించుచున్న వానిని కనులారం గాంచి యాతని చూపుటమృతంబునఁ దొప్పదోఁగి ప్రోల్లాసితావయవుఁ డై అనిర్వచనీయ మైన యొకచంద్రోదయాంభోధిభంగిం బొందెను. అట్లు చిరకాలమునకు తండ్రిని గాంచి నరవాహనదత్తుఁడును లేచి కర మర్థి సంభ్రమంబు మీఱ మంత్రిప్రభృతిపరివారముతోఁ గూడ నెదు రేఁగెను. తండ్రి యాతనిం గవుంగిటఁ బొదివి తొడపైఁ గూర్చుండఁ బెట్టుకొని ఆనందపుఁగన్నీళ్లతో నెండి యభిషేక మొనర్చెను. వాసవదత్తాదేవియు తనయుని పెద్దయుం బ్రొద్దు కవుంగిలించుకొని

తదీయశైశవస్మరణస్మృతం బయిన స్తన్యంబున నాతనిం దడి
పెను. పద్మావతీదేవియు తండ్రిమంత్రులు యౌగంధరాయణాదు
లును మామ గోపాలకుండును తమ్ము యథార్థముగా సమ్మా
నించిన యాచక్రవర్తియొడలిని అమృతమయమును చకోర
ములు వెన్నెలంబోలె కనుఁదడవు కనులఁ ద్రావుచుండిరి. ఆస
మయంబున కళింగసేన అల్లుని నరవాహనదత్తుని కూఁతును
మదనమంచుకను గాంచి ముల్లోకంబులను ఇముడ దాయెను,
తన యొడల నిముడనిమాట చెప్పవలయునా. యౌగంధరాయ
ణాదులు ప్రభుప్రసాదప్రభావంబున దివ్యత్వ మొందిన నిజతన
యుల మరుభూత్యాదులం గని యానందించిరి. దివ్యాభరణములు
ధరించి మదనమంచుకాదేవి రత్నప్రభ అలంకారవతి లలితలో
చన కర్పూరిక శక్తియశ భగీరథయశ రుచిరదేవుని చెల్లెలు
దివ్యరూపయు వేగవత్యజినావతులు అక్క గంధర్వదత్తయు
ప్రభావతి ఆత్మనిక వాయువేగయశ అక్క ఆమె సకియలు కాళి
కాదులు నలువురు సులోచనయు మందరదేవ్యాదులు ఏవురును
నరవాహనదత్తచక్రవర్తిదేవేరులు మామకు వత్సరాజునకును
అత్తకు వాసవదత్తకును అత్తకు పద్మావతికిని అడుగుల కెరఁగిరి.
వారును కోడండ్రును హర్షోత్కర్షమున యథార్థంబుగా
నాశీర్వదించి పెంపెసఁగఁ జేసిరి. వత్సరాజును సాంతఃపురుని
యథోచితాసనాసీనుం గావించి నరవాహనదత్తుఁడు తాను

ప్రియావాప్తివిఘ్నమును నాకు సూచించినది.” ఇట్లు పలికి వెందురుచున్న నెచ్చెలిని మనోహారిక ‘అట్లయిన దేవి నిన్నోదార్ప నాకలం గలిగించినది. మునియు నట్లే చెప్పెను, శంకరుని యాదేశంబు నట్లే గదా. కావున నూఱడిలి యుండుము, త్వరలో నీకు ప్రియతమసమాగమము కలుగును.’ అని యోదార్చెను. సఖీవచనంబులచేతను చూడామణి ప్రభావంబునను పద్మావతి ధైర్య మొంది గౌర్యాశ్రమమందే యుండెను. మూఁడు సంజలను గిరిజాసంగతుని శంకరుని పూజించుచు, ప్రియునిచిత్తరువుం దెప్పించికొని దేవతాబుద్ధిగా దానిం గొలుచుచు, తపస్సు చేయుచుండెను. తల్లిదండ్రులు వృత్తాంతము విని వచ్చి సాశ్రులై ‘పట్టీ, తప్పక జరుగఁగలయట్టినీమనోరథప్రాప్తికై వృథాగా నీవు తపంబుల నలసెద వేల?’ అని నివారింపఁగా నూతనుఁడు భర్త దేవనిర్మితుఁడు ఆకస్మికంబుగా నిట్లు శాపదుఃఖ మొందఁగా నే నెట్లు ఇచట సుఖముగా నుందును? కులాంగనలకు పతియే గదా పరమదైవతము. ఈపాపము తపస్సుచేఁ దొలఁగుడు, శంభుఁడు తుష్టినొందుడు, త్వరలోనే నాకు ప్రియసంగమము కలుగును, తపస్సునకసాధ్యమే మున్నది,’ అని పద్మావతి యుత్తరము చెప్పెను.

అంత నామెతల్లి కువలయావళి యామెతండ్రితో నిట్లనియె:—‘‘దేవా, ఈకుమారి కష్టతపం బాచరించుఁగాక, పైగా మనము నేల యీామెను ఖేదపెట్టుట! ఇది యీామెకు భవిత

వ్యము. ఇందులకుం గారణము గలదు, చెప్పెదను వినుము.— మున్ను దేవప్రభ యని సిద్ధరాజకన్య, తన కిష్టుండైనభర్తం గోరి మహత్తరమైనతపం బొనరించుచు శివపురంబున నుండెను. అటకు దేవపూజం గన నాతోఁగూడ నిప్పద్మావతి వచ్చి యక్కుమారిం గని 'పతికొఱకిట్లు తపస్సు చేసెదవు, నీకు సిగ్గు లేదా?' అని పరిహాసించినది. అంత సిద్ధకన్యక కోపంబున 'మూఢురాలా, పసితనంబున నవ్వెదవు, నీవును పతికై కష్టమయినతపం బొనరించెదవులే' అని పద్మావతిని శపించినది. ఆసిద్ధకన్యాశాపమును పద్మావతి యవశ్య మనుభవింపవలసి యున్నది గదా. కావున దీనిని మాన్ప నెవ్వరితరము! కాన ఇచ్చ వచ్చినట్లు ఇక్కుమారి తపము సేయునుగాక." ఇట్లు రాణి చెప్పఁగా పద్మశేఖరుఁడు భార్యం దోడ్కొని చరణానతను కూఁతును వీడ్కొని నిజనగరంబునకుం జనియెను. పద్మావతియు గౌర్యాశ్రమంబునకలలో హరుఁడు తెలుపఁగా సిద్ధీశ్వరక్షేత్రమునకు కమలసంభవాదినిషేవితంబునకు గగనమార్గంబునం జని నియమజప్యరాయణయై యనుదినంబును హరుం గొలుచుచుండెను.

౫-వ తరంగము.

ఇట్లు తన్నుం బడయ నప్పద్మావతి తపస్సు చేయుచుండఁగా ముక్తాఫలకేతుఁడు తననగరము చేరి బ్రాహ్మణునిశాపంబు

నం జేసి రానున్న మానిసిపుట్టునకు వెఱచి శివుని శరణుఁ జొచ్చెను. ఆదేవునిపూజించునవసరంబున ముక్తాఫలకేతునకి గర్భగృహమునుండి యీవాణి వినఁబడెను:—'భద్రా, ముక్తాఫలకేతూ, భయపడకు, నీకు గర్భవాసక్లేశము కలుగదు. మానిసిపుట్టువునందు నీకు దుఃఖమేమియుం గలుగదు, అందు చిరకాలము నుండవు. రాజతనయుఁడవుగా జన్మించి మహాబలపరాక్రమసంపన్నుఁడవై తపోధనమునివలన నస్త్రపారాయణం బొందుదువు. నాప్రమథుఁడు కింకరుఁ డనువాఁడు నీకు తమ్ముఁడుగా జనించును. వాని తోడ్పాటున శత్రువుల జయించి దేవతలకార్యం బొందు సాధించి వెండి పద్మావతితోఁ గూడి విద్యాధరైశ్వర్యము ననుభవింతువు.' ఆవాణిని విని తెగువగాని రాజసుతుఁడు శాపఫలము రాక నెదురుసూచువాఁడువోలె నుండెను.

ఈలోపల కథాసంధిలో, తూర్పుదిక్కున, సిరిలో దేవసభను గెలిచినది దేవసభమని నగరమొకటి యుండెను. దానిని దేవాసురరణంబులందు దేవరాజునకుం దోడ్పడువాఁడు మేరుధ్వజుఁ డనుసార్వభౌముఁ డేలుచుండెను. ఆమహాత్మునికి కీర్తియందు లోభముగాని పరధనమందుఁ గాదు, తీక్ష్ణత కత్తియందుఁ గాని దండనయందుఁ గాదు, పాపమువలన భయముగాని శత్రువులవలనఁ గాదు, కుటిలత కోపముచే కను బొమలందుఁ గాని హృదయంబునం గాదు, అల్లెత్రాటికాయలచే భుజంబున

పారుష్యంబుగాని మాటలోఁ గాదు. ఆరాజు దీనారాతిరక్షణంబు దురమునఁ జేయునుగాని కోశంబునం జేయఁడు, ధర్మచర్యలయందు సక్తిం జెందునుగాని యంగనలందుఁ జెందఁడు. ఆరాజునకు ఉల్లంబున రెండుచింతలు నాటుకొన్నవి. ఒకటి యేమన, అతని కొక్కఁడేనియు పుత్త్రుఁడు కలుగఁడాయెను. రెండవది యేమన,—పూర్వము దేవాసురమహాసంగ్రామమునకు ముందు తనచేత హతశేషులైనయసురులు పాతాళమునకుం బోయి దాఁగినవారు ఇప్పుడు అటనుండి మాటిమాటికి ఛలముగా వెలువడి తనకు దూరమందుండువానిని తీర్థములను ఆశ్రమములను నాశముచేసి మరల పాతాళముఁ జొచ్చుచుండురు. పాతాళంబునను ఆకాశంబునను చరించునయ్యసురులను ఆరాజు పట్టఁజాలకుండెను. దానంచేసి యాతఁడు తేజమెఱసినవాఁడు భూలోకంబున శత్రుహీనుఁ డయ్యును నిరంతరము చింతించుచుండెను.

ఈచింతలు మనస్సును బాధించుచుండఁగా నమ్మేరుధ్వజుఁడు చైత్రశుక్లప్రథమతిథియందు ఇంద్రుఁ డంపినమంచియరదమెక్కి దేవసభకుం జనియెను. ఇంద్రుని సంవత్సరాదినాఁడు ఎల్లవేల్పులు నాతని యోలగంబునకు వత్తురు. మేరుధ్వజమహారాజు ఇంద్రునిరథంబుననే అందుల కేతెంచుట వాడుక. అందు దివ్యతరుణీనృత్తగానంబులచే నెల్లవారు నుల్లంబులఁ బెల్లుల్లసిల్లుచుండఁగా, ఇంద్రుఁడు కొఱలేక సమ్మానించినను మేరుధ్వ

జుఁడు నిట్టూర్పులు నిగిడించుచుండెను. దానిం గని హృదయ మెఱింగి యింద్రుఁడు రాజుతో నిట్లనియె:— 'రాజా, నీమనస్సులోనివగను నే నెఱుంగుదును. ఇఁక వగవవలదు. నీకు ముక్తాఫలధ్వజుఁ డని శివాంశమున నొకండును, మలయధ్వజుఁ డని ప్రమథావతార మొకండును, ఇరువురు కొమరులు కలుగుదురు. ముక్తాఫలధ్వజుఁడు సహానుజుండై తపోధనమునివలన విద్యలను కామరూపమగువాహనంబును అస్త్రములనుం బడయును, మహాపాశుపతాస్త్రంబునుసైతము పొంది యాతఁడు దుర్జయుఁడై భూమినెల్ల వశముచేసికొనును, అసురులం గెడపి పాతాళమును వశపఱుచుకొనును, నీవు ఆకాశచరములను మహాస్త్రసమన్వితములను కాంచనగిరి కాంచనశేఖరము అను నీ రెండు ఏనుంగులను నావలనం గయికొమ్ము?' అట్లు వచించి యయ్యస్త్రగజంబుల నిచ్చి వజ్రి పంపఁగా సంతుష్టుఁడై మేరుధ్వజుండు భూలోకమున నిజనగరమునకు వచ్చెను.

అయ్యేనుఁగులవలన రాజు ఖేచరత్వ మొందినను ఫలాభియోగులు అప్పాతాళాసురులు ఆతనికి దొరకరైరి. అంత పుత్త్రకామ్యమెయి నారాజు ఇంద్రోక్తుఁడై నయత్తపోధన మునియాశ్రమమునకు దివ్యేభంబు నెక్కి పోవుదెంచెను. అందు ఋషిని దర్శించి ఇంద్రాదేశములు తెల్పి ఆవిషయంబున శీఘ్రకారి యగు నుపాయము సెప్పుమని యడిగెను. త్వరితంబుగ నభీష్టము నెఱవేఱునుపాయంబుగా నమ్మౌని సపత్నీకునికి మేరు

ధ్వజునికి శివారాధనవ్రతము నుపదేశించెను. ఆవ్రతంబున మేరు-ధ్వజుండు ఈశ్వరు నారాధించెను. తుష్టుండై భగవంతుఁడు కలలో రాజుతో 'రాజా, లెమ్ము, త్వరగానే కడమ యసురుల రూపుమాపం గ్రమముగా నిరువురుతనయుల ఓకటుంగనివారిని బొందుదువు.' అని యానతిచ్చెను. ఆమాట విని మేల్కాంచి తెల్లవాఱఁగానే మునితోఁ జెప్పి యారాజు భార్యయుం దానును పారణ గావించి తనపటి కరిగెను.

అనంతరము కొన్ని దినములకు మహాదేవి లక్షణవంతురాలు ఋతునందెను. ముక్తాఫలకేతుఁడును తనవైద్యాధరదేహమును చంద్రపురంబున విడిచి దానికి బంధువులం గావుపెట్టి తా వచ్చి యతర్కితంబుగ నమ్మేరుధ్వజునిమహాదేవిగర్భంబునం బ్రవేశించెను. విద్యాప్రభావంబున నతనితొంటిమొడలు చెడకయుండెను. మేరుధ్వజుని యిల్లాలును చూలాలై మగనికి పరమానందము కలిగించెను. గర్భభారంపుఁ బెంపున నామెకు ఆయాసము హెచ్చిన కొలందియు రాజున కుత్సాహ మెచ్చుచుండెను. కాలంబున నద్దేవి కొమరుసామిని పార్వతివోలె బాలుఁ డయినను సూర్యునివలె నుగ్రతేజంబు మెఱయువానిని కొమరునిం గనియెను. మహోత్సవము భూలోకమునం దంతటనుమాత్రమగాక దేవదుందుభులమ్రోఁతతో దివియందును ప్రవర్తిల్లెను. వృత్తాంతము దివ్యదృష్టిచేత నెఱింగి తపోధనమునియు స్వయముగా రాజును వర్ధిలం జేయ నరుదెంచెను. రాజు

మహోత్సవపూర్వకంబుగా నామునివరుని సాహాయ్యంబున పుత్త్రునికి దేవేంద్రుండు మున్ను చెప్పినయట్లు ముక్తాఫలధ్వజుం డని పేరిడెను. మునియు నాశ్రమంబున కరిగెను.

మఱుసటియేట నద్దేవియందు రాజునకు రెండవకుమారుండు జనించెను. ఆతనికిని మునుపటియట్లే హర్షాగతుండైన తపోధనమునిసాహాయ్యంబున మేరుధ్వజుండు మలయధ్వజుం డని నామ మేర్పరించెను. తదనంతరము సంయతకుండు శాపవశంబున మేరుధ్వజునిమంత్రికి కుమారుండుగా జనించెను. మంత్రి యాపుత్త్రునికి మహాబుద్ధి యని పేరిడెను. నృపకుమారులిరువురును సింగంపుఁగొదమలువోలె క్రమంబుగా తేజంబుతోను మంత్రితనయునితోను ఎదుగుచుండిరి. ఎనిమిదేం డ్లయినంతట నమ్ముని వచ్చి యారాకొమరుల కిరువురకు నుపనయనంబు గావించెను. మఱి యెనిమిది యేండ్లు ఆతండే వారికి విద్యలు కళలు సకలమహాస్త్రంబులును నేర్పెను. సకలశాస్త్రాస్త్రయోధుల నాయెలజవ్వనంపుఁగొమరులం జూచుకొని మేరుధ్వజుండు కృతార్థమానినుండై యుండెను.

తపోధనుండు నిజాశ్రమంబునకుం బోవ సమకట్టఁగా మహారాజాతని నిష్టమైనదక్షిణ గ్రహింపు మని వేడెను. 'రాజా, నాజన్మపుగొంగల నసురులను నీవు సపుత్త్రుండవై చనుదెంచి పిలుకుమార్తువేని అదియ నా కిష్టదక్షిణ.' అని తపోధనుండు పలికెను. 'స్వామీ, ఆకారణంబుననే నీవు

పోయి జన్నమునకుం గడంగుము, విఘ్నము సేయ నసురులు వత్తురు, ఆకాలంబునకు నేనును సపుత్త్రికుఁడనై వచ్చెదను. మునీంద్రా, ఇటకు మున్నా దైత్యులు ఛలంబున మీ కెగ్గులు సేసి చదలి కెగసి కడలి నుఱికి పాతాళము సొచ్చుచుండిరి. ఇపుడు ఇంద్రుఁ డిచ్చినయేనుఁగులు ఆకాశచరములు రెండు నా కున్నవి, వానివలనను పుత్త్రిసాహాయ్యంబునను మింటనే నియు నయ్యసురులం బట్టెదను.' అని రాజేంద్రుఁడు చెప్పెను. ముని సంతసించి 'అటులైన, రాజేంద్రా, తగినట్లు నాజన్న మునకు సంభారంబులు సేయింపుము. దిక్కులకెల్ల వెల్లడిగా నేను నాయాశ్రమంబున యాగి నారంభించెదను. మిముఁ బిలువ శిష్యుని దృఢవ్రతునిం బంపెదను. ఇతఁడు కామగ మనంబు మహాబలంబు నగుపక్షియై మీకడ కేతెంచును. ముక్తాఫలధ్వజుని కితఁడే వాహన మగును.' అని చెప్పి నిజాశ్రమంబున కరిగెను.

అతని వెంటనే రాజు సకలసంభారములును పంపెను. జన్నము నుపక్రమించుచు దేవర్షిపరిషత్తు వచ్చి కూడుడు, వృత్తాంత మెఱుకవడిపాతాళవాసిదానవులు కలగుండైరి. ఆ వృత్తాంత మెఱింగి తపోధనుఁడు శిష్యుని దృఢవ్రతుని శాప వశంబున పక్షీంద్రరూప మొందినవానిని దేవసభనగరమునకుం బంపెను. అట్లు వచ్చిన యాశిష్యుం గని రాజు మునిమాట తలంచి తనదివ్యగజముల రెంటిని సన్నాహము సేయించి,

ప్రధానం బయిన కాంచనగిరిపై తా నెక్కి చిన్నకొమరునికిఁగాం
చనశేఖరంబు నిచ్చెను. ముక్తాఫలధ్వజుఁడు దివ్యాస్త్రంబులం
జేకొని ఆదృశ్యవ్రతఖగేంద్రమును వాదిబృందములపొగడ్తల
తోఁగూడ నెక్కెను. ముగ్గురు వీరులును పుడమివేల్పులవలన
నాశీర్వచనంబు లొంది, సైన్యములను ముందు పంపి, నింగి
నేఁగునవ్యాహనములపై తరలిరి. ఆశ్రమంబు సేరఁగానే వారిం
గాంచి సంతసించి ముని 'ఎల్లకైవుదులకును నెవ్వని వార
లగుడు.' అని వర మిచ్చెను.

అంతలో జన్నమును భంగపెట్టుటకు దానవసైన్యము
వచ్చెను. దానిని మేరుధ్వజునిదాఁడు గొప్పది మార్కొనెను.
నరాసురులకు దురము సమకొనెను. అసురులు మింటనుండి
నేలనున్నవారిని నరుల బాధించిరి. అంతట పక్షీంద్రవాహ
నుఁడు ముక్తాఫలధ్వజుఁడు చదలెక్కి అంపవానచే అసురబలం
బులం జక్కు సేసి తరువఁదొడంగెను. అట్లు పక్షిరాజుపై వెలుం
గుచున్న యక్కుమారుం గని నారాయణుఁడని శంకించి హత
శేషు లసురులు పలాయితులై పాతాళంబు సొచ్చి యావృత్తాం
తమును త్రైలోక్యమాలి కెఱింగించిరి. ఆతఁడు వేగులం బంపి
ఆవీరుఁడు మనుష్యుఁడు ముక్తాఫలధ్వజుఁ డని వారివలనం దెలిసి
కొని మానిసివలన నోటమి నోర్వక పాతాళమందలిదానవుల
నెల్ల నొక్కమొన గూర్చి దుశ్శకునంబులకు వెనుదివియక
యయ్యాశ్రమంబునకు పోరం జనియెను. అక్కడనే హెచ్చు

రికగా నున్న ముక్తాఫలధ్వజాదులు సబలంబుగ వచ్చినయుద్ధాన వేంద్రుని డీకొనిరి. వెండియు మర్త్యాసురులకు పెనుఁబోరు దొరంకొనియెను. రుద్రేంద్రాదిదేవతలు విమానంబులెక్కి కన వచ్చిరి. ముక్తాఫలధ్వజునిమ్రోల నాకసంబున నలంఘనీయ తేజంబగు మహాపాశుపతాస్త్రము వచ్చి నిలిచెను. కొలఁదికి మీఱి అగ్గిమంటలు గ్రక్కుచు మూఁడుకన్నులు నాలుగుమోములు ఒంటికాలు ఎనిమిది చేతులుం గలిగి కల్పాంతపావక సన్నిభంబయ్యస్త్రంబు ముక్తాఫలధ్వజునితో శంకరాదేశంబున నాతనివిజయముకై తా వచ్చినట్లు తెలియఁజేసెను. అంతట రాకొమారుఁడు దానిం బూజించి కైకొనియెను. ఈ లోపల నేల నున్న మేరుధ్వజబలంబును అయ్యసురులు అలుఁగువానలతో తద్దయుం బీడించిరి. దానిం గావ చిత్రయోధి ముక్తాఫలధ్వజుఁడు దానిచుట్టును అంపపంజరము కట్టుచునే అసురులతో పోరుచుండెను. పితృభ్రాతృసమేతుని ఖేచరవాహానుని ఆ ముక్తాఫలధ్వజుని గూర్చి త్రైలోక్యమాలి నాగాస్త్రముం బ్రయోగించెను. దానినుండి లెక్కలేక వెలువడి విషాగ్నులు గ్రక్కుచు బలంబుల నెల్ల మల్లడించిన పెనుఁబాములను మలయధ్వజుఁడు గరుడాస్త్రోద్గతంబులగు గరుడులచే కండతుండెములు సేయించెను. అంతట దైత్యేంద్రుఁడు నాతని సుతులు నేయేయస్త్రంబు వైచినను దానిదాని ముక్తాఫలధ్వజుఁడు అవలీలగా ప్రత్యస్త్రంబున నిరాకరించుచుండెను. కినుక రెట్టించి

దేవారియు తత్పుత్త్రులును తక్కుంగల యసురులును ఒక్కుమ్మడి నాగ్నేయాద్యస్త్రసంతతినెల్ల నక్కుమారుపై గదియించిరి. క్షణంబున నయ్యస్త్రంబులెల్ల నాతనిమీఁదఁబడ మండుచు సన్నిధి సేసియున్న యప్పాశుపతాస్త్రముం గాంచి భీతిల్లి పెడమొగంబై పలాయనమందినది. అంతట వెఱచఱచి దైత్యులు పలాయనముకా నుంకింపఁగా వారిహృదయముం బెఱింగి వీరుఁడు ముక్తాఫలధ్వజుఁడు వారిచుట్టును మింట నలుదిక్కులను వజ్రపంజరముపోలె నభేద్యంబగు నాగపంజరము కట్టి లోనన సుడివడుచున్న యద్దానవులను పులుఁగులంబోలె తండ్రియు తమ్ముఁడును దానును వాఁడియలుఁగుల చెండాడెను. చేతులు కాళులు మొండెములు తలకాయలను దైత్యులవి కుప్పగూలెను. నెత్తురుటేఱులు వెల్లి పాఱినవి. దేవతలు పుష్పలవాన గురిసి సాధువాదము వచింపఁగా, ముక్తాఫలధ్వజుఁడు అప్పగతురమీఁద మోహనాస్త్రముం బ్రయోగించెను. దానం బెనుమూర్ఛను మునింగి యసురులెల్ల తమ దొరలతోఁగూడ చాఁపకట్టుగా నేలంగూల రాకొమరుఁ డెల్లరను వారుణాస్త్రముచే పాశబద్ధులంగావించెను.

తపోధనుఁడు మేరుధ్వజనృపతితో నిట్లనియె:— 'హతశేషము గాన యియ్యసురసైన్యమును వధింపఁ జనదు. దీనినే వెనుగొని దీనితోనే మీరు రసాతలముం బ్రవేశింతురు. ఈ దైత్యేంద్రుని, వీని పుత్త్రులను, వీని మంత్రులను, మహాసురు-

లను, దుష్టనాగములను, ఇంక ప్రధానరాక్షసులను, కూడ కట్టికొనిపోయి దేవసభపురంబుచెంగటి శ్వేతశైలగుహయందు వేయవలసినది.’ నా విని మేరుధ్వజుండు, సోదరులతో నిట్లనియె:—‘ వెఱవకుండు, ఓమ్ము మేము చంపము, సభ్రాతృకుండు ముక్తాఫలధ్వజుండు సేయు శాసనమున వర్తిల్లుండు?’ దానవులు ఆయానతి కలరి యట్లగుట నంగీకరించిరి. మేరుధ్వజుండు దైత్యేంద్రుని త్రైలోక్యమాలిని పుత్త్రాదిసంయుతుని కట్టి శ్వేతశైలగుహను ద్రోయించి పెద్దమూవటీల దండుతో ప్రధానమంత్రిని కాపు పెట్టెను. కలను ముగిసె, ఈగ్రమానిపూవుజడి వెలిసి, విమానచారులు పోయి, జగదుత్సవము ప్రవర్తిల్లుచుండంగా, విజయి మేరుధ్వజుండు పుత్త్రులతో నిట్లనియె:—‘యజ్ఞరక్షకై నే నిటన యుండెద. మీ సేనలను దైత్యవిమానారూఢులం జేసి తోడ్కొని ఈ హతశేషాసురబలముతో పాతాళమునకుం జని పాతాళవాసులను ఓదార్చి వశపఱచుకొని వారిపై ప్రధానులను నియమించి మీ యేలుబడిలోనికిం వెచ్చుకొని యిట కరుదెండు.’

ఆమాటకు వారు వల్లె యని కామచరంబు లగునాదివ్యవాహనంబు లెక్కి తమ సైన్యంబు కూడరా, దానవసైన్యము ప్రణతమై ముందు దారి చూప, అన్నదమ్ములు ముక్తాఫలధ్వజమలయధ్వజు లిరువురును, అక్కడక్కడ దారిలో నెదుర్కొను పాతాళపుం గావలి దైత్యవీరులను సమయించుచుం జని పాతా

శంబున శేషజనుల కశేషులకును అభయమని తముకు సఱ పించి చాటింపించిరి. అందలిజను లెల్ల విశ్వాసము వహించి ప్రణతులు కాఁగా నక్కుమారులు నానారత్నమయంబు లగు పురశతంబులతోడి యయ్యెడు రసాతలములను స్వాధీనపఱుచు కొనిరి. దివ్యాసవములతో నిండిన రతనాలతాపలబావులు గలిగి ఎల్లకోర్కుల నొసంగుచున్న యచటి రమణీయోద్యానములను వారిరువురు ననుభవించిరి. మాయాబలంబున బ్రమానితోఁ టట లంబు డాఁగి కానరాకయ యుండి దానవాంగనలును వారి కన్యలును అద్భుతరూపుల నక్కుమారులం గన్గొనిరి. బందియై యున్నభర్తకు మేలుకలుగు నిమిత్తము త్రైలోక్యమాలి భార్య స్వయంప్రభ తపం బారంభించెను. ఆమెకూఁతులు త్రైలోక్య ప్రభ త్రిభువనప్రభ అనునిరువురు కన్నియలు తండ్రిసేమముకై తపం బారంభించిరి. అల్లరు లడఁగి శాంతిలి స్వస్థంబుగ నున్న యప్పాతాళవాసి జనుల నెల్ల నారాకొమరు లిరువురును నానా విధప్రియంబుల సత్కరించి, సంగ్రామసింహాదులను వారిపై పాలకులనుగా నియమించి, తపోధనాశ్రమపదమందలి తండ్రి కడకుం జనిరి.

అప్పటి కచట నమ్మునిజన్నము సమాప్తి నొందినది. వేల్పులును ఋషులును తమ తమ యిక్కలకుం బయనమైరి. అంత, మేరుధ్వజుఁడు పరితుష్టుని దేవేంద్రుని 'దేవా, నాయందు తుష్టుఁడవేని నానగరమునకు విచ్చేయుము' అని వేఁడుకొనెను.

వాసవుఁడునుముని నామంత్రించి రాజుతోఁగూడ తత్పుత్త్రి సమేతుఁడై వారి దేవసభ పురమునకు విజయుంజేసెను. ఇరులోక ముల కీశ్వరుఁడైన యీ మేరుధ్వజమహారాజు దేవేంద్రుని తాఁ జేసిన యాదివ్యోపచారముల పెంపునంజేసి నిజస్వర్గసుఖమును మఱపించెను. ఇంద్రుఁడును తుష్టుఁడై సపుత్త్రుని మేరుధ్వజుని వారి వారి దివ్యవాహనారూఢులను తన దివికిం దోడ్కొని పోయెను. అందు నారదగంభాదుల సంగీతంబులు ఘూర్ణిల్ల నమ్మహేశ్వరను నలయిక దీర్చి పారిజాతసుమనో మాల్యంబులును దివ్యకిరీటంబులును ఇచ్చి సమ్మానించి యింటికి పంపెను. వారును మరల చనుదెంచి భూలోకపాతాళలోకంబులకు రాక పోకలు సేయుచు రెండు లోకములను నేలుచుండిరి.

మేరుధ్వజుఁడు ముక్తాఫలధ్వజునితో నిట్లనియె:—'పుత్త్రా, దాయల నెల్ల నోర్చితిమి. మీరు అన్నదమ్ములు ఇరువురును జవ్వన మొందితిరి. రాజకన్యలు స్వాధీనలై యున్నారు. మీకై విశేషించి నేనును వెదకి యున్నాఁడ, వివాహమునకు తగిన కాలమిది, కావున వివాహము చేసికొనవలసినది.' తండ్రి యిట్లు పలుకఁగా ముక్తాఫలధ్వజుఁడు 'నాయనా, నాకు వివాహముపై బుద్ధి పుట్టలేదు, నేను ఇపుడు శివునిఁ గూర్చి తపస్సు చేయ నరిగెదను. నాతమ్ముఁడితండు మలయధ్వజుఁడు వివాహము చేసికొనునుగాక,' అని యుత్తరము చెప్పెను. అంత మలయధ్వజుఁడు 'అన్నా, నీవు పెండ్లి చేసికొనకుండఁగా నాకు పెండ్లి

తగునా? నీవు రాజ్యము లేక యుండ నాకు రాజ్యంబు తగునా? నేను నీదారిని నీవెంటఁ జనువాఁడనుగదా.' అని వాఁక్రుచ్చెను. అంతట రాజు ముక్తాఫలధ్వజునితో నిట్లనియె:— 'పుత్త్రా, నీ తమ్ముఁడు పల్కిన మాట సరిగా నున్నది. నీ మాట సరిగాదు. ఈయెలప్రాయము తపస్సునకుఁ గాలమా, ఇది భోగకాలము గాని? నాయనా, కాలహీనమైన యీచెడుపట్టును మానుము.' ఇవ్విధమున నెంత చెప్పినను ముక్తాఫలధ్వజుఁడు ఆపట్టు వదల నందున రాజు కాల మెదురు సూచుచు నూరకుండెను.

ఈలోపల నాపాతాళంబున త్రైలోక్యమాలి భార్య స్వయంప్రభతో నామె కొమారితలు తపస్సున నున్నవారలు ఇట్టు లనిరి.—'అమ్మా, మేము పదెనిమిది యేండ్లవారముగా నున్నప్పుడు మానాయన బందియాయెను, రాజ్యంబును పోయినది. ఎనిమిదేండ్లనుండి తపించుచున్నాము, ఇప్పటికిని ఈమందభాగ్యలమీఁద శంకరుఁడు కనికరింపఁడాయెను. ఇప్పటి కిని నాయనకు కారావిమోచనము కలుగదాయెను. కావున శత్రువువలన మాకు పరాభవము కలుగకమున్నె, ఈనిర్లక్షణ దేహమును అగ్నిలో హోమము చేసెదము.' కూఁతు లిట్లు పలుకఁగా తల్లి యిట్లనియె:—"నాబిడ్డలారా, ఇంచుక తడవు వేచుఁడు. మనకు మరల మంచికాల మున్నది. నేను తపస్సున నుండ కలలో శివుఁ డానతిచ్చెను. 'పిల్లా, ధైర్యము గొనుము. నీపతి మరల రాజ్యము నొందును. ముక్తాఫలధ్వజుఁడును మల

యధ్వజుఁడును, నీకొమారితలకు పతులగుదురు. వీరు మాను షులని తలంపకుము. అన్న విద్యాధరుఁడు, తమ్ముఁడు మదీయుఁడు ప్రమథుఁడు.' అని. వేగుతటి నిట్లు కలగని మేలుకొంటిని. ఈ యాసచేతనే ఇంత మహాక్లేశమును నేను ఓర్చితిని. కావున మీవార్త నేను మీనాయనకుం దెలిపి ఆయనయిచ్చ నడసి మీ పెండిలికై యత్నించెదను." కొమరితల నిట్లోదార్చి యా రాణి ఇందుమతి యను పేరి ముసలిని యంతిపురిపరిచారికను బిలిచి యిట్లు ఆజ్ఞాపించెను.—"ఇపుడు నీవు శ్వేతశైలగుహాలో నున్న యార్యపుత్త్రుని కడకుఁ బొమ్ము. ఆయనయడుగుల వ్రాలి నామాటగా నిట్లు విన్నవింపుము. 'ఆర్యపుత్త్రా, కఠినురాలిని నన్ను బ్రహ్మ వేఱొకనిఁడు సృజించినాఁడు, నీవియోగాగ్నిమంట లకు నే నిప్పటికిని కాలకుంటయే యందులకు నిదర్శనము. వెండి నినుం గాంచెద ననునాశచే నేను ప్రాణములను వదల నైతిని.' ఇట్లు చెప్పి నాకు కలలో శంకరుఁడు చేసిన యనుగ్ర హాముం జెప్పుము. పిల్లల వివాహముంగూర్చి ఆయన నడిగి ఆయనయాజ్ఞను నాకుం గొని రమ్ము, నేను దానిని నెఱ వేర్చెదను." ఇట్లు కఱపి స్వయంప్రభ యిందుమతిం బంపెను.

ఇందుమతి పాతాళంబునుండి లేచి ఆకొండ గుహావాకిటికి వచ్చెను. అచట దిట్టంపుఁగావలి యుంటఁ గాంచి కావరుల వేఁడి లోని కరిగి అందు సంకెలలంబడియున్న త్రైలోక్యమాలిం గాంచి కన్నీళ్లు గురియుచు పాదములకు మ్రొక్కెను. అతఁ

డడుగఁగా కుశలము చెప్పి యిందుమతి యల్లన నాస్వయంప్రభా సందేశము నందించెను. అసురేంద్రుఁడు 'మాకు రాజ్యము వచ్చు నని కలలో శివుఁడు చెప్పినమాట అది యట్లె యగును గాక. మేరుధ్వజుని కొడుకులకు నాయాత్మజాతల నిచ్చుట యన నిది యేటిమాట! నేను ఇటనే యిట్లు చిచ్చియేని పోవు దునుగాని, నాశత్రువులకు మనుష్యులకు బందినై నాతనయలను కానుక యియ్యను.' అని యుత్తరము చెప్పి యిందుమతిని పంపివేసెను. ఆవృద్ధ వచ్చి యాతనిరాణికి స్వయంప్రభకు ఆ వృత్తాంతమును నివేదించినది. విని దైత్యేంద్రుని కూఁతులు త్రైలోక్యప్రభయు త్రిభువనప్రభయు తల్లితో 'అమ్మా, మాకు యౌవనభయంబునం జేసి యగ్నియే గతి, కాన ఈచతుర్దశి నాఁడు మేము అగ్నిప్రవేశము చేసెదము.' అని తమ నిశ్చయ ముం దెలిపిరి. అంతట తల్లియు సపరిజనముగా మరణమునకే నిశ్చయించుకొనెను. చతుర్దశినాఁడు అందఱును పాపరిపు వను పేరితీర్థములో హాటకేశ్వరుం గొలిచి సొదలు పేర్చుకొనిరి. ఆ సమయంబున మేరుధ్వజుండును భార్యాపుత్త్రసమేతుఁడై ఆ తిథియందు హాటకేశ్వరుని దర్శింప వచ్చి అనుచరసమేతుఁడై స్నానార్థము పాపరిపు తీర్థమునకు పోవుచు దూరమునుండి యాతీర్థమున అడవిలోపల పొగ లేచుచుంటం గాంచి, 'ఏల యిక్కడ పొగ లేచుచున్నది?' అని యచటివారి నడిగెను. అంతట పాతాళాధికృతులు అతనివారు సంగ్రామసింహాదు

లిట్లు చెప్పిరి. 'మహారాజ, త్రైలోక్యమాలి భార్య స్వయం ప్రభ కొమరితలతోఁగూడ నిట తపస్సు చేయుచున్నది. ఇప్పుడామె యిట నగ్ని కార్యము ఏమో చేయుచున్నది. ఒండె, అతితపఃక్లేశంబున నగ్నిప్రవేశము చేయుచున్నదో!'

ఆమాట విని మేరుధ్వజుఁడు ఇతరపరివారమును నిషేధించి భార్యతోను కొమారులతోను ఆయుధికారులతోను ఆతాపువనకుం బోయి యచట చాటుననుండి తల్లిని ఆదైత్య కన్యలను మండుచున్న చితాగ్నిని పూజించుచున్నట్టి వారిని కనుంగొనియెను. అక్కన్నియలు నెమ్మోము మెఱుంగు మొత్తముల ప్రవాహంబులచే రసాతలంబున జాబిల్లివఁదల సృజించు రీతిని, చలాచలహారోదకపూరంబులతో నిండిన చనుబంగరు గిండులతో హృదయస్థునికి మదనునికి ముల్లోకములగెల్చిన అభిషేకము సేయుకరణిని, చెలువారి, నక్షత్రమాలాలంకృతంబగు మదనేనుఁగుకుంభస్థలంబుం బోలె మొలనూలు దాల్చిన జఘనాభోగము ఏపుమీఱ, వారియందు తా నుంచిన లావణ్య సర్వస్వనిక్షేపమును రక్షించుటకొఱకు బ్రహ్మ కాపువెట్టినపాఁప దొరలో యన నొప్పు కేశకలాపంబులు గలిగి, యుండిరి. అట్టి యాకన్నియలం గని రాజు ఆసాయగంబునకు వెఱఁగుపడి 'అహాహా, విశ్వకర్తనిర్మాణము నవనవాద్భుతము! ఎట్లన, చక్కఁదనంబున నియసురేంద్రకన్యలకు రంభయు సాటి గాదు. తిలోత్తమయు ఈడు గాదు!' అని తలపోయుచుండఁగా, ఆదైత్య

కన్యలలో అక్క త్రైలోక్యప్రభ అగ్నిదేవుని కిట్లు విన్నవించెను. 'దేవా, మాయమ్మ కలలోనిహరునాదేశమును నాకుం జెప్పిన యప్పటినుండి నే నాగుణనిధి ముక్తాఫలధ్వజునియందు పతిబుద్ధి యుంచితిని. కావున, స్వామీ, నాకు మఱు పుట్టువున నతఁడే పతిగా ననుగ్రహింపుము. ఈజన్మంబున నాయన సంకెలల నున్నవాఁడు మానశాలి, అమ్మ ఆకొమారునికి న న్నిచ్చినను, తా నీయ నంగీకరింపఁడు.' దానిని విని చెల్లెలు త్రిభువనప్రభ యట్లే హుతాశనునివలన మలయధ్వజుని జన్మాంతరంబునం బతినిగా వేఁడుకొనెను. అంతట మేరుధ్వజమహారాజును ఆతని రాణియు ఆవిన్నపములు విని పట్టరానియానందము పొంది యిట్లు పలికికొనిరి. మన కొమరు లిక్కన్నియలను భార్యలనుగాఁ బడసినం గదా లోకద్వయజయఫలము ననుభవించినవార మగుట! కావున అగ్నిలో పడకముందే పోయి వీరిని తల్లిని వారింతము గాక.' ఇట్లు దేవితో ఆలోచించుకొని రాజు వారి కడకుం జని 'సాహసము సేయకుఁడు, మీదుఃఖమును నే తీర్చెదను.' అని వాక్రుచ్చెను. వీనుల కమృతపువాన యైన యారాజేంద్రువచనమును విని ఆతనిం గనుంగొని అయ్యసురాంగనలు ముగ్గురును ఆతనికి నమస్కరించిరి. స్వయంప్రభ యిట్టులనియె:—'మున్ను మేము లోకద్వయైశ్వర్యం గాంచుచుండియు మాయాచ్ఛన్నల మగుటం గానరామైతిమి, ఇప్పుడు నీ కగపడితిమి. నీకగపడినమాత్రాన నే మాకు త్వరలో దుఃఖాంత మగును.

స్వయముగా దేవర కోరినవరంబు లొసంగఁగా నిఁక చెప్పవల యునా! కావున నాసన మలంకరించి యర్ఘ్యపాద్యాదుల గ్రహింపుఁడు. మీరు జగత్పూజ్యులరు, ఇది మాయాశ్రమము.' అంతట రాజు నవ్వుచు 'నీయల్లుర కీయిరువురకు నీవు పాద్యార్ఘ్యమిమ్ము? అని హెచ్చరించెను. వీరికి శ్రీవృషభధ్వజుఁడు పాద్యాదిక మిప్పించును. ఇప్పుడు మీరు గ్రహింపుఁడు.' అని స్వయంప్రభ వాకొనెను. 'సర్వమును పుచ్చుకొంటిని, మీరు ఈమరణ ప్రయత్నము మానుఁడు. మీదేశములో సర్వకామదంబగు నొక పురంబు చేరి యుండుఁడు, అనంతరము మీకు కుశల మగు నుపాయము నేన చేసెదను.' అని రాజు వారిని మందలించెను. స్వయంప్రభ నెండియు నిట్లనియె:—'దేవరమాటచే దేహత్యాగోద్యమము మానితిమి. మాప్రభువు చెఱసాలలోఁ బడియుండఁగా మేము ఇంట నెట్లుందుము? కావున దేవర స్వయముగా మా కిచ్చిన వరమును పాలించువఱకు, పుత్రామాత్యసమేతుని మాప్రభువును విడిపించువఱకును మే మిట నే యుండెదము. విడుదల పొంది యాతఁడు నీయధికారిగా ఈ రాజ్యము నేలును, నీకిచ్చయేని రాజ్యమును నీకే అర్పించును. అట్లతఁడు నితో నొడంబడిక గావించుకొనును, ఇందులకు మేమును పాతాళవాసులును పూఁటకాపులము. పాతాళమునుండి మారత్నములం గయికొమ్ము.'నా విని 'నేనే యిది తెలిసికొనియెదను, మీరును మీమాటను మఱవకుఁడు" అని పలికి యా

రాజు స్నానముచేసి హాటకేశ్వరుని పూజించెను. దైత్యరాజకన్యలు ఇట్లు తమ కగపడిన యారాజకుమారులం గూర్చి యేకాగ్రచిత్త లైరి.

అంతట ప్రణామపూర్వకంబుగా రసాతలవాసు లెల్లరచేతను త్రైలోక్యమాలి విబుధులం బ్రార్థింపఁబడుచు ధన్యుఁడామేరుధ్వజుండు తనకీర్తివలె తెల్లని వయిన గొడుగులతో దిక్కులం గప్పుచు భార్యాపుత్త్రసమన్వితుఁడై యసురలోకము నుండి వెలువడి తన రాజధాని కేఁగెను. అచట నాతని చిన్న కుమారుఁడు మలయధ్వజుఁడు ఆదైత్యకన్యలలో చిన్నదానిని ధ్యానించుచు నిదుర గూరక కనులు మూసి బేసియమ్ములవాని కాఁకకు పాలై రాత్రి వేగించెను. ధైర్యసాగరుఁ డాముక్తాఫలధ్వజుఁడు అసురరాజకన్యను పెద్దదానిని తనయందు బద్ధాభిలాషను మునీంద్రులమానసంబున నేనియు మారవికారమును గూర్చు సొబగుకత్తెను తలపోసియు ఎలజవ్వనమువాఁ డయ్యు మునివలనం బొందిన వరంబునం జేసి డెందంబునం గలంగఁడాయెను. పెద్దకొమారుఁ డిట్లు పెండ్లి నొల్లమియు చిన్నవాఁడిట్లు మదనాతురుఁ డగుటయు, మహాసురుఁడు కన్యాప్రదానవిముఖుఁ డగుటయుం, దలపోసి మేరుధ్వజుఁడు ఉపాయం బరయుచుండెను.

౬ - వ తరంగము.

అనంతరము మేరుధ్వజుఁడు మదనజ్వరాక్రాంతుని కుమారుని మలయధ్వజునిఁ గాంచి భార్యతో నిట్లనియె;—'పాతాళమందు మనము చూచిన యా త్రైలోక్యమాలి తనయలు మనకుమారులకు భార్యలు గారేని నే నేమి చేసినట్లు? వారిలో చిన్న దానిం గోరి నాపట్టి మలయధ్వజుఁడు లజ్జచేత కామాగ్నిని లోపల డాఁచికొని పుటపాకంబునంబోలె నెరియుచున్నాఁడు. కాననే మున్ను స్వయంప్రభకు వాగ్దానముచేసియు నే నిపుడు త్రైలోక్యమాలిని విడుదల సేయ కున్నాఁడను. బంధవిముక్తుఁడాయె నేని యాతఁడు అసురత్వాభిమానంబునం జేసి తనకొమారితలను మానుషులకు మన కుమారులకు ఈయఁడోండె. కావున ఈవిషయము నాతనితో మనము సాంత్వపూర్వకంబుగా ప్రస్తావించుట మేలు.' భార్యతో నిట్లాలోచించి మేరుధ్వజమహీపాలుఁడు ప్రతీహారుని రావించి యిట్లాదేశించెను. "నీవు శ్వేతశైలగుహ కరిగి యట కట్టునం బడియున్న దైత్యేంద్రుని త్రైలోక్యమాలిని ప్రీతితో నామాటగా 'దైత్యనాయకా, దైవయోగంబున నీ విట చిరము క్లేశపడుచున్నావు. కావున నిపుడు నామాట నెఱవేర్చి క్లేశమును బాపుకొనుము. నాకుమారులకు తద్దర్శనానురక్తలను నీకొమారితల నిమ్ము. ఇటనుండి విడుపొంది శపథము గావించి పోయి నీరాజ్యము నేలుకొమ్ము.' అని

హెచ్చరింపుము.'' అంతం బ్రతీహారుఁడు పోయి రాజవచనమును దైత్యేంద్రునికి తెలిపెను. మానుషులకు నేను కన్యల నియను, అని యసురేంద్రుఁ డుత్తరమిడెను. ప్రతీహారి మరలి వచ్చి యావార్తను రాజున కెఱింగించెను.

అనంతరము మేరుధ్వజుఁడు ఉపాయ మరయుచుండెను. దినములు గడచినవి. అంత నావృత్తాంత మెఱింగి స్వయంప్రభ పాతాళమునుండి మరల పంపఁగా ఇందుమతి యను నావృద్ధ దూతి వచ్చి ప్రతీహారీముఖంబుగా దన్నుం దెలియఁబఱిచికొని మహాదేవిచెంత కేఁగి ఆదరంబు వడసి తెలచి యిట్లనియె;—“దేవీ స్వయంప్రభాదేవి నీకు విన్నవించుచున్నది. ‘మీమాటను మఱచితిరా? సముద్రములును కులగిరులును ప్రళయమున మాఱిపోవునుగాని మిముబోంట్లమాటమాత్రము అపుడును మాఱదు గదా. మాప్రభుపు కన్యల నీయ నంగీకరింపకేమి? కారాగృహస్థుఁ డాతఁడు కన్యలను కానుక యెట్లిచ్చును? మీరు ఔచిత్య మారసి ఉపకారార్థ మాతని విడుతురేని కృతజ్ఞతావశంవదుఁడై యాతఁడు తప్పక కన్యాదానముచేత మీకు ప్రత్యుపకారము చేయును. ఒండువగ స్వయంప్రభ కన్యలతోఁగూడ ప్రాణత్యాగము సేయును. దాన మీకు మాసుతలును దొరకరు. మీ సత్యమును పాలితము గాదు. కావున ఓ దేవీ, ఎల్లరకును హితముగా రాజు ఒడంబడికలు శపథంబులుం జేయించి మావారను విడుచునట్లుగాఁ గావిం

పుము.' అని. స్వయంప్రభ పంపినదానిని ఖేచరత్వాదిదాయకంబు లగు దివ్యరత్నములు పొదిగియున్న యీతొడవును, కైకొమ్ము." అంత నిందుమతితో రాణి 'వనట నున్న యీమెవలన నే నెట్లు కైకొందును?' అనియెను. 'దేవీ, దీనిని నీవు గైకోవేని, నిక్కముగా మాకు అసంతుష్టి కలుగును, కైకొందువేని మాదుఃఖము శమించినట్లు మేము తలంచెదము.' అని యిందుమతి కడంకమీఱ మనవి సేసి బోధింపంగా స్వయంప్రభకు ఊఱడింపుగా రాణి దానిని గ్రహించి, ఇందుమతిని రాజు వచ్చునందాఁక నచటన యుండు మని నిలుపుకొనెను.

ఇంతలో రాజును అరుదెంచెను. ఇందుమతి లేచి, తన్ను రాణి యెఱింగింపఁగా, రాజునకు మ్రొక్కెను. రాజు ఆదరించెను. విషరక్షోజరారోగహారంబగు చూడామణిని స్వయంప్రభ పంపినకానికను ఇందుమతి రాజున కర్పించెను. 'నాసత్యము నెఱపి అనంతరము దీనిం బుచ్చుకొనియెదను.' అని రాజు వచింపఁగా నాప్రోడ యిందుమతి 'దేవా, నీవు అంటివేని నెఱవేఱినదే, దీనిం బుచ్చికొన్నచో మాకు మితిలేని యూఱట గల్గును.' అని మనవి చేసికొనెను. ఆ మాటపై రాణి 'చక్కఁగా చెప్పితివి.' అని నుడిగి రాజుచేతనుండి యాసిగమానికంబుం గయికొని యాదలం దాల్చెను. అంత నిందుమతి స్వయంప్రభావాక్యమును రాణికి నివేదించినట్లే రాజునకును నివేదించెను. రాణియు నట్లే యని పలుకఁగా రాజు 'ఇటనే యీదిన ముందు-

ము, తేపు చెప్పెదను.' అనెను. మఱునాఁడు తెల్లవాఱఁగా మేరుధ్వజమహారాజు తనమంత్రులను రావించి యిందుమతితో నిట్లు వక్కాణించెను. 'ఈమదీయమంత్రులతోఁగూడ నేఁగి మీదొరకు త్రైలోక్యమాలికి తెలిపి, పాతాళంబునుండి స్వయం ప్రభాద్యసురవనితలను, పాతాళవాసులలోని ప్రముఖులనెల్లరు, హాటకేశ్వరసంబంధిని ముద్రాసహితం బగు వారికోశంబును, తెమ్ము. త్రైలోక్యమాలి భృత్యబంధుసహితముగా నెప్పుడును మావశంబున నుండవలయును. నాగములు పైరులను పాడు గావింపకుండవలయును. ఈవిషయంబున స్వయంప్రభాదులు నా మంత్రులయెదుట భర్తృపాదములు తాఁకి శపథములుచేసి పూఁటకాపులు గావలయు. పాతాళవాసు లెల్లరును రాజులతోఁగూడ పూఁటకాపులు గావలయును, అందఱును తమ యపత్యములను నూ కప్పగింపవలయును. అందఱును రాజులతోఁగూడ వ్రాఁత వ్రాసి యిచ్చి హాటకేశ్వరుని సర్వాంగ వారికోశమును ద్రానవలయును. అట్లు చేసినయనంతరము నేను చెఱసాలనుండి త్రైలోక్యమాలిని విడుదలచేసెదను.' ఇట్లు వచించి రాజు ఇందుమతిని మంత్రులను పిడ్కొనియెను. ఇందుమతి మంత్రులతోఁగూడ నేఁగి యావృత్తాంతమును త్రైలోక్యమాలికి నివేదించెను, అతఁడు నంగీకరించెను. అంత నిందుమతి పాతాళలోకమున కరిగి స్వయం ప్రభాదులను కోశజలమునుం గొనివచ్చి రాజుమ్రోల సతని

మంత్రుల ప్రోల అందఱచేతను రాజోత్సవము నెల్ల చేయించెను. అంతట మేరుధ్వజుండు కృతప్రత్యయుని త్రైలోక్యమాలిని కారాగృహమునుండి వెలువరించి తన యింటికి రావించి సపరిగ్రహు నాతని చక్కఁగ సత్కరించి అసురరత్న సంచయముం దాఁ గైకొని యాతని నతనిరాజ్యమునకుం బంపెను. త్రైలోక్యమాలియు పాతాళమున కరిగి పొందియు రాజ్య మొంది భృత్యబాంధవులం గూడుకొని సంతసించెను. మేరుధ్వజుండు పాతాళోద్భవసమున్నైన యాంధసహాయులతో భూలోకము నెల్ల సర్వకాలము మేఘుండు స్వర్లోకముం బోలె నిండించెను.

అనంతరము త్రైలోక్యమాలి భార్యతోఁ గలయుఁబలికి కొని కృతజ్ఞతావశంవదుండై మేరుధ్వజుని కుమారులకు తన యింటి తనకన్యారత్నద్వయము నిచ్చువాఁడై, తదర్థమై మేరుధ్వజుని పుత్రభార్యాబాంధవుల కొఱకై తేర స్వయముగాఁ బాతాళమునుండి వెడలి మేరుధ్వజునికడ కేఁగి ఆతిథ్య మొంది యిట్లు విన్నపించెను. 'దేవా, యిప్పుడు పాతాళముం గని కరము తనిసి యుండవు, ఇప్పుడు విజయంచేసి మాచేయు పరిచర్యలను గ్రహించుచు కరుఁగొనుము, నాకన్యారత్నముల నిరువురను నీతనయులకై గ్రహింపుము.' అంత మేరుధ్వజుండు భార్యను గొమరులను రావించి వారికి అసురేంద్రవచనమును కన్యాదానాంతము వాక్రుచ్చెను. అంత పెద్దకుమారుండు ముక్తా

ఫలధ్వజుఁ డి ట్లనియె:—శంకరుంగూర్చి తపంబు సలుపక నేను పెండ్లిచేసికొనను, ఈవిషయమును నేను మున్నే తమకు చెప్పి యుంటిని, ఈయపరాధమును తమరు మన్నింపవలయును, నేను తపోర్థము వెడలినంత, తమ్ముఁడు మలయధ్వజుఁడు వివాహ మాడునుగాక, అపాతాళకన్యక లేక యితనికి సుఖము లేదు గదా.' ఆమాటకు చిన్నవాఁడు 'అన్నా, నీవు లేక అకీర్తికరము అధర్మ్యము నగునిట్టికృత్యము నే నెట్లు సేయుదును?' అనియెను. మేరుధ్వజుఁడు ఎంత బోధించినను ముక్తాఫలధ్వజుఁడు వివాహమునకు ఒప్పుకొనఁ డాయెను. దాన వగం గూరియున్న మేరుధ్వజు నామంత్రించి త్రైలోక్యమాలి అనుచరసమేతముగా పాతాళమునకు మరలిపోయెను.

త్రైలోక్యమాలి యచట భార్యతోను కొమరునితోను ఆవృత్తాంతము చెప్పి 'కనుఁడు, మనకు అవమానమే చేయ సమకట్టినవాఁడై విధి యేమి సేయుచున్నాఁడో! తొలి నన్నడిగిన నే నియ్యనినాతనూజలను ఇపుడు నేనే పోయి ప్రార్థించినను మానుషకుమారులు గ్రహింపరఁట!' అందులకు వా రిరువురును 'విధి తలంపిదియ యని యెట్లు తెలియును! శంకరవచనము తప్పునా!' అని పల్కుచుండఁగా కన్యలు త్రైలోక్యప్రభాత్రిభువనప్రభలు వృత్తాంత మెఱింగి 'మేము పండ్రెండు దినములు నిరాహారవ్రతమున నుండెదము, అప్పటికి పరమేశ్వరుఁడు మాకు వివాహసంపదను అనుగ్రహింపఁడేని మే మిరు

పురమును కలసియే యగ్నిప్రవేశము చేసెదము. అవమాన మునకేని జీవనార్థమేని ఈపాడుదేహములను ధరింపము.' అని నియమ మేర్పరించుకొని యిరువురును ఉమాపతిమ్రోల నెలకొని నిరాహారలై జపధ్యానపరలై యుండిరి. ఆవృత్తాంత మెఱింగి వారితల్లిదండ్రులును సుతావాత్సల్యంబునం జేసి తా మును వారితోఁగూడ నట నిరాహారవ్రతులై యుండిరి. అప్పుడు వెండియు స్వయంప్రభ ఆకన్యలతల్లి ఇందుమతిని పిలిచి దానిముఖమున మేరుధ్వజమహారాజుపట్టపుదేవికి ఆ వృత్తాంతమును పంపెను. ఇందుమతియుం బోయి తనదొర యింటియాసంకటమును ఆదేవికి విన్నవించెను. ఆమెవలన మేరుధ్వజుఁ డెఱింగెను. వారు ఆదంపతులను అనుసరించి తాము నిరాహారవ్రత మవలంబించిరి, వారిపుత్త్రి లిరువురును పితృభక్తిపరాయణులు తాము ను ఆహారము మానివేసిరి.

ఇట్లు రెండులోకములందును ఏలికలబిడ్డ నిట్టిసంకటము సంభవించి యుండఁగా ముక్తాఫలధ్వజుఁడు భోజనము మాని ధ్యానంబున శివుని శరణు వేఁడెను. ఈవిధమున ఆఱు దినములు కడచినయనంతరము ముక్తాఫలధ్వజుఁడు వేకువను మేల్కొని తన పూర్వమిత్త్రుఁ డగుసంయతకుని యవతార మైన మహాబుద్ధితో నిట్లు వక్కాణించెను:—"మిత్త్రమా, నే నిప్పుడు కలలో నాకు మున్ను తపోధనముని యిచ్చిన నావాహనమును కామరూపమును మనోగతిని విమానరూపము దాల్చినదానిని

ఎక్కి చిత్తనిర్వృత్తికై మేరుతటగతమునకు గౌరీశాలయము నకుం బోయితిని. అట నొకదివ్యకన్యకను తపఃకృశను గంటిని. ఆకన్నియం గూర్చి నాతో జటాధరుఁడు ఒకానొక పురుషుఁడు నవ్వుచు 'ఓయి ఒకకన్నియనుండి నీవు పలా యితుఁడవై యిట కేతెంచితివి, ఇట నీకు ద్వితీయ ఈమె యొకతె సంభవించియున్నది, చూడుము.' అనియెను. ఆమాట విని ఆకన్యారూపుం గాంచి తనియక యే తెల్లవాఱుతఱిని మే ల్కాంటిని. కావున ఆదివ్యకన్యం బొందుటకై ఆతాపునకే తరలెద, అట నాచెలువం బొందనయేని చిచ్చుం జొచ్చెద. ఆ తీరున నాకు లభించిన యాదైత్యకన్యను విడిచి నాయుల్లంబు స్వప్నదృష్టయందు మరులుకొని యున్నది! ఈవిధి కేమిసేయ నగును! అట కేఁగిన నిక్కముగా నాకు శుభము గలదని తలంచుచున్నాను." ఇట్లు పలికి ముక్తాఫలధ్వజుఁడు తనకు తపో ధనముని యిచ్చిన యానిజవాహనమును తలంచుకొనెను. అదియు కామరూపము కోరినతావునకుం గొని పోవునది, విమానరూపమున చెంతకు రాఁగా దానిని మిత్త్రునితోఁగూడ నెక్కి యాదివ్యప్రదేశమునకు గౌరీపత్యాలయమునకు వెడ లెను. అటఁ జని కలలోఁ గన్నట్లుగానే సర్వము అట నుండం గని హర్షించెను. అట ముక్తాఫలధ్వజుఁడు ఆ సఖుఁ డొక్కఁడే ఒంటిపరిచారకుఁడుగా సిద్ధోదక మను పేరి తీర్థమందు స్నానా దికములు సేయ నారంభించెను.

ఇంతలో నెటకో యాతఁడు పోయెనని యెఱింగి యతని తండ్రి మేరుధ్వజుఁడు భార్యాసుతసమన్వితుఁడై యుపవాస కృశుఁడయ్యెం బడినక్షోభము అలోకసామాన్యమై పాతాళ మందు సయితము ప్రకటమాయెను. అంతట త్రైలోక్య మాలియు ఉపవాసకృశుఁడు భార్యాసుతాసమన్వితుఁడై తానును మేరుధ్వజునినగరమున కరుదెంచి 'నేఁడు చతుర్దశి యగుట నాతఁడు హరు నర్చించుటకై యెటకో పోయినాఁడు, కాన నీదిన మిటనే వేచియుందము, రేపు తెల్లవాఱునంత రా డేని, ఉతఁ డెట నున్నాఁడో అటకు మనమే పోఁగుదము, అనంతరము పని కానున్నదో అట్లగుఁ గాక.' అని ఆయందఱు తోను నిశ్చయము సేసికొనెను.

ఈలోపల మేఘవనమున నాగౌర్యాశ్రమమున నున్న యాపద్మావతియు ఆదినము తన చెలులతో నిట్లనియె:—"చెలు లారా, ఈరాత్రి కలలో నేను సిద్ధీశ్వరమునకుం జనియుండ నట దేవళమునుండి జటాధరుఁ డొకపురుషుఁడు వెలువడి వచ్చి నన్ను 'పుత్త్రీ! నీదుఃఖము తీఱెనది, నీకు పతితోడ సమా గమము ఇపుడే కానున్నది.' అని పలికి పోయెను; వెంటనే మేల్కాంటిని, తెల్లవాఱెనది. రండు, అటకే పోవుదము." ఇట్లు పలికి యాచెలులతోఁగూడ మేరుపుపార్శ్వమున నున్న గౌరీశ్వరాలయమునకు పద్మావతి యరిగి యచట సిద్ధోదక తీర్థంబున స్నానమాడుచున్న ముక్తాఫలధ్వజుని దవుదవ్వులం

గాంచి యచ్చెరువడి 'చెలులారా, కనుఁడు ఈపురుషుఁడు నా ప్రియునివలెనే యున్నాఁడు. ఆశ్చర్యము! అతఁడే యీతఁడగునా? కాఁడు ఇతఁడు మనుష్యుఁడు గదా.' అని పలికెను. ఆమాట విని యాతనిం గని చెలు లిట్లనిరి. 'దేవి, ఈతఁడు కేవల నీప్రాయణదయితునిపోల్కి నుంటయగాక యీతనిచెలికాఁ డీతఁడును ఆతని చెలికాఁ డయిన యాసంయతకునిం బోలి యున్నాఁడు. నీవు వర్ణించిన యీస్వప్నముంబట్టి మే మిట్లు తలంచుచున్నాము! వాస్తవముగా వీరు శాపముచేత మనుష్యత్వముం బొందిన యీయిరువురే, దైవముచే స్వయుక్తిచే నిటకుం దేఁబడినారు, కాదేని యీదేవభూమియందు మనుష్యులకు ప్రవేశ మెక్కడిది?' చెలు లిట్లు పలుకఁగా పద్మావతి యీశ్వరుం గొలిచి తత్సమీపముననే ఆపురుషుఁ డెవఁడో యెఱుంగునదియై డాఁగియుండెను.

ఇంతలో ముక్తాఫలధ్వజుఁడును స్నానమై శివుని పూజించుటకై యాలయమునకు వచ్చి సర్వమును పరికించి మహాబుద్ధితో నిట్లనియె:—'వయస్యా, కలలో నాకు కనఁబడిన యీదేవళము లింగాంతర్దృశ్యగౌరీశమూర్తి రత్నమయము ఇదే. దివ్యవిహంగములును మెఱయురతనంబులవెలుఁగుతోడి మ్రాఁకులుం గలిగిన యాదివ్యభూములుకలలోఁ గన్నవి యివే, అపుడు గాంచినకన్యను మాత్రము ఇపుడిటం గాన, అవ్వేలఁది నాకు దొరకదయేని తప్పక ప్రాణము లుజ్జగించెద.' ఇట్లు పలికి ముక్తాఫలధ్వజుఁడు ఆ

తరుణులచట డాఁగి యుండఁగా తానులోనం జొచ్చి శివు నారాధించి వెలువడి ముమ్మాఱు ప్రదక్షిణించినంత నాతండును చెలికాఁడును తమతొంటిపుట్టువును స్మరించిరి. ఆహర్మ్యంబున వా రొండొరులకు పూర్వవృత్తాంతమును చెప్పుకొనుచుండఁగా, పద్మావతి యత్తెఱని వారి కనులముందు దోఁచెను. ముక్తాఫలధ్వజుఁడు పూర్వజన్మవృత్తాంతమును స్మరించి పట్టరాని హర్షంబున ఆమెను గని వయస్యునితో నిట్లనియె:—'రాత్రి కలలో నేను గన్నది నాదేవి పద్మావతియే, ఇపుడు దైవవశమున వాస్తవముగానే దొరకినది. కాన ప్రాణవల్లభను అవిలంబితముగా గౌరవించెదను.' ఇట్లు పలికి కన్నుల నానందబాష్పములు రాల ఆమెం దఱిసి 'దేవీ, పోకుము, నే నాముక్తాఫలకేతుఁడను, నీవల్లభుఁడను, దృఢవ్రతునిశాపముచే మానుషుండ నైతిని, ఇపుడు పూర్వజన్మమును స్మరించితిని.' అని పట్టరాని తమకంబున నామెం గవుంగిలింపఁబోయెను. ఆమె కలగుండుపడి యంతర్ధానమై బాష్పాయమాణాక్షియై యటనే యుండెను. అంతట నతనిచెలికాఁడు నెవ్వగమీఱి యాకాశముం గూర్చి యిట్లు మొఱ యిడెను! 'దేవీ పద్మావతీ, ఎవనికై యట్టి మహాతపఃక్లేశమును నీవును పూనితివో అతని నెదుట వచ్చియున్నవానిని పలుకరింపవేమి ? నీప్రియవయస్యుఁ డుండెనే సంయతకుఁడు వాఁడనే నేను. మీకై శాప మొందిన నన్ను ప్రియము పల్కవేమి?' ఇట్లు పలికి యాతఁడు రాకొమరుని

ఊఱడిలం జేసి యి ట్లనియె:—అనురాగము మీఁద నీకై వచ్చిన యాదైత్యరాజకన్య నొప్పరికించితివే ఆపాపమున కిది ఫలముసుమా. ఆమాట విని పద్మావతి చెలులతో 'వినుఁడు, ఇతఁడు అసురకన్యలయందు ప్రవర్తిల్లఁడుఁట.' అనెను. అంత సకియ లి ట్లనిరి. 'దేవి, సర్వము తార్కాణమగుచున్నది. నీవు స్మరింపవా, శాపసమయమున నీప్రియుఁడు మనుష్యజన్మంబున తనమనస్సు పద్మావతిని వీడి మఱియొక్క చెలువమీఁదికి పోకుండుఁగా క్రుత ముని తపోధనమునిని వేఁడి వర మొందుటను? దానిప్రభావంబున నితఁడు ఒండువెలఁదులయందు అనురాగమూనఁడు.' ఆమాటలు విని పద్మావతి సంశయాకుల యాయెను. ముక్తాఫలధ్వజుండును కనుల కగపడిన ప్రేయసిని అట్లు తత్క్షణమే కోలుపోయినవాఁడై 'హా! ప్రేయసీ, పద్మావతీ, ఏమి దీనం గనవా, విద్యాధరత్వమందు నీకై శాప మొందిననేను ఇపుడు నీకై నిక్కముగా మృత్యువునే పొందుచున్నాను!' అని యిట్లు పలుదెఱంగుల నాక్రందింపసాగెను. పద్మావతి యతనియా యాక్రందనమును విని సఖులతో ని ట్లనియె:—'గుర్తులన్నియు సరిపడుచునే యున్నవి, అయినను, ఇవి యెల్ల పరంపరావశమున నీయిరువురును విని యెఱింగినవేమో యని నామనస్సు నిశ్చయముం బొందక యున్నది. కావున నితనియార్త వచనమును నేను వినఁజాలను, కాన నాగౌర్యాయతనమునకే పోయెదను, నాకిపు డచట పూజాకాలముగదా.' ఇట్లు పలికి

పద్మావతి చెలితోఁగూడ నంబికాశ్రమమునకుం బోయి దేవిని
పూజించి 'దేవీ, సిద్ధీశ్వరమందు నేను చూచిన యాతఁడే నా
పూర్వప్రియుఁడేని, అతనితో నాకు కూటమి వెంటనే కలుగు
నట్లుగా ననుగ్రహింపుము.' అని వేఁడుకొనెను. ఇట్లు కోరుకొని
పద్మావతి యెదురు సూచుచున్నంతలో ముక్తాఫలధ్వజుఁడును
సిద్ధీశ్వరమం దున్నవాఁడు తన పూర్వమిత్త్రుఁ డగు సంయతకుని
యవతారమైన మహాబుద్ధితో 'మిత్త్రమా, పద్మావతి తనతాపున
కాగౌర్యాయతనమున కేఁగిన దని నేఁ దలంచెద. అటకే పోద
ము రమ్ము.' అని చెప్పి మనోగామి యగు నావిమాన మెక్కి సవ
యస్యుఁడై తానును అయ్యంబికాశ్రమమునకే వచ్చెను. అవ
లినుండి విమానంబును దిగుచున్న యాతని దూరముననే
కాంచి చెలులు పద్మావతితో 'దేవీ, ఈయద్భుతమును గనుము,
ఈతఁడు దివ్యవిమానంబున నిటకును వచ్చినాఁడు, మానుషుఁ
డైన యీయాతనికి ఈదివ్యప్రభావ మెట్లు కలిగినది!' అనిరి.
పద్మావతి యి ట్లనియెను:—'చెలులారా, జ్ఞప్తిచేసికొనుఁడు,
అపుడు ఇతనికి శాప మిడిన దృఢవ్రతుని నేనును శపించి
యుంటినిగదా, మనుష్యుఁడుగా నవతరించు నాప్రాణవల్లభునికి
నీవు ఇచ్ఛానుగతము కామరూపంబు నగు వాహనము వగు
దు వని. అట్లే తనకు వాహన మయి విమానరూపముం
గయికొన్న యా మునిశిష్యు నెక్కి యితఁడు నిక్కముగా
స్వేచ్ఛముగా నెల్లయెడలను చరించుచున్నాఁడు.' అట్లామె

పలుకఁగా చెలులు 'దేవి, అట్లుగా నెఱుంగుదువేని ఏల యీ తని గౌరవింపవు, ఏమి యాలోచించుచున్నావు?' అని యడిగిరి. సఖులాడిన యీమాట విని పద్మావతి వెండియు నిట్లనియె:- 'నేను వచించిన ట్లుండ వచ్చును, కాని ఇప్పటికిని నాకు నిశ్చ యము కలుగ లేదు. ఇతఁడు సత్యముగా నా మనోవల్లభుఁడే అగునేనియు, అన్యదేహమందున్న యీతని, నిజదేహముం దాల్పనివానిని, నే నెట్లు గూడఁదగును? కావున మనము డాఁగి యుండి యితని చేష్టితము నిచట కనుదము.' రాజపుత్త్రి యిట్లు పలికి చెలులతోఁ గూడ నదృశ్యురాలై యటనే కనుపెట్టు చుండెను. అంతలో ముక్తాఫలధ్వజుఁడు విమానము దిగి యుత్కంఠ మెయి వయస్యునితో నిట్లు లనియె; ఇచట రక్కసుల కయింబడి బెగ్గడిల్లిన ప్రియను నేఁ గాంచితిని. ఇట మరల నుద్యానంబున స్వయముగా నన్ను వెదకికొనివచ్చిన ప్రియను నేఁ గంటిని, ఇచట శాపహతుని నన్ను అనుసరించునదై ప్రియ పద్మావతి యెట్టకేలకు తపోధనమునిచేత మరలింపఁబడినది. అట్టియా ప్రేయసి, ఇపుడు, చూడుము మిత్త్రమా, నాచూపు నుండి పలాయమాన యగుచున్నది!' అతఁడు పలికిన యీ మాటను విని చెలులతో పద్మావతి 'చెలులలారా, నిక్కముగా నతఁడే యితఁడు అయినను తొంటిదేహముం గయికొనని యీ తని నే నెట్లు కూడుదును? ఈ విషయంబున నాకు ఆసిద్ధీ శ్వరుఁడే గతి. ఆదేవుఁడే నాకు స్వప్నమొసంగినాఁడు, అతఁడే

యిందుల కుపాయము సేయువాఁడు.' అని వార్రుచ్చి ఆసిద్ధీ శ్వరక్షేత్రమునకు ససఖీజన నై పోవ దెంచెను. అచట ఈశ్వ రుని పూజించి యద్దేవుని మ్రోల 'పూర్వదేహాగతుని నావల్ల భుని నాకు నిమ్ము, ఒండె మృత్యువు నేని యిమ్ము మూఁడవగతి నాకు లేదు.' అని వేఁడుకొని యటనే దేవళముముంగిటనే చెలులతోఁగూడ నుండెను. ఇంతలో ముక్తాఫలధ్వజుఁడు గార్క్యాశ్రమమునం బద్మావతిని వెదకి వెదకి కానక బెగ్గిలి వయస్యునితో 'మిత్త్రమా, చెలి యిట దొరకదాయెఁగదా, కాన ఆశంభుక్షేత్రమున కేఁగుదము ; అటను దొరకదయేని నేను తప్పక చిచ్చుం జొచ్చెద.' అని వచించెను. సఖుఁ డిట్ల నియె; 'నీకు నిశ్చయముగా మేలు కలుగ నున్నది. మునివా క్యంబును శంకరుని స్వప్నాదేశంబును రిత్తగావు గదా.' ఇట్లో దార్చుచున్న యాచెలికానితోఁగూడ ముక్తాఫలధ్వజుఁడు ఆ విమాన మెక్కి సిద్ధీశ్వరమునకుం జనియె. అట్లు వచ్చిన యాత నిం బద్మావతి కనియు అదృశ్యురాలనై యుండి సఖులను 'ఇతఁ డిటకును వచ్చినాఁడు కనుఁడు.' అని హెచ్చరించెను. ముక్తాఫ లధ్వజుఁడును దేవుని మ్రోలం జొచ్చి అప్పుడే పూజనొందియున్న యాదేవుం గాంచిన వయస్యునితో 'సుఖుఁడా, చూడు, ఎవరో ఇపుడే ఈ దేవుని పూజించినారు. నిశ్చయముగా నాప్రియ యిటనే యెటనో ఉన్నది, ఇది ఆచెలువ యొనర్చిన పూజ యే.' అని వార్రుచ్చి ఆమెను అచట వెదకి వెదకి కానక

విరహాతిరేకంబు భరింపలేక మాటిమాటికి 'హా! ప్రేయసీ, పద్మావతీ!' అని మొఱ యిడసాగెను. కోకిలాంగనాకూజితములను ఆమెపలుకులు గాను నెమలిపింఛములను ఆమె కేశపాశములు గాను నెత్తామరను ఆమె నెమ్మోము గాను భ్రమయుచు మదనజ్వరము సోఁకి ఒడలెఱుంగక యిటునటు పరువులిడుచుండెను. అంతట మిత్త్రుఁడు ఎట్టకేలకు ఓదార్చి రాజపుత్త్రుని ఇట్లు మందలించెను. ఉపవాసములు పెక్కింటిచే డస్సినవాఁడవు, ఏమి యిట్లారంభించితివి ? భూలోకపాతాళములను జయించిన నిన్ను నీ విట్లుపేక్షచేసెదవేమి ? నీవు చెంతకు రావేని మీతండ్రి మేరుధ్వజమహారాజును మీమామ దానవేంద్రుఁడౌ త్రైలోక్యమాలియు, నిన్ను గోరినట్టిది యాతని కూఁతు రౌ త్రైలోక్యప్రభయు, మీతల్లి వినయవతియు నీ తమ్ముఁ డామలయధ్వజుఁడును, చెఱుపు కలిగె నని తలంచి యందఱు నుపవాసకృశులు ప్రాణములను విడుతురు. కావున రమ్ము, పోయి వారిని రక్షింతము, పగలు ముగిసినదిగదా'. ఇట్లు పలుకుచున్న మిత్త్రునితో ముక్తాఫలధ్వజుఁడు నావిమానమెక్కి నీవే పోయి వారి నోదార్చుము.' అనెను. సఖుఁ డిట్లనియె. 'నీ విమానము నా కెట్లు సిద్ధించును. అది శాపముచే నీ వాహన మయిన మునిశిష్యుఁడు గదా.' అందులకు 'అట్లేని, మిత్త్రమా, నీవును ఇటనే యుండుము, ఇట నేమి జరుగునో చూతముగాక.' అని రాజపుత్త్రుఁడు మందలించెను. వీరి యీ

లాపమును విని పద్మావతి సఖులతో 'చెలులారా, ఆనవాళ్లు సరిపోవుటచే నితఁడు నాపూర్వవల్లభుఁడే అని యెఱుంగుదును, మనుష్యదేహగతుఁడై యిట్లు శాపముచే నెగులొందుచున్నాఁడు. నాకును నిది సిద్ధకన్యను పరిహసించినందునం గలిగిన శాపమునకు ఫలము.' అని చెప్పుచున్నంతలో వియోగివనమునకు దావాగ్ని యగుమృగలాంఛనుఁడు ఎఱ్ఱని తేజు మెఱయుచు నుదయించెను. లోకమెల్ల వెన్నెలతో నిండెను, మదనదహనజ్వాలలతో ముక్తాఫలధ్వజుఁడు నిండెను. అంత నాసమయంపు జక్కవయువయుఁబోలె రాజపుత్త్రుఁడు ఏడ్చుచుండ, దిగులొంది పద్మావతి అదృశ్యయయ్యె యిట్లు హెచ్చరించెను. 'రాకుమార, నీవు ఆనాపూర్వవల్లభుఁడవయేనియు అన్యదేహస్థుఁడవు నాకు పరపురుషుఁడవు గదా, నేనును నీకు పరభార్యనుగదా; కావున ఏల మాటిమాటికిని క్రందించెదవు? ఆమునిమాట తథ్యమయేని యిందు తప్పక యుపాయము కలుగును.' పద్మావతి పలికిన యీమాటను విని పద్మావతిం గానక నృపాత్మజుఁడు హర్షవిషాదవిషమం బగు దశావిశేషమున కగ్గమై యామెకిట్లుత్తర మొసంగెను. 'నీవు పల్కినది సరియే; దేవీ, నేను తొంటిపుట్టువును స్మరించినవాఁడనై అప్పటి యానిజదేహమందే యున్ననిన్ను ఆనవాలు పట్టితిని. నీవు మున్ను నన్ను వైద్యాధరదేహముం దున్నవానిం గాంచినదానవు, ఇపుడు మనుష్యదేహగతుని నన్ను ఎట్లెఱుంగనేర్తువు ? కావున అవశ్య

ముగా నేను ఈపాడుదేహమును త్యజింపవలసినది.' ఇట్లు వక్కాణించి యూతం డూరకుండెను. ఆమెయును అగపడక యే అటనే యుండెను. అనంతరము రాత్రి అధికభాగము గడచిన తర్వాత పూర్వసంయుతకుండు మహాబుద్ధి నిద్రపోయిన తర్వాత ఆదేహమున పద్మావతి పొందరాని దని తెలిసికొని ముక్తాఫలధ్వజుండు కొయ్యలు పేర్చి నిప్పంటించి 'స్వామీ, నీ దయచే నేను శీఘ్రముగా నాయీతోలిదేహమును పొంది నాప్రేయసిని పద్మావతిని గూడెదంగాక.' యని లింగమూర్తికి శంకరునికి ప్రణమిల్లి మండుచున్న యగ్నికి దేహము నాహుతి యొసంగెను. అప్పటికి మేల్కొని సఖుండు మహాబుద్ధి వెదకి ముక్తాఫలధ్వజునిం గానక మండుచున్నయగ్నిని కాంచి అందు విరహము నోర్వలేమిం దనమిత్రుండు కూలి మడిసె నని తలంచి ఆదుఃఖమున తానును ఆ యగ్నిలోనే కూలెను. దానిం గని పద్మావతియు దుఃఖాకులయై చెలులతో 'ఛీ! స్త్రీలహృదయము వజ్రాయుధముకన్నను కఠినము. ఈ దుఃఖమును కాంచుచున్న నాప్రాణములు ఎగిరి పోమియే యిందులకు నిదర్శనము. నేను మాత్ర మెంతకాల మీపాడు దేహమును ధరింతును. నాకు ఇప్పటికిని దుఃఖము తుదముట్టినది గాదు, నాపాపమునం జేసి యీమునివచనము పైతము దబ్బఱ యయినది. కావున నాకు మరణమే మేలు. ఇట పరపురుషుల నడుమ నగ్నిలో నుఱుకుట నాకుం దగవు గాదు.

కావున అనాయాస మగు నురిత్రాడే నాకు గతి.' అని పలికి శంకరుని మ్రోల నశోకవృక్షమున తీవతో నురి కట్టుకొనం బోడంగెను. ఆసలుగోలుపు మాటలతో నామెను సఖులు నివారించుచుండఁగా, అంతలో, నచటికి తపోధనమునియే వచ్చి 'పుత్త్రీ, సాహసము సేయకు, నావచన మనృతముగాదు, ధైర్యమునవలంబింపుము, ఇప్పుడే నీకాంతుఁడు ఇచటకు వచ్చును, నీవు చూతువు. నీతపంబుననే అతనికి త్వరలో శాపక్షయ మైనది. అట్టి నీతపంబుననే నీకు ఈయనాస్థ యెట్లు కలిగినది! వివాహము సమీపించియుండఁగా నీకు ఈ విషాద మేల? ఇది యెల్ల ధ్యానదృష్టిచే నెఱింగి నేను నీకడకు వచ్చితిని' అని వాక్రుచ్చెను. ఆమునికి నమస్కరించి పద్మావతి క్షణకాలము దోలారూఢవలె నుండెను.

అంతట మర్త్యదేహము కాలిపోఁగా వైద్యాధర దేహముం దాల్చి నవయస్కుఁడు ముక్తాఫలకేతుఁడు ఆమె కాంతుఁడు ఆతావున కేతెంచెను. అంతట క్రొత్తమొయిలుం గన్న చాతకాంగనవోలె ఉదయించిన రాకేందునిఁ గన్న తెల్ల గలువతీవవోలె, విద్యాధరేంద్రతనయుని ఆకాశమున వచ్చిన వాని నాతనిం గని పద్మావతి మాటల కందని సంతోషమును పొందిన దాయెను. ముక్తాఫలకేతుండును చిరకాలము నిర్జల దేశములో సంచరించి బడలిన బాటసారి యేటినింబోలె ఆమెను గాంచి చూపులచేతనే త్రాగివేయుచు మోదం బొందెను. ఆ

యిరువురును శాపరాత్రి నశించినంతట జక్కవలుంబోలె కూడిన
వారై తపనతేజసుఁడగు మునియొక్క పాదములం ద్రెళ్లి తృప్తి
నొందినవారైరి. మహామునియు వారిని 'మీరు శాపము తీఱి
సంతసంబున మరల నొండొరుల నిటం గూడినందులకు నేను
కరము సంతసించుచున్నాఁడను.' అని యభినందించెను. తొల్లి
వాఱునప్పటికి భార్యా కనిష్ఠపుత్త్రసమేతుఁడై మేరుధ్వజ
మహారాజును పెద్దకుమారుని వెదకుకొని యచటికి వచ్చెను.
అట్లే దానవాధిపుఁడు త్రైలోక్యమాలియు తనతనయను త్రై
లోక్యప్రభం దోడ్కొని సాంతఃపురుఁడు సానుచరుఁడునై విమా
నంబున నటకే వచ్చెను. అంత ముని అయ్యిరువురకును ముక్తా
ఫలకేతుని చూపి, ఎట్లు ఆతనికి శాపవశంబున దేవకార్యార్థము
మర్త్యత్వము వచ్చెనదో, ఎట్లు తద్విముక్తి యాయెనో, ఆ
వృత్తాంతమును వర్ణించెను. ఆవృత్తాంత మెఱింగి అగ్నిపతన
మునకు సమకట్టి మేరుధ్వజాదు లందఱు నెండియు మునియుప
దేశంబుబడి సిద్ధోదకస్నానము హరార్చనము ఇట్టిసుకృతంబులు
సలిపి క్షణములో శోకరహితులైరి. త్రైలోక్యప్రభయు తత్కా
లున పూర్వజన్మమును స్మరించి 'ఆహా! నేను సిద్ధరాజు కొ
మార్తెను, దేవప్రభనుగదా; విద్యాధరాధినాథుఁడు నాకుం
బతి గావలె నని నేను తపంబు సల్పుచుండి పద్మావతిచే పరి
హసింపఁబడినదాననై నాకోఁక నెఱవేఱుటకై చిచ్చుం జొచ్చిన
దానఁగదా. అనంతరము ఈదైతేయకులంబున జనించి ఎవని

యందు వలపుగొంటినో యాతఁ డీరాజకుమారుఁడు తనతొల్లిటి
వైద్యాధర దేహమును పొందినాఁడు; అన్యరూపుఁ డయిన
యీతని నీదేహముతోఁ గూడుట సరిగాదు. కావున నీతనిం
బొరయ నీయాసురశరీరమును వెండియు నగ్నిలో వేల్చెదను.'
అని తలపోసికొని యీనిశ్చయమును తల్లిదండ్రులకెఱింగించి
ముక్తాఫలధ్వజుని వెంబడి నగ్నిలోఁ జొచ్చెను. అంత నామెను
పూర్వదేహము నర్పించినదానిని కరుణచే నగ్నిదేవుఁడు చేతఁ
గొని ఆవిర్భవించి, స్వయముగ నిట్లనియె:—'ఓయి ముక్తాఫల
కేతూ, ఈమె నిన్నుఁగూర్చి నాయందు దేహము వదలినది,
కాన నీమెను సిద్ధరాజకన్యను దేవప్రభను భార్యఁగా గైకొమ్ము.'
ఇంతమాత్రము పలికి అగ్నిదేవుఁడు దిచ్చుమొగంబు కాఁగా
ఇంద్రాదిదేవతలతోఁ గూడ నటకు బ్రహ్మదేవుఁడు వచ్చెను,
విద్యాధరేంద్రుఁడు చంద్రకేతుఁడును, గంధర్వరాజు పద్మశేఖరుఁ
డును వచ్చిరి. అంత నెల్లవారును నభినందింప, వినమ్రుఁ డయిన
యాముక్తాఫలకేతునికి గంధర్వరాజు హర్షవ్యగ్ర యగు నిజభా
మినియుం దానును యథావిధిగా విభవోత్తరంబుగా నిజసుతను
పద్మావతి నిచ్చెను. ఆవిద్యాధర రాజపుత్త్రుఁడు సుచిరోత్సుకను
దయితను బడసి జన్మతరుఫలము సిద్ధించినట్లు తలంచెను, ఆసిద్ధ
కన్యనుం గూడ వివాహమాయెను. మలయధ్వజుఁడును యథా
విధిగా తండ్రి యిచ్చిన దైత్యకన్యను త్రిభువనప్రభను బొంది
కృతార్థుఁ డాయెను. అనంతరము కృతార్థుఁ డామేరుధ్వజమహా

రాజు ద్వీపసహిత మైన యీభూలోకమున కెల్ల ద్వితీయపుత్త్రుని రాజుగా నభిషేకించి తాను భార్యతోఁగూడ తపోవన మాశ్రయించెను. దైత్యాధినాథుఁడు త్రైలోక్యమాలి సభార్యుఁడై తన స్థానమునకుం బోయెను. ఇంద్రుఁడు ముక్తాఫలకేతునికి విద్యుద్ధ్వజునిరాజ్యలక్ష్మి నొసంగెను. 'ఈముక్తాఫలకేతుఁడు విద్యాధరాసురైశ్వర్యము ననుభవించుఁగాక, దేవతలు తమ తమనెలవుల కేఁగుదురు గాక.' అని యాసమయమున ఆకసము నుండి వాక్కు వినవాయెను. దానిని విని సంతుష్టులై బ్రహ్మేంద్రాదులు యథాస్థానములకుం జనిరి. శాపవిముక్తుఁడైన నిజశిష్యుం దోడ్కొని తపోధనమునియు నేఁగెను. ఇరువురు పెండ్లములతో వెలుఁగొందుచున్న తనయుని ముక్తాఫలకేతునిం దోడ్కొని చంద్రకేతుఁడును వైద్యాధర పదమునకుం బోయెను. చంద్రకేతుఁడు చిరకాలము కొమారునితోఁ గూడ విద్యాధర రాజ్యలక్ష్మిని అనుభవించి అనంతరము అతనిమీఁద తన రాజ్యభారమును మోపి తాను భార్యాద్వితీయుఁడై తపోవనమున కేఁగెను. ముక్తాఫలకేతుండును మున్నె దేవేంద్రుని వలన అసురరాజ్యమును పొందియున్నవాఁడు ఇపుడు తండ్రి వలన విద్యాధరచక్రవర్తిత్వమును బొంది మూర్తీభవించిన నిర్వృతితోనుంబోలె పద్మావతితోఁ గూడ పదికల్పములు ఉభయసామ్రాజ్య మహైశ్వర్యమును అనుభవించెను. అనంతరము భోగము లెల్ల తుదిని నీరసముల యని యాలోచించు

కొని అంతమున మునీంద్రవనము నాశ్రయించి తపంబు సలిపి పరజ్యోతిని సాక్షాత్కరించుకొని పరమేశ్వర సాయుజ్యముం బొందెను.

ఇట్లని యాదివ్యహంసయుగ్మమువలన బ్రహ్మదత్త నృపతి యీసరసాద్భుతకథను విని, తద్వాక్యజనితజ్ఞానోపదేశంబునుం బొంది, దివ్యగతిం బొందెను. ఆతండును అతని భార్యా సచివులును ఆపక్షులు రెండును సిద్ధీశ్వరమునకుం బోయి యట నాశాపదేహములను వదలి యథాపూర్వము అందఱును శివానుచరత్వముం బడసిరి.

ఓ మునులారా, ఇట్లని మదనమంచుకావిరహంబున నేను గోముఖునివలన కథను విని క్షణమాత్రము మనస్సును ధైర్యము గొల్పుకొంటిని.

ఇట్లు కశ్యపాశ్రమములో మునులెల్ల గోపాలకసహితులై నరవాహనదత్తచక్రవర్తి చెప్పిన యీకథను విని పరితోషము నొందిరి.

పద్మావతీలంబకము సమాప్తము.

విషమశీలలంబకము.

1 - వ తరంగము.

క. చంద్రాననార్ధదేహుని
జంద్రాంశుశ్వేతభూతిఁ జంద్రసితాంగున్
జంద్రార్కానలలోచనుఁ
జంద్రార్ధకిరీటుఁ గొలుతు సతతము భక్తిన్.

ఆ. సిద్ధి లిడెడు నాఁగఁ జెలువారు నెవ్వాని
కరము కుంచితాగ్రకంబుఁ గేళి
కొన్నమితము నాతఁ డొప్పుగా మిముఁ గాచు
గజముఖుండు నిండుకరణ మెఱసి.

అనంతరము అసితగిరియందు కశ్యపాశ్రమమున నరవాహనదత్తుఁడు ఆమునులతో నెల్ల నిట్లు వక్కాణించెను.— నన్ను దేవీవిరహంబున వేగవతి కొనిపోయి రక్షణార్థము విద్యాహస్తంబున నిడిపోయినప్పుడు నేను విరహాకాతరుండను పరదేశగుఁడను ప్రాణము లుజ్జగింప సమకట్టి వనమున తిరుగుచు కణ్వమహామునిం గాంచి నమస్కరించితిని. ఆయన నన్నుఁ గాంచి యోగదృష్టిచే నావృత్తాంతము నెఱింగి దుఃఖితుని నన్ను

తన యాశ్రమమునకుం గొనిపోయి కనికరమున నిట్లనియె. సోమవంశోద్భవుఁడవు వీరుఁడవు నయ్యును ఇట్లు మోహమునం బడె దేమి? దేవాదిష్టమై తప్పని దైన భార్యాసంగమంబు నీకు ఈయవస్థ తగునా? సంభవింపఁ దగని సంగములు సయితము ఈలోకమున నరులకు సంభవించుచుండును. అందులకు విక్రమాదిత్యునికథను వర్ణించెదను వినుము.

యుగాదిలో విశ్వకర్మ నిర్మించినది అవంతిలో ఉజ్జయిని యని విఖ్యాత మయిన నగరి శంకరునినివాసము కలదు. ఆపురి పతివ్రతవలె పరాధృష్య, పద్మినివలె సిరి కాటపట్టు, సజ్జనుల బుద్ధివలె ధర్మాశ్రయ, భూమివలె బహుకౌతుక. ఆనగరమున మహేంద్రాదిత్యుఁ డని జగజ్జేత అమరావతియందు మహేంద్రుఁడువలె విపక్షబలసూదనుఁడు రా జుండెను. ఆ రాజు శౌర్యమున నానాశస్త్రాయుధుం డయ్యు రూపమున కుసుమాయుధుండై, ఈవియందు ముక్తకరుఁడయ్యును కత్తియందు బద్ధముష్టికరుండై యొప్పుచుండెను. ఇంద్రునికి శచివలె, శంకరునికి గౌరివలె హరికి లక్ష్మివలె ఆరాజునకు సౌమ్యదర్శన యను పేరిటి భార్య యుండెను. ఆయనకు సుమతి యను వాఁడు మహామంత్రి, వజ్రాయుధుఁ డనువాఁడు కులక్రమాగతుఁడు ప్రతీహారుఁడు. వారితోఁ గూడ నాపేరుఁడు పుడమిని పాలించుచు పుత్రార్థము శంకరుం గొలుచుచు నానావ్రతములు సలుపుచుండెను.

ఈలోపల దేవతాగణసేవితకందరంబై అన్యదిక్కులం గెలిచినకుబేరదిక్కు నవ్వానవ్వో యన నొప్పుచున్న కైలాస నగేంద్రమందు పార్వతీసమేతముగా నెలకొనియున్న పురారిని ఇంద్రాదిదేవతలు మ్లేచ్ఛోపద్రవదుఃఖితులు దర్శించి నమస్కారానంతరము స్తోత్రము సలిపి కూర్చుండిరి. ఆగమనకారణమును దేవదేవుం డడుగఁగా నిట్లు మొఱ యిడిరి.—'దేవా, నీవును విష్ణువును ఏయసురులను సంహరించితిరో వా రిపుడు వెండియు భూలోకంబున మ్లేచ్ఛులుగా నుద్భవించినారు, బ్రాహ్మణులను చంపుదురు, యజ్ఞాదిక్రియలను చెడఁగొట్టుదురు, మునికన్యలను హరింతురు; ఈపాపాత్ములు ఇంక నే మేమి సేయరు! ప్రభూ, సారెసారెకు భూలోకముచేత దేవలోకము సుఖ మొందును, బ్రాహ్మణులు అగ్నిలోఁ జేయుహోమము దివౌకసుల తృప్తికే గదా; భూలోకము నెల్ల మ్లేచ్ఛు లాక్రమించుటం జేసి వషట్కారమంగళములు నమసినందున యజ్ఞభాగాది విచ్ఛేదంబు కలుగ దేవలోకము క్షయించుచున్నది. కావున నిందుల కేదే నొకయుపాయ మాలోచింపుము. ఆమ్లేచ్ఛులను రూపుమాపఁగల వీరు నొకని భూలోకమునకుం బంపుము.' ఇట్లు వారు మొఱయిడఁగా ముక్కంటి వారిని, పొండి మీరు, ఈవిషయమున మీరు చింతింపవలదు, సుఖ ముండుఁడు. ఇందుల కుపాయము నేను త్వరగానే చేసెదను.' అని పల్కి వారిధామంబులకుం బంపెను.

వా రేఁగినయనంతరము పార్వతీసహితుఁడు పరమేశ్వరుఁడు మాల్యవంతుఁ డను పేరి గణోత్తమునిం బిలిచి యి ట్లాజ్ఞాపించెను. "పుత్త్రా, భూలోకములో మనుష్యజాతిలో ఉజ్జయి నీపురములో మహేంద్రాదిత్యభూపతికి పుత్త్రుఁడవు కూరుఁడవుగా జనింపుము. ఆరాజు నాయంశమునం బుట్టినవాఁడు, అతనిరాణి అంబికాంశమునం బుట్టినది. వారియింటఁ బుట్టి దేవకార్యమును నిర్వహింపుము. నాప్రసాదంబున సప్తద్వీపేశ్వరుఁడవై భూలోకము నేలుదువు. యక్షరాక్షసబేతాళురు సయితము నీవశమునం దుందురు. మనుష్యభోగముల ననుభవించి యనంతరము మరల మాకడకు వత్తువు.' పురారి యిట్లుపదేశింపఁగా మాల్యవంతుఁడు 'దేవా, నీయాజ్ఞను నేను దాఁట నేరనుగాని, మానుష్యకమందుఁ భోగము లెక్కడివి? అందు బంధుమిత్త్రభృత్యవియోగములు ఓర్వరానివి గదా; ధననాశము, ముదిమి, రోగము, వీనినలనివెత తప్పదుగదా.' అని విన్నవించుకొనెను. 'పోరా పో, ఇట్టిదుఃఖములు నీకు నిర్దోషునికి సంభవింపవు, నాప్రసాదంబున సర్వకాలము సుఖితుఁడవుగా నుందువు.' అని ధూర్జటి యనుగ్రహించెను.

అంతట మాల్యవంతుఁడు అదృశ్యుండై మహేంద్రాదిత్యుని యుజ్జయిని కరిగి ఆసమయమందే ఋతువుందియున్న పట్టపుదేవిగర్భంబునం జేరెను. ఆసమయంబున చంద్రకళాధరుఁడు మహేంద్రాదిత్యనృపతికి స్వప్నమందు 'ఓ రాజా,

నీభక్తికి మెచ్చితిని, నీకు సప్తద్వీపను వసుంధరను పరాక్రమముచే నాక్రమించునట్టి పుత్త్రుఁడు జనించును. ఆవీరుఁడు పాతాళాకాశములలోని యక్షరక్షఃపిశాచాదులను సయితము వశపఱుచుకొనును, మ్లేచ్ఛసంఘములను సంహరించును. దానం జేసి యాతనికి విక్రమాదిత్యుఁ డని నామము కలుగును. శత్రువులయందు ఆతఁ డొనర్చు వైషమ్యంబునం జేసి విషమశీలుఁ డనియు నామాంతరము కలుగును.' అని యనుగ్రహించి ధిచ్చుమొగంబాయెను. అంత నారాజు మేల్కొని తెల్లవాఱి నంత తనమంత్రులకు ఆస్వప్నమును సంతోషముతో తెలియఁ జేసెను. మంత్రులు సంతసించి స్వప్నమందలి హరాదేశంబునకు పుత్త్రప్రాప్తి ఫల మని పల్కిరి. అంతలో అంతఃపురము నుండి చేటిక పం డొకటి కొనివచ్చి 'స్వప్నములో దేవేరికి సాంబమూర్తి యీపండు ఇచ్చినాఁడు.' అని చూపించెను. మంత్రులు రాజును అభినందించిరి. రాజు నిశ్చయముగా తనకు శంకరుఁడు పుత్త్రు నొసంగె నని పలుమాఱు ప్రశంసించుచు హర్షంబున నుండెను. అనంతరము అతనిరాణి గర్భిణియై ఉదయింప నున్న సహస్రకరునిమండలంబుచే ప్రాతఃకాలంబునం బ్రాగ్దిక్కువలె దేదీప్యమాన యాయెను. అంత నామెకు గర్భస్థుఁ డయిన పుత్త్రునకొఱకుఁ జేయఁబడిన స్తన్యరక్షణ ముద్రలో యన కుచాగ్రములు నలు పొందెను. ఆమె కలలో యక్షరాక్షసభేతాళురచే నెల్ల వినతు లొందుచు ఏడుసంద్రము

లను దాటుచుండెను. కాలమున నామె తనయునిం గనియెను. సూర్యునిచేత నాకాశమువలెనె ఆశిశువుచే సూతికాగృహము చాల ప్రకాశించుచుండెను. ఆతనిపుట్టువునకు కురియుచున్న పువ్వువానయే నగవుగా, దేవదుందుభిధ్వానములే నాదములుగా, దివి తనహర్షముం దెల్లను జేసెను. ఆకాలపు టుత్సవానందమున ఆనగర మెల్ల మత్తాగోన్న దివలెనె, గాలి సోకినది వలెనె, వాతక్షోభము నొందినదివలెనె, నాయెను. ఆసమయంబున నా రాజు అనవరతము బంగారము కురియుచుండఁగా సోగతులు దక్క అసీర్వాదములు వేఱులేవైరి. శివునియానతిబడి మహేంద్రాదిత్యభూపతి యాకుమారునికి విక్రమాదిత్యుఁ డనియు విషమశీలుఁ డనియు నామము లిడెను.

అనంతరము కొలఁదిదివసములకు మహేంద్రాదిత్యభూపతి మంత్రికి సుమతికి పుత్త్రుఁడు జనించెను, ఆతనికి మహామతి యని పేరిడిరి. ప్రతీహారుఁడు వజ్రాయుధునికి భద్రాయుధుఁడు పుత్త్రుఁడు జనించెను. పురోహితునికి మహీధరునికి శ్రీధరుఁడు సుతుఁడు జనించెను. ఆ మువ్వురతోను విక్రమాదిత్యుఁడు తేజోవీర్యబలములతోనుం జోలె వర్ధిల్లుచుండెను. ఉపనయన మయినంతట నా విక్రమాదిత్యునికి గురువులు హేతుమాత్రభూతులు గాని విద్యలెల్ల స్వయముగానే ప్రాదుర్భవించినవి. అతఁ డేయేవిద్యను ఏయేకళను ప్రయోగించెనో అందం దెల్ల అతనియుత్కర్ష సాటిలేని దని ఆయావిద్యను ఆయాకళను

ఎఱిఁగిన వారెఱుంగుచుండిరి. దివ్యాస్త్రములతో ఆరాజసుతుఁడు పోరుచుండఁగా గాంచిన జనులు రామాదిధనుర్ధరకథలందును ఆదరము సడలించిరి. ఓడి శరణుఁజొచ్చిన రాజులర్పించినకన్నియలను రూపవతులను ఆయూయితెపుల సిరులనుంబోలె నతనితండ్రి గైకొనుచుండెను. జనప్రియుని విక్రమాధికుని తనయుని యౌవనస్థుని రాజ్యాభిషిక్తునిఁ జేసి తండ్రి మహేంద్రాదిత్యనృపతి వృద్ధుఁడు భార్యాసచివసమేతుఁడై కాశికిం బోయి మహేశ్వరుని శరణుఁజొచ్చెను. విక్రమాదిత్యుఁడును తండ్రివలననుండి వచ్చిన యారాజ్యమును పొంది ఆకసమును పొందిన సూర్యునివలె ప్రతాపము నెఱపఁజొచ్చెను. వంగిన యాతనికోదండంబున గుణారోప మప్పుడు గాంచి యాశిక్షు చేతనుంబోలె రాజులెల్ల నుచ్ఛిరసు లయ్యును వంగినవారైరి. దివ్యప్రభావుఁ డారాజు చెడునడతగలవారిని బేతాళరాక్షస ప్రభృతులను సయితము సాధించి చక్కఁగ నేలుచుండెను. ఆదిత్యునివెలుంగులు వోలె విక్రమాదిత్యునిసేనలు దిక్కులను ప్రసాధించుచు భూలోకమునం గ్రుమ్మరుచుండినవి. ఆరాజు మహావీరుఁ డయ్యును పరలోకమువలన భీరువై, శూరుఁడయ్యును అచండకరుఁడై, కుభర్త యయ్యు నంగనాప్రియుం డై యొప్పుచుండెను. ప్రజలలో తండ్రి లేనివారికి అతఁడు తండ్రి, బంధువు లేనివారి కాతఁడు బంధువు, అనాథుల కతఁడు నాథుఁడు, ఏవారి కతఁ డేమి గాఁడో చెప్పఁజాలము. శ్వేతద్వీప

మును, పాలసముద్రమును, కైలాసమును, హిమాలయమును, నిర్మించుటయందు బ్రహ్మకు నిక్కముగా ఆతేనికీర్తి యుపమానముగా నొప్పెను.

ఒకనాఁ డారాజు కొలువుదీరి యుండఁగా ప్రతీహారుఁడు భద్రాయుధుఁడు ప్రవేశించి యిట్లు నివేదించెను. 'దేవా, దక్షిణాపథమును జయించుటకై ససైన్యముగా పోయియున్న విక్రమశక్తి కడకు ఏలినవారు పంపినదూత అనంగదేవుఁడు సద్వితీయుఁడుగా వచ్చి ద్వారమున నున్నాఁడు. హర్షవంత మాతని ముఖము శుభమును దెలుపుచున్నది' 'రమ్మనుము' అని రాజు పలికెను. అంతట ప్రతీహారుఁడు సగౌరవముగా ననంగదేవుని ఆరెండవవానితోఁగూడ రాజసన్నిధికిం దోడితెచ్చెను. వచ్చి సప్రణామంబుగ జయశబ్దము పలికి ముందఁ గూర్చున్న యాదూతను ప్రభు విట్లు ప్రశ్న చేసెను. 'సేనాపతి రాజు విక్రమశక్తి కుశలి గదా? వ్యాఘ్రబలాదిరాజులును సేమంబున నున్నారు గదా? ఆదండులోని కడమరాజపుత్త్రులకును ప్రధానులకును సేమము గదా? ఏనుఁగులకు గుఱ్ఱములకు అరదంపుదళములకు కాల్బంట్లకును సేమము గదా?' ఇట్లు రాజడుగఁగా అనంగదేవుఁడు వక్కాణించెను. 'విక్రమశక్తికి భద్రము, సకలసైన్యమునకును కుశలమే. పడమటిదిక్కుతోఁగూడ దక్షిణదిక్కునెల్ల యేలినవారు జయించినారు, సౌరాష్ట్రముతో సయితము మధ్యదేశంబును, అంగవంగసమేతముగా తూర్పు

దిక్కును, కశ్మీరదేశముతోఁగూడ నుత్తరదిక్కును, ఏలిన వారికి కప్పము కట్టునట్లు చేయఁబడినవి. మ్లేచ్ఛసంఘములు రూపుమాసినవి, ఇతరులెల్ల లోఁబడినారు, వారు వారందఱు విక్రమశక్తికటకములో ప్రవేశించినారు. ప్రభూ, రాజులతో నెల్ల విక్రమశక్తియు వచ్చి యిటకు రెండుమూఁడు మజిలీలలో నున్నాఁడు.' ఇట్లు మేలు వచించిన యాదూతను విక్రమాదిత్యుఁడు వస్త్రాలంకారగ్రామములతో నింపించెను. వెండియు మహారాజు దూతను 'అనంగదేవ, నీవు ఇటనుండి పోయి యేయేదేశములు విలోకించితివి, ఎక్కడెక్కడ నే మేమి వినోదములం గంటివి, చెప్పుము భద్రా.' అని యడిగెను. అనంగదేవుఁ డిట్లు పలికెను.

దేవా, నేను ఏలినవారియాజ్ఞచే నిటనుండి తరలి క్రముగా విక్రమశక్తికడకు ఆసేనాసముదయమునకుం బోయితిని. శిబిరము మిళితానంతనాగేంద్రసశ్రీకహారిశోభితంబును సపక్షక్ష్మాభృదాశ్రితంబును విస్తీర్ణంబునై సముద్రముం గ్రేణిసేయుచుండెను. నేను పోఁగానే ప్రభువుకడనుండి వచ్చితిని గదా యని నన్ను విక్రమశక్తి ప్రణామపూర్వకంబుగా నత్యంతము సత్కరించెను. ఆవిజయస్వరూపమును విచారించుకొనుచు నే నున్నంత నటకు సింహళేశ్వరునికడనుండి దూత వచ్చి యిట్లు తెలిపెను. "అయ్యా, మారాజు మీ కిట్లు విన్నవించుచున్నాఁడు:— 'రాజునకు హృదయభూతుఁ డనంగదేవుఁడు

వచ్చియున్నాఁ డని నీకడకు వచ్చి మరలి యేతెంచిన నా దూతలు నాకుం జెప్పినారు. కావున ననంగదేవుని త్వరగా నాకడకుం బంపుము, ఆతనితో కల్యాణ మగు నొక రాజకార్యమును దెలియఁ జేసెదను.' ఇదె మా ప్రభువు విన్నపము." ఇట్లని యా సింహళేశ్వరునిదూత నాయెదుట విక్రమశక్తితో విన్నవింపఁగానే, విక్రమశక్తియు నన్ను సింహళేశ్వరునికడకుం బోయి నాతో నాతఁడు చెప్పఁగల యావృత్తాంతము నెఱుంగుమని వెంటనే పయనము చేసెను.

నే నాదూతతోఁ గూడ సముద్రమార్గమున ఓడలో సింహళద్వీపమున కేఁగి యాయదు రాజధానిని విచిత్రరత్నప్రాసాదయు హేమమయయు నై యమరావతివలె వెలుఁగొందుచున్నదానిం బ్రవేశించి అందు క్రమముగా సురలచే పరివేష్టితుఁ డయిన యింద్రునింబోలె వినీతులగు సచివులచే పరివృతుఁ డయినవానిని సింహళేశ్వరుని వీరసేనుని దర్శించితిని. ఆతఁడు నన్నాదరించి ప్రభుక్షేమ మడిగి అధికసత్కారముతో నన్ను విశ్రమింపఁజేసెను. మఱునాఁ డారాజు ఆస్థానమునకు నన్ను రావించి మీయందు భక్తిఁ దెలుపుచు తన మంత్రులసన్నిధిని నాతో నిట్లనియె 'ఆర్యా, నాకు మర్త్యలోకైకసుందరి కూఁతు రొకతె కలదు. దానిపేరు మదనలేఖ, మీరాజునకు దాని నిచ్చెద, ఆయనకు అది తగిన భార్య, ఆయన దానికి తగినపతి. ఇట్లు మీస్వామికై దానిని గ్రహించుటకై నిన్నిచటికి రావించి

తిని. ఇఁక నీవు నాదూతం దోడ్కొనిపోయి యీవృత్తాంత మును స్వామి కెఱింగింపుము. నేను మీరు పోయిన యనంత రము త్వరలోనే నాతనయం బంపెదను.' ఇట్లు వచించి యా రాజు ఆస్థానికి నిజతనయను రూపలావణ్యయౌవనములచే ఆభ రణాభోగము నలంకరించుచున్న దానిని రావించి యొడిం గూర్చుండఁబెట్టుకొని చూపి నాతో 'సదారకై యీమె నిచ్చి తిని కైకొమ్ము' అనియెను. నే నారాకొమరితం గాంచి యా రూపమున కాశ్చర్యపడి మోదంబున 'ఈమెను మా రాజుకై గ్రహించితిని.' అని వచించితిని. ఇట్లు తలపోసితిని. 'అహాహా! వింతలు సృజియించుటయందు బ్రహ్మ తనియఁడు గదా. ఏలన తిలోత్తమను సృజించియు నుత్తమను ఈమెను సృజించి నాఁడు.'

అనంతరము నే నారాజువలన సత్కారము లొందినవాఁ డనై యాతఁడు పంపిన దూత ధవళసేనునితో ఆదీవినుండి తరలి ఓడ యెక్కి కడలిని వచ్చుచుండఁగా అంతలో ఆకస్మిక ముగా మాకు కడలినడమ ఇసుకతిన్నె యొకటి గొప్పది యాగ పడెను. దాని నడుమ నద్భుతరూపలు ఇరువురు కన్యక లుండిరి; ఒకతె ప్రియంగుశ్యామాంగి, రెండవది చంద్రామల ద్యుతి. వా రిరువురుం దనతనవర్ణమునకుం దగిన వస్త్రాభరణ ములం దాల్చి యొప్పుచు రత్నకంకణముల మ్రోఁతతోఁ గూడ హస్తతాళములు చఱచుచు ఒక యాటలేటిపిల్లను మ్రోల

ఆడించుచుండిరి. అది రత్నచిత్రితమై జాంబూనదమయ మ
య్యును సజీవమై యుండెను. దానిం గని మేము ఆశ్చర్యమున
నొండొరులతో 'ఏమి యీయాశ్చర్యము! ఇ దేమి కలయో ?
మాయయో ? లేక మతిభ్రమయో ? సముద్రములో ఆకస్మి
కముగా ఇసుకతిన్నె బయల్పడుట యెట్టిది, అందట్టియీకన్యక
లేమి? వీరికి రత్నచిత్రాంగము సజీవము ఈలేడిపిల్ల యేమి?'
అని పలికి కొనుచున్నంతలో గాలి రేఁగి సముద్రమును తల
క్రిందు సేయసాగెను. దాన మాయోడ కంపిల్లుచున్నయల
నెత్తికెక్కి పగిలెను. అందలి జనులు మునిఁగి మొసళ్లకు మేఁత
యైరి. మమ్ము ఆకన్యలిరువురును వచ్చి బాహువులం బట్టికొని
యెత్తి మొసళ్లవాతం బడనీయక యిసుకతిన్నెం జేర్చిరి. ఆ
యొడ్డును అలలు ముంచుచుండఁగా బెగ్గడిల్లిన మమ్ము ఓదార్చి
వారు ఒక గుహాగర్భమునకు గావలయుఁ గొనిపోయిరి. అందు
మేము నల్గడలుం బరికించునంతట సముద్రమును లేదు, గట్టును
లేదు, లేడిపిల్లయు లేదు, ఆకన్యలును లేరు, మఱి యేమన
నానాద్రుమశోభిత మొక దివ్య కాననము కానఁబడియెను. 'ఏమి
యీ యాశ్చర్యము! ఇది నిక్కముగా ఏదో మాయ,' అని
పలికి కొనుచు మేము సంచరించుచుండ నొక మహాసరోవర
ము గాననాయెను. ఆసరోవరము మహాత్ముల యాశయము
వోలె స్వచ్ఛగంభీర విస్తీర్ణంబై మూర్తిదాల్చిన నిర్వాణమో
యన తృష్ణాసంతాపశమనం బై యొప్పుచుండెను. అచట

సౌభాగ్యవనలక్ష్మియో యన స్నానార్థము వచ్చిన యొకవరాంగ నను సపరివారం గాంచితిమి. ఆమెయు పల్లకి దిగి కమలములు కోసి సరస్సున జలకమాడి పురారిని స్మరించెను. అంతట మా యబ్బురముతోఁగూడ సరస్సునుండి యుద్భవించి లింగాకృతి శివుఁడు సాక్షాత్తుగా ఆమె చెంగటి కరుదెంచెను. దివ్యరత్న మయు నాశివుని ఆమె తన విభవమునకుఁ దగిన యాయాభోగ ములతో నర్చించి వీణాసేవ సేయం దొడంగెను. దక్షిణమార్గ ము నవలంబించి స్వరతాళపదములతో నాసుందరి అవధాన ముతో చక్కఁగా పాడుచు వాయించుచుండెను. ఆగానమును విని దానిచే నాకర్షింపంబడి చదలిదారిని అట కేతెంచిన సిద్ధా దులుసయితము నిశ్చేష్టులై చిత్తరుబొమ్మలు వ్రాలె నుష్పా చుండిరి. ఆమె సంగీతము నిలిపి శంకరుని ఉద్వాసించెను. దేవు డును అటనే కొలనిలో మునింగెను. అంత నాలేడికంటె తానును లేచి పల్లకి యెక్కి పరివారముతోఁ గూడ చనసాగెను. ఈమె యెవ రని పలుమాఱు సనిర్బంధముగా మే మడుగుచు వెంటఁ జనుచున్నను తత్పరిజను లెవ్వరును మాకు ఉత్తర మొసంగ రైరి. అంతట నేను సింహళేశ్వరదూత కితనికి నిగ్రహభావమును ఎఱుకపఱుచువాఁడనై యామె నిట్లు బిగ్గరగా పలుకరించితిని. 'ఓ కల్యాణీ, నీ వెవతెవో నాకుం దెలుపకయే పోయెదవేని నిన్ను శ్రీవిక్రమాదిత్య పాదసరోజమును తాఁకి శపించెద.' ఆమాట విన్నమాత్రాన నామె పరివారమును తొలఁగించి

పల్లకి దిగి నాకడకు నడిచి వచ్చి మధురవాక్యమున నిట్లు ల
నియె. 'ఆర్యా, శ్రీవిక్రమాదిత్యదేవునికి కుశలము గదా, నిన్న
డుగ నేల యనంగదేవా, సర్వము నాకే విదితము; ఆతని కార్య
మునకై నిన్ను ఈమాయపన్ని యిటకుం దెచ్చితిని. ఆయన
నాకు పూజ్యుఁడు, నన్ను మహాభయమునుండి కాచినవాఁడు.
కావున నాయింటికి రమ్ము, నే నెవతెనో, నా కారాజు ఏల
పూజ్యుఁడో, ఆతనికార్య మదేదో, సర్వమును అట నీకు వచిం
చెదను?' ఇట్లు పలికి యామె విస్మయమ్మున పల్లకి మాని పాద
చారిణియై మమ్ము తన వీటికిం గొనిపోయెను. నానారత్నవిచి
త్రమై హేమరచితమై ద్వారములందు నానారూపధరులు నా
నాయుధులు వీరపురుషులు కాచుచుండ నావీడు స్వర్గోపమమై
విరాజిల్లుచుండెను. అచట నామె మమ్ము మూర్తీభవించిన దివ్య
సిద్ధులో యన నద్భుతరూపలై యున్న వరాంగనలచే స్నానాను
లేపన సద్వస్త్రభూషణములతో సమ్మానింపించి విశ్రామ
మొందించెను.

2—వ తరంగము

ఇట్లు వక్కాణించి యనంగదేవుఁడు వెండియు నాస్థాన
గతునికి విక్రమాదిత్యునికి నాక్రుచ్చుచున్నాఁడు. భోజన

మైన తర్వాత యామె చెలుల నడుమనుండి నాతో నిట్లనియె.— అనంగదేవా, నీ కిపుడు సర్వముం దెలిపెద వినుము. నేను కుబేరుని తమ్మునికి మణిభద్రునికి భార్యను. యక్షరాజునకు దుందుభికి కొమారితను, నాపేరు మదనమంజరి. నేను నా భర్తతోఁగూడ నదీతీరములందును కొండలందును ఉద్యానవనములందును యథాసుఖము విహరించుచుండి, ఒకనాఁడు వల్లభసమేతనై యుజ్జయినియందలి మకరందాఖ్యోద్యానమునకు విహారార్థము పోయియుంటిని. అట దైవవశంబున వేకువను ఖండకాపాలికాధముఁ డొకఁడు విహారఖేదసుప్తోత్థితను నన్నుం గాంచి కామవశంవదుఁడై పాపాత్ముఁడు నన్ను భార్యనుగా సాధించుటకు మంత్రపూర్వకముగా హోమకర్మ మారంభించెను. ఆ వృత్తాంతమును నేను నా ప్రభావంబున నెఱింగి నాభర్తకుం దెలిపితిని. ఆయన తనయన్నకు కుబేరుని కెఱింగించెను. కుబేరుఁడు పోయి బ్రహ్మతో చెప్పుకొనెను. బ్రహ్మదేవుఁడు ధ్యానదృష్టిచే నెఱింగి ఇట్లు వెరవు చెప్పెను. 'నిక్కము, నీతమ్ముని భార్యను ఆకాపాలికుఁడు హరింప నున్నాఁడు. యక్షసాధనమంత్రముల శక్తి యట్టిది గదా. మంత్రప్రభావము ఈడ్చుకొని పోవుచున్నప్పుడు ఆమె విక్రమాదిత్యమహారాజును ఆక్రందింపవలసినది, ఆతఁ డామెను రక్షించును.' బ్రహ్మ చెప్పిన యీయుపాయమును ధనదుఁడు తమ్మునితో చెప్పెను, ఆతఁడు నా కెఱింగించెను. ఇంతలో క్రమ

సిద్ధమయిన మంత్రంబున నాఖండకాపాలికుండు శ్మశానంబున హోమము గావించి మంత్రముచేత న న్నాకర్షించెను. నేను మంత్రాకృష్టనై భయ మొంది నెమ్ములుం బునుకలు నిండి భూతగణసేవితమై భైరవాభంబైన యాశ్మశానముం జొచ్చితిని. అచట మండలమందు శవమును వెదకిలవేసి, అగ్నియందు హోమము చేసియున్న యాపాపాత్ముని కాపాలికుని నేఁ గంటిని. కాపాలికుండు తనకృత్య సిద్ధించి యట్లు వచ్చిన నన్నుం గని గర్వాంధుండై దైవవశంబున చెంగటియోట నిరుద్రావ నరిగెను. అంతలో నేను బ్రహ్మవచనమును స్మరించి 'ఆహా, ఆ మహారాజును విక్రమాదిత్యుని ఏల నే నాక్రందింపఁగూడదు, ఒకవేళ నాతఁ డిట రాత్రి తిరుగుచుండునేమో!' అని తలపోసి బిగ్గరగా 'హా! మహారాజ, విక్రమాదిత్య నన్నుఁ గావుము; ఓజగద్రక్షామణీ, ఇదె చూడుము, నీరాజ్యములో ఈకాపాలికుఁడు బలాత్కరించి సాధ్విని కులవధువును ధనాఢ్యుని తమ్ముఁడగు మణిభద్రుని యిల్లాలిని దుందుభికూఁతును యశోగనను మదనమంజరీనామధేయను నన్ను ధ్వంసింపఁ జతనపడియున్నాఁడు.' ఇట్లు నే నాక్రందించినంతనే దీప్తిమంతుఁడు జ్వలించుచున్నాఁడో యన నొప్పుచున్నవాఁడు కృపాణపాణి యావిక్రమాదిత్యమహారాజు నాకడకు వచ్చి యిట్లనియె. 'కల్యాణీ, భయపడకు, స్వస్థముగా నుండుము, నిన్ను నే నీ కాపాలికునివలననుండి రక్షించెదను. నారాజ్యములో ఇట్టి

యధర్మము సలుప నెవ్వఁడు దంట?' ఇట్లు భయము దీర్చి యామహారాజు అగ్నిశిఖనాము నొక బేతాళుని పిలిచెను. వాఁడును కన్నుల నిప్పు లురల నున్నతుఁడు ఊర్ధ్వశిరోరుహుఁడు వచ్చి 'ఇదె వచ్చితిని, నే నేమి చేయవలయునో చెప్పుము.' అని రాజు నడిగెను. అంతట రాజు బేతాళునితో 'ఇదె యీ కాపాలికుని పరదారాపహరణోద్యుక్తుని పాపాత్ముని నీవు చంపి భక్షింపుము.' అని యాజ్ఞాపించెను. అంత నాబేతాళుఁడు పూజామండలమం దున్న యాశవములోఁ బ్రవేశించి లేచి చేతులు సాఁచి నోరు దెఱచుకొని కాపాలికుని పైకుఁ బ్రాఁగి వచ్చిన వానిని తన్నుం గని పలాయనపరాయణుఁ డైనవానిని వెంటఁ దఱిమి పిక్క-లం బట్టుకొని మింట గిఱగిఱం ద్రిప్పి తట్టాలున నేలం గొట్టి ఒక్క-టన వాని దేహమును మనోరథమును రెంటిని చూర్ణీకరించెను. కాపాలికుఁడు చావఁగా మాంసగృధ్నువు లగు భూతములు వచ్చి కూడినవి. వానిలో యమశిఖుఁ డను బేతాళుఁడు పొగరుఁబోతు వచ్చి తట్టాలున ఆకాపాలిక కళేబరమును పుచ్చుకొనియెను. అంత నగ్నిశిఖుఁడు తొలిబేతాళుఁడు వాని తో 'ఓరీ, శ్రీవిక్రమాదిత్యదేవుని యాజ్ఞచే ఈకాపాలికుని నేఁ జంపితిని, దురాచారుఁడా, వీని కళేబరమునకు నీ వెవ్వఁడవురా?' అనెను. అంతట యమశిఖుఁడు 'అట్లైన, ఆరాజుప్రభావ మెట్టిదో చెప్పుము.' అనెను. అంత నగ్నిశిఖుఁ డిట్లు చెప్ప సాగెను.

ఆయన ప్రభావము నెఱుఁగవేని యిదె వినుము. ఈ నగరములో డాకినేయుఁ డని దిట్టఁడు జూదగాఁ డొకఁ డుండెను. ఒకప్పుడు జూదరులు మాయజూదముచే వాని సకలధనమును హరించి యెక్కుడ వోడించి యా యెక్కువకై వానిని కట్టిరి. లేమిచే వాఁ డీయనందున వానిని ముష్టిగుదియలు లోనగు సాధనములతో మోఁది, రాతివలె నిశ్చేష్టుఁడై చచ్చినట్లు పడి పోయినంతట, ద్యూతకారకునితోఁ గూడ జూదరులెల్లను పాపాత్ములు వానిని ఒకవేళ వాఁడు బ్రతికెనా తమకు ప్రత్యప కారము సేయునని వెఱచి మోచికొనిపోయి యొకకటికిచీఁకటి నూతిలో పాఱవైచిరి. కిందులోఁతైన యానూతిలో పడి ఆ జూదరి డాకినేయుఁడు అందు భయంకరమూర్తుల నిరువురను పురుషులను గాంచెను. అట్లు పడి భయపడుచున్న డాకినేయుని వారు కని మంచిమాటల 'ఎవరవు నీవు, ఏల ఈనూతిలోఁ బడితివి, చెప్పుము.' అని యడిగిరి. అంత నూఱడిల్లి జూదరి తన వృత్తాంతము చెప్పి వారిని 'మీ రెవరు, మీ రేల యిట నున్నారు?' అని యడిగెను, అందులకు గోతిలోని యాపురుషులు చెప్పం దొడంగిరి. "మంచివాఁడా, మేము ఈనగరమున శ్మశానములో బ్రహ్మరాక్షసులము. మేము ఈనగరములోనే ముఖ్యమంత్రి కూఁతును, ముఖ్యవణిజునికూఁతును కన్యలను పట్టుకొంటిమి. ఈలోకములో ఎంతటిమాంత్రికుఁడును ఆకన్యలను మావలన నుండి విడిపింప నేరఁడాయెను. తంత్రములమైత్రింబట్టి యాకన్య

లిరువురును కలసి యొకచోటనే యుండిరి. విక్రమాదిత్యమహా
రాజు ఆతండ్రులమీఁది యనురక్తిచే ఆకన్యలకడకు రక్షకుఁడు
వచ్చెను. ఆతనిం గని యాకన్నెలను వదలి మేము పలాయన
మొనరింప జతనపడియు అతనిప్రభావంబునం జేసి అవలికి పోనే
రమైతిమి. ఆయన తేజస్సుచే దిక్కులెల్ల వెలుంగుచుండుటను
గాంచితిమి. అంత నారాజు మమ్ముఁ గని తనప్రభావంబున
కట్టివేసెను. చావునకు వెఱచి దీనులమై యున్న మమ్ముం గని
యాప్రభువు 'ఓరి పాపులారా, ఒకసంవత్సరము చీఁకటినూ
తిలో నుండుఁడు. అనంతరము విడుదల నొంది మీరు మఱి
యిట్టికృత్యములు సేయఁగూడదు, చేయుదురేని నేను మిమ్ము
దండింతును.' అని యాజ్ఞాపించి మమ్ము ఈచీఁకటినూతిలోఁ
ద్రోచెను, కనికరము గలవాఁడై చంపక వదలెను. ఇఁక నెని
మిదిదినములు మాకు ఈనూతివాసము. అంతటిలో సంవత్స
రము నిండును, మాకు విడుదల కలుగును. కావున ఈదినము
లకు మాకేమేని భోజన మిడ నెడంబడుదువేని, ఈనూతి
నుండి యెత్తి నిన్ను బయల వదలెదము. ఒప్పుకొని వెలువడి
భోజనము ఇయ్యక పోదువేని, మేము ఇందునుండి వెలువడి
వచ్చినప్పుడు నిక్కముగా నిన్ను భక్షింతుము." అట్లు బ్రహ్మ
రాక్షసులు పల్కఁగా ఢాకినేయుఁ డొడంబడెను, వారును
వానిని నూతినుండి వెలువరించిరి. వాఁడు వెలువడి వారికో
ర్కెం దీర్చుటకు ఉపాయాంతరము కానక మహామాంసము

విక్రయించుటకు రాత్రి శ్మశానమున కరుదెంచి 'ఇదిగో మహామాంసమును విక్రయించెదను, ఎవ్వఁడేని కొనుఁగాక,' అని యఱచుచుండెను. ఆసమయమున నే నటనుండి విని కని, 'ఇదె నేఁ గొనియెద, ఏమి వెల యడిగెదవు?' అని యడిగితిని. 'నీరూపప్రభావములను నా కిమ్ము.' అని వాఁ డడిగెను. 'వీరుఁడా, వానితో నీ వేమిచేయుదువు?' 'నీరూపప్రభావంబులచే నాశత్రువులను ఆజూదరులను సభికునితోఁ గూడ ఆకర్షించి నూతిలోనియాబ్రహ్మరాక్షసులకు ఆహారముగా, నిచ్చెదను.' ఆమాట విని వానిధైర్యమునకు సంతసించి వానికి ఏడుదినములకు నారూపప్రభావముల నొసంగితిని. వానిచేత నాతఁడు ఆయపకారుల నాకర్షించి వరుసగా ఏడుదినములును నూతిలోనికిఁ ద్రోచి బ్రహ్మరాక్షసులకు ఆహారము సేసెను. అనంతరము నేను నారూపప్రభావములను కైకొనఁగా భయాకులుఁడై డాకినేయుఁ డిట్లనియె. 'ఈయెనిమిదవనాఁడు ఆబ్రహ్మరాక్షసులకు నేను భోజన మొసంగ నైతిని, కాన వారు వెలువడి వచ్చి నన్ను భక్షింతురు. ఈయిక్కట్టునకు నే నేమి సేయనగునో చెప్పుము, నీవు నాకు మిత్త్రమవు గదా.' అంత నేను పరిచయప్రీతిచే నతని కిట్లు చెప్పితిని. 'ఓయి, అట్లయినయెడల నీవు ఆరాక్షసులచే ఆజూదరులను తినిపించితివి గదా, నేను నీకై ఆరక్కసుల నిరువురను తినివేసెదను, వారిని నాకుం జూపుము మిత్త్రమా.' అట్లనఁగానే డాకినేయుఁడు నన్ను తత్క్ష

ణము ఆరాక్షసు లున్న నూతికడకుం దోడ్కొనిపోయెను. అట నేను నిశ్శంకముగా తల వంచి నూతిలోఁ బరికించునంత నా జూదరి ఢాకినేయుఁడు నన్ను అర్ధచంద్రప్రయోగముతో నూతి లోనికి త్రోసివేసినాఁడు. నేను బావిలోఁ బడఁగానే భక్ష్యమ నని తలంచి యారక్కసు లిరువురును నన్నుం బట్టుకొనిరి. అంతట వారికిని నాకును బాహుయుద్ధ మారంభమైనది నా దెబ్బలను మీఱలేక వారు పోరాటము మాని నీ వెవర వని నన్నడిగిరి. నేను ఢాకినేయునివృత్తాంతమును వర్ణించితిని. అంతట వారు నాతో చెలిమిచేసి యిట్లనిరి:—ఆహాహా! నీకును మాకును ఆద్యూతకారులకును ఆపాపాత్ముఁడు జూదగాఁడు ఇట్టి యవస్థను కలిగించినాఁడు! ఎవ్వరికి చెలిమిగాని, కనికరముగాని, ఉపకారస్మరణగాని యుండదో, వంచనయే విద్యగాఁ గల యా జూదరులయందు నమ్మక మన నెట్టిది? సాహసమును నిరపేక్ష తయు జూదరులకు నైసర్గికములు. ఇందులకు ఠింఠాకరాళుని కథను వినుము.

ఈయుజ్జయినీ నగరమందే పూర్వము ఠింఠాకరాళుఁడని జూద మాడించువాఁ డొకఁడు విషముఁడు అన్వర్థనాముఁడు ఉండెను. వాఁడు నిత్యము జూదమున ఓడునట్లు కొందఱను గెలుచునట్లు కొందఱను చేయుచుండెను. అందు గెలిచిన వారు వానికి ప్రతిదినము నూఱుగవ్వలు ఇచ్చుచుండిరి. వానికి వాఁడు బాజారున సాయంకాలమున గోదుమపిండి కొని ఎట

నేని కుండపెంకులో నీళ్లతో మెదిచి రొట్టెలు చేసికొని వల్లకాట సాదనిప్పులో కాల్చికొని మహాకాళదేవుని సన్నిధికి వచ్చి యతని దీపంపునేయి చమురుకొని భక్షించి యటనే మహాకాళుని దేవళంబున ముంగిట ఎడమచేయి తలగడగా పెట్టుకొని నేలను రాత్రి నిద్రపోవుచుండును. ఒకరాత్రి యా దేవళంబున వాఁడు కనుచుండఁగా మంత్రసాన్నిధ్యప్రభావంబున మాతృమండలయక్షాదిప్రతిమలు కదులసాగినవి. వానిం గని రింతాకరాళుని కీతలంపు వొడమెను. 'ఇక్కడ ధనలాభార్థము ఏమేని యుపాయము ఏల చేయరాదు? సిద్ధి కలిగెనేని మేలే గదా, గలుగదేని, నాకు దీనం జెఱుపేమి?' ఇట్లాలోచించుకొని వాఁడు ఆదేవతలను 'ఓదేవతలారా, రండి, మీతో నేను జూద మాడెదను. ఇట ఆడించువాఁడను నేనే, ఆడువాఁడను నేనే, గెలిచినధనముకు వెంటనే యిచ్చునట్లు సమయము' అని జూదమునకు పిలిచెను. ఆ పిలుపు వినియు దేవతలు బదులు పల్కక ఊరకయుండఁగా రింతాకరాళుఁడు పందె మేర్పరించి చిత్రవర్ణములగవ్వలను వైచెను. పాచికలను వేయునపుడు వల దని నిషేధింపని జూదగాఁడు ఆజూదమునకు ఒప్పుకొన్నట్లుగా జూదరులమర్యాద; దానం జేసి రింతాకరాళుఁడు ఆదేవతలవలన విస్తారము బంగారము గెలిచి వారిని ఒడంబడికప్రకారము 'నాకు గెలిచిన ధనమును ఇండు.' అని యడిగెను. ఇట్లు పలుమాఱు అడిగినను వారు పలుకక యూర

కుంటం గని ఠింఠాకరాళుఁడు కోపగించి యిట్లనియె. 'మంచిది, మాట లేక యూరకుందురేని యుండుఁడు. ఓడినపందె మియ్యక రాతివలె నుండు జూదగాండ్రకు ఏమి సేయుదురో అదే మీకు చేసెద; అనఁగా జమునికోఱకొనలవలె వాఁడియగు అంపముతో ఒడలిం గోసెద. నాకేమియు శంక లేదు.' ఇట్లు పలికి వాఁడు అంపమును గొని పరువున రాఁగా దేవతలు వానికి వాఁడు గెలిచిన యాధన మెల్ల నొసంగిరి. ప్రాతఃకాలమున ఆ ధనమును కోలుపోయి వెండియు నట్లే రాత్రి హఠద్యూతంబున వాఁడు మాతృగణమువలన ధనము గెలిచి కైకొనుచుండును. ఈతీరున వాఁడు ప్రతిదినము సేయుచుండఁగా ఒకనాఁడు చాముండాదేవి ఖిన్నమానసలై యున్న మాతలతో ని ట్లనియె. 'ఓమాతృదేవతలారా, జూదమునకు పిలిచినప్పుడు ఈజూదమునుండి నేను వెలువడితిని అని ఎవఁడు పలుకునో వానిని వదలి వేయవలసినది' అని జూదంపు మర్యాద. కావున ఈ మాఱు వాఁడు జూదమునకు పిలువఁగానే అట్లు పలికి వానిని తొలఁగించుకొనుఁడు.' చాముండ యిట్లు పలుకఁగా ఆదేవత లందఱు అట్లే చేయ నిశ్చయించుకొనిరి. రాత్రి వాఁడు వచ్చి జూదమునకు పిలువఁగా దేవత లందఱును 'ఈజూదమునుండి మేము వెలువడితిమి.' అని పల్కిరి. వారిచే నిట్లు నిరాకృతుఁడై ఠింఠాకరాళుఁడు వారిప్రభువును మహాకాళునే జూదమునకు పిలిచెను. హఠద్యూతమున వానిని లబ్ధావకాశునిఁ గా నెఱింగి ఆదేవుఁడు

'ఈజూదమునుండి నేను తొలంగితిని' అని పల్కెను. అక్షీణ దోషుండును విషముండును ఇష్టానిష్టభయ రహితుండును నగు దుర్జనునికి దేవతలు సయితము అశక్తులువోలె భయపడుదురు. ఇట్లు ద్యూతమర్యాదచేత జిత్తు చెడి శింతాకరాఖుఁడు మనస్సున తలపోసెను. 'అహహా, ఈదేవతలు ద్యూతమర్యాదను నేర్చి నన్ను నిరాకరించినారు; కావున నీదేవదేవునే యిప్పుడు శరణు నొచ్చెదను.' ఇట్లాలోచించుకొని మహాకాళుని పాదములు గట్టిగా పట్టుకొని శింతాకరాఖుఁడు స్తోత్రపూర్వకముగా నిట్లు విన్నవించుకొనెను. 'ఓస్వామీ, దేవి జూదమున ఇందువృషభకుంజరచర్మములను గెలుచుకొనఁగా మోఁకాళ్లమీఁద చెక్కిళ్లు మోపుకొని దిగంబరముగా నీవు కూర్చున్న విధమును నమస్కరించెదను. ఎవనియిచ్ఛామాత్రమున దేవతలు ఆయావిభూతుల నొందుదురో, ఎవఁడు స్వయము ఆశ లేనివాఁడై జటాభస్మకపాలైకపరిగ్రహుఁడై యున్నాఁడో, ఆనీవు ఇపుడు మందపుణ్యుఁడ నగు నా విషయంబున నిట్లు లోభి వైనాఁడవు, ఎట్లనఁగా రవంతధనమును కోలుపోవ ప్రాలుమాలి న న్నిట్లు వంచింపం గడంగితివి. నిక్కముగా అధన్యుల కోరికను కల్పవృక్షము సయితము తీర్పదు. విశ్వము నెల్ల భరించు నీవు, ఓనాథా, భైరవా, నన్నుమాత్రము భరింపవు. ఓ స్వామీ, నేను నిన్ను శరణుఁజొచ్చితిని, కష్టవ్యసనాపన్నుఁడను నేను జేసిన యపరాధములను క్షమింపఁగర్తవు. నీవు త్యాగియుఁ

డవు, నేను అట్టిఁడనే; నీకు నొడల బూడిద కలదు, నీవు పును
కయందు భుజింతువు, నేనును అట్లే; నాయందు కనికరింపుము.
మీతో మాటలాడి నేను వెండియు నెల్లు జూదరులతో పలు
కఁగలను, కావున నాపన్నుని న న్నుద్ధరింపుము.' ఈవిధమున
నాజూదరి భైరవునికి కనికరము గలుగువఱకును స్తోత్రము
చేసెను. అంతట భైరవుఁడు 'ఓరి ఠింఠాకరాళుఁడా, నీయందు
తుష్టి నొందితిని, భయపడకు, నీకు భోగము లొసంగెదను,
నీవు ఇచటనే నాకడనే యుండుము.' అనెను. భైరవాజ్ఞచే
తత్ప్రసాదలబ్ధము లయినభోగముల ననుభవించుచు నాజూదరి
అటనే యుండెను.

ఒకనాఁడు మహాకాళతీర్థంబున రాత్రి దేవాంగనలు
వచ్చి స్నానము సేయుచుండఁగాఁ గాంచి భైరవుఁడు ఠింఠాక
రాళునికిట్లాజ్ఞ యిచ్చెను. 'ఓరి, స్నానార్థము ఈయచ్చరలు
గట్టున విడిచిపెట్టుకొనిపోయిన వస్త్రముల తటాలున కొని
రమ్ము. వీరు నీకు ఈకళావతిని అచ్చరకన్నియను ఇచ్చువఱకు
వీరివస్త్రములను ఈయకుము.' ఆప్రకారమే ఠింఠాకరాళుఁడు
జలక మాడుచున్న యామృగాక్షుల వస్త్రములనెల్ల నపహరిం
చెను. 'మా వస్త్రములను వదలు, మమ్ము దిగంబరలం జేయకు.'
అనివారు పలుకఁగా నాతఁడు హరప్రభావంబున వారితో 'ఈ
కన్యను కళావతిని, నా కొసంగెదరేని మీ వస్త్రములను మీ
కిచ్చెదను, ఒండువగ నీయను.' అని పలికెను. వానిమాట

విని, వాఁడు దురాధర్షుఁడని తెలిసికొని, కళావతికి అట్టిశాపము ఇంద్రదత్తము ఉంటం దలంచుకొని, వారు అట్లు అంగీకరించిరి; యథావిధిగా కళావతిని అలంబుసాతనయ నతని కొసంగెను. వస్త్రముల నిచ్చి తింత్రాకరాళుఁడు అచ్చరలు పోయిన యనంతరము, ఖైరవేచ్ఛావినిర్మిత మయిన మందిరంబున కళావతితోఁగూడ సుఖముండెను. కళావతి పగలు దేవేంద్రుని గొలువఁబోవుచుండును, రాత్రి భూలోకమునకు వచ్చి తనపతిని తింత్రాకరాళుని గూడియుండును. ఒకనాఁడు కళావతి తింత్రాకరాళునితో 'ప్రాణేశ్వరా, ఇంద్రశాపము నిన్ను నాకుం బతిం జేయుటచేత నాకు వరమే గదా అయినది.' అని ప్రీతితో నుడివెను. అంతట తింత్రాకరాళుఁడు ఆశాపమునకుఁ గారణ మడుఁగఁగా, "ఉద్యానమందు దేవత లుండఁగాఁ గాంచి మర్త్యభోగములను స్తుతించితిని, కన్నులకు మాత్రము పండువు సేయున వైనదేవభోగములను నిందించితిని; దాని నెఱింగి యింద్రుఁడు 'పో, మర్త్యునికి భార్యవై మర్త్యభోగములను అనుభవింపుము.' అని శపించెను. దానంజేసి మనకు అన్యోన్య సమ్మతమయిన యీసంయోగము కలిగినది. రేపు స్వర్గమునుండి నేను వచ్చుటకు విలంబ మగును, నీవు దిగులు పడవలదు. ఇంద్రుని మోల రంభ యొక క్రొత్తయాట యాడనున్నది. వల్లభా, అది ముగియువఱకు నే నట నుండవలయును." అని బదులు పల్కినది. అంతట తింత్రాకరాళుఁడు, అనురక్తి పెంపున దుండ

గీఁడై 'నేనును ఆనృత్యముం గాంచెదను, నన్ను గుప్తముగా నటకుం గొనిపొమ్ము.' అని యడిగెను. 'ఈపని నే నెట్లు సేయ నగును, ఇంద్రుఁడు తెలిసిన నేని కోపగించును.' అని కళావతి నిషేధించెను. ఆతఁడు వినక బలవంత పెట్టఁగా స్నేహవశం వదయై కళావతి యాతని గొనిపో నంగీకరించెను.

తెల్లవాఱఁగానే కళావతి యాతనిని తనప్రభావము వలన తన చెవికలువలో డాఁచి మహేంద్రభవనంబునకుం గొనిపోయెను. ద్వారముకడ నైరావణంబును చెంత నందనో ద్యానబును వెలుఁగొందుచున్న యాదేవేంద్రమందిరంబుం గని తింతాకరాళుఁడు తాను నొకదేవత యని తలంచుకొని కరము సంతోషించెను. లోపల నానాదేవతలతోడం గొలువు తీరియున్న యింద్రుని యాస్థానంబున అచ్చరల సంగీతముతోడి రంభానృత్యోత్సవాద్భుతమును తింతాకరాళుఁడు గాంచెను, నారదాదులు వాయించిన నానావాద్యములను వినెను. పర మేశ్వరప్రసాద ముండఁగా దొరకని దే మున్నది! ప్రేక్షణకము ముగియఁగా మేఁకరూపున నున్న దివ్యభండుఁడు దివ్యభంగుల నర్తింపం దొడంగెను. తింతాకరాళుఁడు కని ఆనవాలుపట్టి 'ఆహా! ఉజ్జయినిలో ఈ పశువును నేను కనుచుందును. ఇట నింద్రుని మ్రోల నిది యీరీతిని భండనర్తనము సేయుచున్నది. ఇ దేదో యూహా కందనిది విచిత్ర మయిన దివ్యమాయ.' అని మనం బునం దలపోయుచుండ భాగభండునిన్నృత్యము ముగిసి యిం

ద్రుని యోగము నివర్తించెను. అంతట కళావతి సంతోషించి తనచెవికలువయం దున్న యాశింతాకరాళుని భూలోకమున వానితావునకు నట్లే కొనిపోయెను. శింతాకరాళుఁడు మఱు నాఁడు ఉజ్జయినియందు మేఁకరూపున ఆదేవభంటుఁ డగపడఁగా గర్వము మీఱి నిట్లు పలుకరించెను. ‘ఓరీ, ఇంద్రుని మ్రోల నెట్లు నృత్యమాడుదువో అట్లు నాయెదుట నృత్యము సేయుము, చేయవేని నిన్ను నేను క్షమియింపను, కావున ఓరి భండా, ఆనృత్యమును ఇపుడు చూపుము.’ ఆమాట విని యాశ్చర్య పడి మేఁక యూరకయ యుండెను; ‘ఏమి యిది, వీఁడు మనుష్యుఁడు నన్నెఱుంగును!’ అని తలపోసెను. ఎంత బలవంత పెట్టినను మేఁక ఆడకుండఁగా శింతాకరాళుఁడు దానిని దుడ్డు గుదియతో తలం గొట్టెను. అంతట నామేఁక నెత్తు రోడుచున్న తలకాయతో నింద్రునికడ కేఁగి యావృత్తాంత మంతయు మొఱ పెట్టుకొనెను. ఇంద్రుఁడు యోగదృష్టిచేత కలావతి రంభానృత్యమునకు శింతాకరాళుని గొనివచ్చుటయు, అట్లు వాఁడు అపరాధి ఛాగనృత్తమును కనుటయు నెఱింగినవాఁడై కళావతినే రావించి యిట్లు శపించెను. ‘నృత్తము చూడఁగోరి ఎవఁడు ఛాగభండునికి ఈయవస్థను కలిగించెనో వానిని మానుషుని రాగంబున ఇటకుం దెచ్చితివి గాన, ఆయపరాధమునకు నీవు రాగపురంబున నరసింహారాజు కట్టించిన దేవళంపు స్తంభంబున సాలభంజికవు గమ్ము.’ ఇంద్రుఁ డిట్లు శపింపఁగా కళావతియు

తస్పాత యలంబుసయు నింద్రునిపాదముల వ్రాలి క్షమ వేఁడెను. ఎట్టకేలకు జాలిగొని యింద్రుఁడు 'ఆదేవళము కట్టుటకు పెక్కువర్షములు పట్టెనవి, ఎప్పుడు శిథిలమై నేలతో సమముగా నాశమై పోవునో అప్పటికి ఈశాపము తీఱును.' అని శాపాంత మనుగ్రహించెను. కళావతి భూలోకమునకు వచ్చి ఠింఠాకరాళునితో ఆయింద్రశాపమును తదంతమును వక్కాణించి వానిదోషమునుం దెలిపి, వానికి తనయాభరణము లిచ్చి యంతర్థానమై పోయి నాగపురమున దేవళములోని స్తంభముపుడి నున్న బొమ్మలో ప్రవేశించెను. ఠింఠాకరాళుఁడు ఆవియోగవిషము సోఁకి కనఁడు వినఁడు, కేవలము నేలఁబడి దొరలుచు మూర్ఛిల్లును. తెలివి వచ్చినప్పుడు 'అయ్యో! ఎఱిఁగియు మూఢుఁడనై నేను రహస్యము బయలుపుచ్చితిని. ప్రకృతిచపలు లగునాబోంట్లకు వాఙ్నిగ్రహ మెక్కడిది! కాన నిపుడు ఈమనస్సహా వియోగము నాకుం బ్రాప్తించినది.' ఇట్టిరీతుల పనవుచు క్షణములో నిశ్చయము నొందెను 'ఇది నాకు దిగులుపడుటకు కాలము గాదు, ధైర్యమూని కళావతికి శాపము ముగియునట్లు చేయ ఏల యత్నింపరాదు.'

ఇట్లాలోచించుకొని ఆమోసగాఁడు అక్షమాలికయు అజినంబును జడలును దాల్చి సన్న్యాసివేషం బలవరించుకొని నాగపురమునకుం బోయెను. అట అడవిలో ఊరివెలుపల నాలుగుదిక్కులందును భూమిలో కళావతీభూషణకలశములను

నాలుగింటిని పాఁతి, మహారత్నములతో నిండియున్న యేనవ దానిని రాత్రివేళ ఊరిలోనే దేవునియెదుటిబజారులో పాఁతెను. ఇట్లు కావించి యాతఁడు ఏటియొడ్డున పర్ణశాల వేయించుకొని అందు మాయతపస్సు చరించుచు, మాయయధ్యయనము మాయజపము సేయుచు, దినమునకు మూఁడుమారులు స్నానముసేయుచు, భిక్షాన్నమును రాతిమీఁద నీళ్లలోఁ గడిగి భుజించుచు, ఉండి, మహాతాపసుఁడని ప్రసిద్ధి పొందెను. క్రమక్రమముగా రాజు ఆతనివృత్తాంతము విని పిలిపింపఁగా నతఁడు పోఁడాయెను. అంతట రాజు తానే యాతనికడకు వచ్చి చాలసేపు మాటలాడుచుండి సాయంకాలమున ఇంటికి లేచునప్పుడు ఆకస్మికముగా దూరమున నక్క కూసెను. దానిని విని తాపసవేషుఁడు జూదగాఁడు నవ్వసాగెను. ఇదేమని రాజడుగఁగా, నీకేమి పని దీనితో, అని కితవుఁడు బదులు పల్కెను. రాజు నిర్బంధముసేయఁగా, ఆమాయికుఁడు "రాజా, 'ఈ యూరికి తూర్పున అడవిలో రత్నాభరణపూర్ణము కలశము ఉన్నది, వచ్చి దానిం గయికొమ్ము' అని నన్నుఁ గూర్చి నక్క కూసినది. దానిభాష యెఱుఁగుదును గాన నాకు తెలిసినది." అని వచించెను. అంతట రాజు ఆవింతం గనఁ గుతూహలపడఁగా, మాయికుఁడు రాజుం దోడ్కొని పోయి నేలను త్రవ్వి కలశము నెత్తి యిచ్చెను. రాజు ఆభరణములం గైకొని నమ్మకము కుదిరినవాఁడై ఆతాపసుని జ్ఞానినిగాను నిఃస్పృహుఁ

గాను సత్యవచనునిగాను తలంచెను. రాజు తాపసుని ఆశ్రమము చేర్చి మరల పాదములకు మ్రొక్కి తాను మంత్రిసమేతుఁడై యాతనిగుణములం బ్రశంసించుచు నిజమందిరమున కేఁగెను. ఈవిధమున దినదినము రాజు వచ్చుచుండ నాధూర్తుండు రత మిషంబున కడమ మూఁడుదిక్కుల నున్న యా మూఁడుకలశములను అతని కందఁజేసెను. దానం జేసి యారాజును అతని మంత్రులును రాణులును పౌరులును ఆతాపసునియందు కేవల భక్తులై తన్మయులై యుండిరి. ఒకనాఁడు రాజు వానిని దేవళము చూడం దోడ్కొనిపోవుచుండఁగా దేవళము మ్రోల బాజాఱులో వాఁడు కాకికూఁత విని రాజుతో "దేవా, వింటివా ఈ కాకివాక్కును? 'ఇటనే బాజాఱులో దేవునియెదుట మంచి రత్నములు నిండినకలశ మొకటి పాఁతఁబడియున్నది, దానిని గూడ నేల కైకొనవు?' అని యిది కూయుచున్నది. అని వచించి రాజును ఆకలశ మున్న తావునకుం గొనిపోయి నేలనుండి త్రవ్వి యెత్తి యాకలశమును అతని కిచ్చెను. అంత నత్యంతపరితోషంబున రాజు ఆకపటజ్ఞానిచేయి తనచేతం బట్టుకొని దేవళము సొచ్చెను. అచట నాధూర్తసన్న్యాసి స్తంభంబున కళావతి ప్రవేశించియున్న సాలభంజికను గాంచెను. అట్లు బొమ్మరూపున నున్నకళావతి తనపతిని రింతాకరాఘుని గాంచి దుఃఖితయై యేడువఁ దొడంగెను. దానిం గని రాజు ఆశ్చర్యపడి నెవ్వలొంది 'స్వామీ! ఇ దేమి?' అని యాజ్ఞాన్యాభాసుని అడి

గెను. అంతట దిగులును భ్రమయుం జెందినవానివలె నాధూ ర్తుఁడు నటించి 'రా, నీమందిరమునకు, చెప్పఁగూడని దైనను ఈవిషయము అచ్చట చెప్పెదను.' అని వచించి రాజును రాచ నగరికి తరలించి యచట నిట్లు వక్కాణించెను. 'రాజా, కాని తావున కానిముహూర్తంబున ఈదేవళమును నీవు కట్టించితివి, కావున నిన్నుం గని కంబములోనిబొమ్మ యేడువసాగినది. కావున, రాజా, నీప్రాణము నీకు వలయునేని ఇపుడే యీదేవ ళమును పడఁగొట్టి నేలమట్టమునకు సమము చేయుము. మంచి తావున, మంచిముహూర్తమున మఱియొకచోట దేవళము కట్టుము, దాన ఈయవశకునము తొలఁగును గాక, నీకును నీప్రజలకును క్షేమ మగునుగాక.' ఇట్లు వాఁడు పలుకఁగా రాజు భయపడి ప్రజలను ఆజ్ఞాపించి ఒకదినములోనే ఆదేవళ మును నేలకు సమముగా రూపుమాపించెను, మఱియొకచోట వెండియు దేవళముం గట్ట నారంభించెను. ఆహా! ధూర్తులు మాయలచే ఈశ్వరులను నమ్మించి వంచింతురుగదా! ఇట్లు తన కార్యము నెఱవేఱఁగానే తింతాకరాభుఁడు సన్న్యాసివేషమును మాని అటనుండి పలాయితుఁడై యుజ్జయినికిం బోయెను. కళావతియు నావృత్తాంత మెఱింగి శాపముక్తయై వచ్చి వానిని దారిలోనే కలసికొని యూఱడించి యింద్రునిఁ గాన స్వర్గము నకుం బోయెను. ఇంద్రుఁడును ఆశ్చర్యపడి కలావతివలన తత్పతి

జూదగాఁడు ఠింఠాకరాళుఁడు చేసిన మాయాప్రతియోగమును విని నవ్వి సంతోషించెను.

అపుడు చెంగట నున్న బృహస్పతి ఇంద్రునితో నిట్లనియె. అయ్యా విచిత్రమాయలు జూదగులు ఎప్పుడును ఇట్టివారే, అందుల కీకథ వినుము. కడచినకల్పమందు ఒకనగరంబున కుట్టినీకపటుఁ డను పేర మాయాద్యూతకోవిదుఁడు జూదరి యొకఁ డుండెను. వానిని పరలోకగతుని ధర్మరాజు 'ఓరీ జూదరీ, నీకు నీపాపములవలన ఒకకల్పము నరకవాసము ఏర్పడియున్నది. దానవశంబునం జేసి ఒకదినముమాత్రము నీకు ఇంద్రత్వము కలుగును, ఒకప్పుడు నీవు ఒకబ్రహ్మవేత్తకు ఒకవరహా ఇచ్చియుంటివి, కావున పచింపుము, ముందుగా నరకము ననుభవించెదవా, ఇంద్రత్వము ననుభవించెదవా?' అని యడిగెను. 'ముందుగా ఇంద్రత్వమునే అనుభవించెదను.' అని జూదరి పల్కెను. అంతట వానిని ధర్మరాజు స్వర్గమునకుం బంపఁగా దేవతలు ఇంద్రుని తొలఁగించి ఒకదినము వానికి పట్టాభిషేకము చేసిరి. ఇట్లు ఇంద్రాధికారము రాఁగానే ఆజూదరి భూలోకమునుండి తనచెలికాండ్రను జూదరులను తనవేశ్యలను ఇంద్రలోకమునకు రప్పించి యాధిపత్యముచే దేవతల నిట్లాజ్ఞాపించెను. 'ఇపుడే, మమ్మెల్ల క్షణములోఁ గొనిపోయి సప్తద్వీపగతము లయిన దివ్యభౌమతీర్థము లన్నిటం జేర్పుఁడు, ఇపుడే భూలోకమునందలి రాజు లందఱియందును చొచ్చి మానిమిత్తముగా నిరంతరము

మహాదానము లిందు.' ఇట్లు వానిచేత మొదలవొంది దేవతలు సకలమును అట్లే నిర్వర్తించిరి. అంత నాతఁడు ఆపుణ్యాకర్మలచే నిష్పాపుఁడై శాశ్వతముగా నింద్రత్వమనుభవించెను. స్వర్గమునకు వాఁడు రావించినయాచెలికాండ్రును వేశ్యలును నిష్పాపులై దేవత్వము నొందిరి. మఱునాఁడు చిత్రగుప్తుఁడు ధర్మరాజుతో ఆజూదరి తనమతివిభవంబున దేవరాజ్యము తనకు స్థిరముచేసికొనియె నని విన్నవించెను. అంతట ఆసుచరితమును ఎఱింగి ధర్మరాజు 'ఆహా! జూదరి మనలను మోసము చేసెఁగదా!' అని పల్కుచు ఆశ్చర్యపడుచుండెను. జూదరు లిట్టి ప్రజ్ఞావంతులు సుమా.

ఇట్లు కథ చెప్పి బృహస్పతి విరమింపఁగా, ఇంద్రుఁడు కలావతిచేత శింతాకరాఖుని దివికి తెప్పించి, వానిబుద్ధిధైర్యములకు మెచ్చి వానికి కళావతి నిచ్చివేసి వానిని తనకు పార్శ్వస్థునిఁగాఁ జేసికొనెను. వాఁడును ధీరుఁడు అమరుఁడుంబోలె కళావతిం గూడి శంకరానుగ్రహంబున స్వర్గమున సుఖ ముండెను.—ఇట్టిది సుమా జూదగాండ్ర మాయాసాహసముల ప్రకారము. కనుక, ఓయి అగ్నిశిఖబేతాళుఁడా, ఆజూదరి డాకినేయుఁడు నిన్ను మాయచే నూతం ద్రోచుట యేమి వింత! ఇఁక ఇందునుండి నీవు బయలువెడలుము. మిత్రమా మేమును వెడలివచ్చెదము.

ఇట్లు బ్రహ్మరాక్షసులు పలుకఁగా నేను ఆగోతినుండి వెలువడి రాత్రి ఈనగరంబున ఆకఁటఁ గ్రాఁగుచు బాపనబాటసారి నొకనిం బరుపునం బోయి పట్టుకొని భక్షింప దొరంకొంటిని. అంతట నాబాపఁడు శ్రీవిక్రమార్కమహారాజును పేర్కొని మొఱయిడెను. ఆమొఱ విని విక్రమాదిత్యమహారాజు అగ్నివలె తేజరిల్లుచు వెలువడి వచ్చి 'ఓరి పాపాత్ముఁడా, బ్రాహ్మణుని చంపకు రా.' అని నన్ను దూరమునకు త్రోసివైచి నాప్రతిమను వ్రాసి ఆప్రతిమతలకాయను ఛేదింపసాగెను. దాన నాకంఠమున గాయమై నెత్తురులు కురియసాగెను. అంతట నేను బ్రాహ్మణుని విడిచి మహారాజుపాదముల వ్రాలఁగా నాతఁడే నన్ను చంపక రక్షించెను. విక్రమాదిత్యమహారాజనఁగా నిట్టిప్రభావవంతుఁడు సుమా. ఆతనియానచే నే నీఖండకాపాలికాధముని చంపితిని. కావున ఓయి యమశిఖబేతాళుఁడా, నాభక్ష్యమును వీనిని నీవు విడిచిపెట్టుము.—ఇట్లు అగ్నిశిఖుఁడు చెప్పినను గర్వాతిరేకంబున యమశిఖబేతాళుఁడు ఆకాపాలికకళేబరమును చేత నొడిసి హరించెను. అంతట విక్రమాదిత్యుఁడు అచట వారికగపడి నేలను పురుషప్రతిమను గీచి దానిచేతిని కత్తితో నఱికి వేసెను. దాన యమశిఖునిచేయి తెగి నేలవ్రాలెను. అంతట వాఁడు ఆశవమును బడవైచి భయంబునం బలాయితుఁ డాయెను. అంతట అగ్నిశిఖుఁడు

ఆకాపాలికకళేబరమును భక్షించెను. నేను రాజప్రభావంబునం జేసి భయమెడలి దాని నెల్లం గంటిని.

ఇట్లు నీప్రభావమును వర్ణించి యత్తొంగన మదనమంజరి వెండియు నాతోని ట్లనియె. అనంగదేవుఁడా, అనంతరము నన్ను ఆమహారాజు మధురవాక్కుల 'యక్షీ, కాపాలికునివలననుండి విముదల నొందితివి గదా, ఇక నీభర్త యింటికిం బొమ్ము.' అని హెచ్చరించెను. అంత నే నామహారాజునకు నమస్కరించి, ఆతనియాయుపకారమున కేమి బదులు సేయుదునా యని చింతించుచు ఇటకు నాయింటికి వచ్చితిని, ఈతీరున నీప్రభువు నాప్రాణములను కులమును భర్తను నాకిచ్చినాఁడు. ఈకథను నీ వాయనతో చెప్పినచో అప్పుడు ఇదే మని ఆయనవలన నీకుం దెలియును. ఇప్పుడు ఆప్రభువునకు సింహళరాజు తనకూఁతును త్రైలోక్యసుందరిని స్వయంవరను ఇచ్చినాఁ డనియు, ఆమెను హరింప రాజులెల్ల కలయఁబలికికొని తద్రక్షకుని సామంతుని విక్రమశక్తిని గూల్ప నందఱును కలసికొనియున్నా రనియు నాకు తెలియవచ్చినది, కావున నీవు ఈవృత్తాంతమును పోయి విక్రమశక్తికి తెలియఁజెప్పుము. దాన నతఁడు జాగరూకుఁడై వారికి ప్రతీకార మొనర్ప సిద్ధపడియుండునుగాక, నేనును విక్రమాదిత్యదేవుఁడు ఆశత్రువులను గూల్చి జయ మొందునట్లుగా ప్రయత్నము చేసెదను. నిన్ను నామాయచే నిటకు నే నేల తోడి తెచ్చితి నన(గా ఈనా చెప్పిన హెచ్చరికను రాజునకు

నసామంతునికి చెప్పుదువుగాక యని. నీప్రభువు నాకు చేసిన మహోపకారమున లేశమునకు ప్రత్యుపకారముగా నొక కానికం బంపెదను.— ఇట్లని యామెపలికినంతలో లేడితోడి యాయిరువురుకన్యలును తోలుత మేము సముద్రమునం గన్న వారు, ఒకతె చంద్రునివలె తెల్లనిమొదలిది, రెండవది ప్రియంగులతవలె శ్యామలవర్ణముగియు, సముద్రమును సేవింపవచ్చిన గంగాయమునలువోలె వచ్చిరి. వారు కూర్చుండఁగానే నేను ఆయక్షిని 'దేవీ, ఈకన్యలెవ్వరు? ఈబంగారులేడి యేమి?' అని యడిగితిని. ఆమె యిట్లుత్తరము చెప్పెను. "అనంగదేవుఁడా, నీకు కుతూహలమేని చెప్పెదను వినుము. పూర్వము బ్రహ్మ సృష్టి కావించుచుండఁగా ఇరువురు దానవులు దేవదుర్జయులు ఘంటనిఘంటాఖ్యులు విఘ్నము సేయ వచ్చిరి. వారిని నాశముచేయువాఁడై బ్రహ్మదేవుఁడు లోకోన్మాదనోద్దామరూపశోభల నీయిరువురం గన్యకల సృజించెను. ఈయద్భుతరూపలం గాంచినమాత్రాన నామహాసురులు హరింప సమకట్టి ఒండొరులతో పోరి యిరువురును లయమొందిరి. అంతట బ్రహ్మదేవుఁడు తగినవరుని కిమ్మని ముదలవెట్టి యీకన్యలను కుబేరుని కప్పగించెను. కుబేరుఁడు తనతమ్మునికి నాభర్తకు ఆవరకారణముతోనే వీరి నిచ్చెను. అట్లే నాభర్తయు నాకిచ్చెను. నేను దేవావతారుని శ్రీ విక్రమాదిత్యుని వీరికి తగినవరునిగా నిశ్చయించుకొంటిని. ఈకన్యలవృత్తాంత మిది. ఇఁక నీలేడి

కథను వినుము. ఇంద్రునికి జయంతుఁ డని ప్రియపుత్త్రుఁ డు న్నాఁడు. ఒకనాఁ డాతఁడు పసిబాలుఁడు సురాంగనలతో ఆక సమున సంచరించుచు క్రింద భూలోకమున రాజకుమారులు లేడిపిల్లలతో ఆడుకొనుచుండఁ గాంచెను. అంత నాతఁడు బాలభావంబునం జేసి మకరుఁదనంబున స్వర్గమున కేఁగి తండ్రి ముందర ఆటలేడిపిల్లకై యేడ్వసాగెను. అంతట నాతనికొఱకు ఇంద్రుఁడు విశ్వకర్మచే హేమరత్నమయమును మృగమును చేయించి అమృతము సల్లి ప్రాణము గలిగించెను. దానితో నాడుకొనుచు జయంతుఁడు సంతోషించియుండెను. ఆహరిణ పోతము స్వర్గమున సంచరించుచుండెను. కాలక్రమమున రావ ణపుత్త్రుఁడు ఇంద్రజిత్తు సార్థకనాముఁడు ఆమృగమును దివి నుండి హరించి తనలంకాపురికిం గొనిపోయెను. అనంతరము సీతాహరణక్రోధంబున రామలక్ష్మణులు రావణేంద్రజిత్తులను కూల్పఁగా, లంకారాజ్యమునకు పట్టాభిషేకమొందిన విభీషణుని యింట నాహేమరత్నమృగము ఉండెను. ఒకప్పుడు పండువు నందు విభీషణుఁడు పతిబాంధవ్యంబున నేను చూడఁబోఁగా నామృగమును సమ్మానపూర్వకముగా నా కొసంగెను. ఇట్లు ఈదివ్య మృగశిశువు ఇపుడు నాయింట నున్నది. నేను నీ ప్రభువునకే దీనిని కానిక యిడెదను.'' ఇట్లని యక్షి పలుకుచుం డఁగా సూర్యాస్తమయ మాయెను. అంతట ఆమె యేర్పఱచిన

యింట సంధ్యావిధ్యనంతరము సింహళ రాజుదూత యీతండును నేనును ఇరువురము శయనించితిమి.

సూర్యోదయసమయమున మేము మేలుకొని చూచుకొనునప్పటికి, మహారాజ, నీసామంతుఁడు విక్రమశక్తి నడపుచున్న యూరుదండుకడ నుంటిమి, ఆశ్చర్యపడితిమి. ఆతఁడు మమ్ముం జూచుచునే సమ్మానించి కుశల మడిగి, సింహళేశ్వరుని సందేశము నడుగఁ దలంచుచుండఁగా, అంతలో యక్షిణి వర్ణించినయాదివ్యకన్య లిరువురును ఆదివ్యమృగంబుతో యక్షసేనాపరివృతలై వచ్చిరి. వారిం గని దుష్టభూతాదికములో యని శంకించి సంశయంబున విక్రమశక్తి ఇదే మని నన్నడిగెను. అంత నేను విక్రమశక్తితో సింహళరాజుకార్యంబును యక్షిణీకన్యాయుగళమృగవృత్తాంతంబును చెప్పినవాఁడ నై యక్షిణి హెచ్చరించినవిధంబున శత్రువులెల్ల నైకమత్యంబున మహారాజునకు అహిత మొనర్పనున్న వృత్తాంతమును వచించితిని. అంత నాతఁడు మమ్మును ఆదివ్యకన్యలను సమ్మానించి సంతసంబున తనసేననెల్ల యుద్ధమునకు సన్నద్ధముగాఁ జేసికొనెను. ఆక్షణంబుననే, మహారాజ, సైన్యవాద్యమహాధ్వని వినఁబడెను, పైక్షణంబుననే మ్లేచ్ఛసంయుతము విరోధిరాజుల మహాసైన్యము కనఁబడెను. మనసైన్యంబును శత్రుసైన్యంబును ఒకటి నొకటి గాంచి క్రోధావేశంబున నెదురుపఱతెంచి పోరం దొడంగెను. అంతట యక్షి పంపినయక్షులును వారి

మిత్త్రిలగుయక్షులును మనసైనికుల నావేశించి యందఱును శత్రుబలమును నాశముచేసిరి. సైన్యరేణుగణాకీర్ణంబును ఖడ్గధారానిరంతరంబును సశూరగర్జితంబునై సమరదుర్దినము ఘోరముగా నేచుచుండెను. వేగి యెగురుచు క్రిందఁబడుచు నున్నతలకాయలచేత జయశ్రీ బాతియాట యాడుచున్నట్లొప్పారెను. క్షణములో భగ్నసైనికులయి హతశేషు లయిన రాజులెల్ల నీసామంతునిశిబిరమున నాతని నమస్కరించి శరణుఁ జొచ్చిరి. ఇవ్విధమున, సార్వభౌమా, నీవు ద్వీపములతోఁగూడ నాలుగుదిక్కులను గెలిచి మ్లేచ్ఛులను కూల్పఁగా, తనభర్తతోఁ గూడ యక్షిణి మాకన్నుల కగపడి విక్రమశక్తితోను నాతోను ఇట్లు పల్కినది. "నేను మీదొరకు చేసిన యీసేవామాత్రమును ఆయనకు మీరు నివేదింపవలయును, పైగా నామాటగా ఆమహారాజుతో 'దేవనిర్మితల నీకన్యలను నీవు వివాహమాడవలయును, వీరిని ప్రభువు దయాపూర్వకముగా నేలవలయును, ఈలేడిపిల్లను ప్రభువు పాలింపవలయును.' అని మీరు విన్నవింపవలయును." ఇట్లు చెప్పి యక్షాంగన ఇదిగో నాకానిక యని రత్నరాశి నిచ్చి భర్తతోను అనుచరులతోను నంతర్ధాన మాయెను. మఱునాఁడు గొప్పపరివారముతోను మహావిభవముతోను సింహళరాజుకూఁతురు మదనలేఖ వచ్చి కలిసికొనెను. ఆమెను విక్రమశక్తి యెదురుపోయి నమస్కరించి మహాహర్షముతో స్కంధావారంబునం బ్రవేశ

పెట్టెను. రెండవనాఁడు విక్రమశక్తి మదనలేఖను ఆదివ్యకన్యలను త్రిజగన్నేత్రకౌతుకం బయిన యాహేమరత్నమృగమునుం దోడ్కొని యేలినవారి పాదములం గన రాజులతోఁ గూడ తరలెను. దేవా, ఆతఁడు సమీపముననే వచ్చియున్నాఁడు. వృత్తాంతము ఏలినవారికిఁ దెలుపుటకుఁగాను ముందుగా మమ్ముం బంపినాఁడు, కావున, ఓమహారాజ, సింహళేంద్రునిమీఁదను ఆయక్షిణిమీఁదనుగల యాదరంబునం జేసి, ఆకన్యలను ఆలేడిని, రాజులను ఏలినవారు ఎదురుకోలు గావించుట యుచితము.

ఇట్లు అనంగదేవుఁడు పలుకఁగా విక్రమాదిత్యమహారాజు యక్షిణి తనకు చేసిన యుపకారముముందఱ తాను పూర్వము యక్షిణికి చేసినయుపకారమును దుస్సాధ్యమునే తృణప్రాయముగానేని సరకుగొనఁడాయెను. మహానుభావులు తాముసేసిన యుపకృతి యెంతగొప్పదైనను స్వల్పముగానే తలంతురు. ఈశుభవార్తకు సంతసించి విక్రమాదిత్యమహారాజు వెండియు నాయనంగదేవుని సింహళరాజదూతను హస్త్యశ్వగ్రామరత్నములతో నిండించెను. ఆదినము గడపి మఱునాఁడు ఉజ్జయినినుండి సైన్యగజాశ్వవాహనసమేతముగా మహారాజు సింహళరాజతనూజకును ఆబ్రహ్మనిర్మితకన్యలకును ఎదురుసనం దరలెను. జయవర్ధనునికి మంచియేనుఁగు అంజనగిరియు, రణభటునికి మదపుటేనుఁగు కాలమేఘంబును, సింహపరాక్రము

నికి ఏనుగు సంగ్రామసిద్ధియు, వీరునికి విక్రమనిధికి కుంజరము రిపురాక్షసమును, జయకేతునికి ఏనుఁగు పవనజవంబును, వల్లభశక్తికి సముద్రకల్లోలంబును, బాహుసుబాహువులకు గుఱ్ఱములు శరవేగగరుడవేగములును, కీర్తివర్మకు కొంకణదేశముది గోడిగ కువలయమాలయు, సమరసింహునికి మేలిగోడిగ తెల్లనిది గంగాలహరియు, అని విక్రమాదిత్యునితోఁగూడఁ దరలు రాజులకై ఏనుఁగులను గుఱ్ఱములను విభజించు దండాధికారుల వాక్యాలు మ్రోఁగుచుండినవి. ఆమహారాజు సకలద్వీపాధినాథుఁడు పయనము నడచుచుండఁగా, భూమియెల్ల సైన్యమయిగాను, దిక్కులెల్ల సేనాకలకలయుగాను, మిన్నెల్ల నటించుచున్న రాణువదుమారముగాను, సంభాషణలెల్ల తదీయాద్భుతప్రభావ మహిమ కథన మయముగాను ఒప్పారెను.

3-వ తరంగము.

అనంతరము విక్రమాదిత్యుఁడు తనసేనానాయకుఁడావిక్రమశక్తి నడపుచున్న యాజయసైన్యమును సమీపించెను. అంతట విక్రమశక్తి రాజసమూహముతోఁగూడ ఔత్సుక్యంబున ఎదురువచ్చి నమస్కరింపఁగా వారితోఁగూడ మహారాజు తనదండునం బ్రవేశించెను. అట ఓలగంబున ప్రతీహారుఁడు వరుసఁగా 'మహాప్రభూ, ఇతఁడు గౌడుఁడు శక్తికుమారుఁడు,

ఇతఁడు కర్ణాటుఁడు జయధ్వజుఁడు, ఇతఁడు లాటుఁడు విజయ వర్మ, ఇతఁడు కాశ్మీరుఁడు సునందనుఁడు, ఇతఁడు సింధురాజు గోపాలుఁడు, ఇతఁడు భిల్లుఁడు వింధ్యబలుఁడు, ఇతఁడు పారసీకుఁడు నిర్మూకుఁడు, మీకు నమస్కరించుచున్నారు.' అని నివేదింపఁగా ఆయాయిరాజులను సామంతులను సైనికులనుం గూడ విక్రమాదిత్యుఁడు సమ్మానించెను. అట్లే విక్రమశక్తిని సింహళేశ్వరకన్యను ఆదివ్యకన్యలను ఆదివ్యహారిణమును యథార్హముగా మహాప్రభువు సమ్మానించెను. అనంతరము ఆదండంతయుం గూడ రా విక్రమాదిత్యుఁడు కృతార్థుఁడు తనరాజధాని కుజ్జయినికిం బోయి చేరెను. అచట రాజులనెల్ల సమ్మానించి తమతమదేశంబులకు పంపివేసెను.

ఇట్లుండ లోకానందనము వసంతసమయోత్సవము వచ్చెను. ఆసమయంబున తీవియలు పూఁదోడవులంతో కైసేసికొనుచున్నట్లుండెను, తేఁటిబోటులు ఝుంకారములచే సంగీతము సేయునట్లుండెను, అడవివరుసలు గాలిం గవుంగిలించినవై నృత్యము సల్పుచున్నట్లుండెను, కోకిలలు కలనాదంబుల మంగళములు పాడుచున్నట్లుండెను. అట్టియాపేరుటామనిలో విక్రమాదిత్యుఁడు శుభదినంబున ఆసింహళేంద్రకన్యను ఆదివ్యకన్యాయుగళమును వివాహమాయెను. సింహళేశకన్యకు ఆమెయన్న సింహవర్మ ఆమెతోఁ గూడ వచ్చి వివాహవేదికయందు గొప్పరత్నరాశి నొసంగెను. ఆసమయంబున యక్షిణి మదన

మంజరియు వచ్చి ఆదిన్యకన్య లిరువురకు లెక్కలేనిరత్నరాసు లిచ్చెను. 'ప్రభూ, నీవు చేసినమహోపకారవుఋణము తీర్చుకొనుటకు నేను సమర్థురాలనా! మఱి నాభక్తిని చూపుటకు కొంచెమును ఏమియుం గానిదాసిని చేసితిని. ఈకన్యలందును ఈహారిణమందును ప్రభువు దయయుంపవలయును.' అని యిట్లు పలికి మదనమంజరి రాజుచే సత్కృతులు వడసి యంతర్ధానమాయెను. ఇవ్విధమ్మున ఆభార్యలను సద్వీపను భూమినిం బడసి విక్రమాదిత్యుఁడు నిష్కంటకముగా రాజ్యమేలుచుండెను. వసంతంబున నుద్యానభూములయందును, వేసవిని సరోవరజలంబులందును కేళాకూళులయందును, వర్షాకాలంబున మృదంగనాదమనోహరంబు లగు నంతిపురంబులయందును, శరత్సమయంబున చంద్రోదయాపానరమ్యంబు లయినహర్మ్యతలంబులయందును, హేమంతంబున రాణివాసంబులతో మేలిపాన్పులు వెలుఁగ కాలాగురుపరిమళంబులు గదంబించుచున్నపడకటిండ్లయందును విక్రమాదిత్యమహారాజు విహారించుచుండెను.

ఇట్లుండ యారాజునకు నగరస్వామి యనుపేరిచిత్రకరుఁ డొకఁడు విశ్వకర్మను మీఱినవాఁడు నూఱుగ్రామములసంబళము వాఁడు రెండేసిదినముల కొకప్రతిమను వేఱువేఱురూపభంగుల వ్రాసి తెచ్చికానిక యిచ్చుచుండెను. ఒకప్పుడు వాఁడు ఉత్సవవశంబున ప్రతిమను వ్రాయమఱచి కానికదినము వచ్చి

నంతట జ్ఞప్తిమై 'అయ్యో, నేఁడు ప్రభువునకు ఏమియుపాయన మిత్తును!' అని దిగులుపడసాగెను. అంతలో దూరాగతుఁడొకబాటసారి ఆకస్మికముగా వచ్చి యీతనిచేత నొకచందుగ నుంచి వెంటనే యెటకో పోయెను. చిత్రకరుఁడు కూతూహలంబున దానిం దెఱచినంతట అందు పటమందు చిత్రించినకన్యామణి యొకటి యుండెను. అంతట అద్భుతరూప నాప్రతిమను గాంచి యాతఁడు దిగులుతీఱి పైగా ఆదినము తనకు అంతమంచి ప్రతిమ దొరకినందులకు పట్టరానిహర్ష మొందినవాఁడై దానిం గొనిపోయి ప్రభువునకుం గానిక యిడెను. రాజు దానిం గన్నమాత్రాన ఆశ్చర్యమగ్నుఁడై చిత్రకరునితోఁ 'ఓయి, ఇది నీవ్రాఁత గాదు, ఇది విశ్వకర్మ వ్రాఁత, ఇట్టి యీరూపము వ్రాయ మనుష్యుని కెట్టు లలవి యగును!' అనియెను. ఆమాట విని చిత్రకరుఁడు వాస్తవవృత్తాంతమును రాజునకు నివేదించెను. అదిమొదలు రాజు అన్యమును కనక సర్వదా ఆప్రతిమనే కాంచుచుండెను. రాత్రి కలలో ఆరూపమే గలకన్య నొకతెను ద్వీపాంతరమునం గనియెను. ఉత్కంఠితుఁ డాతఁడు ఉత్కంఠిత యగు నామెతో సంగమము పొందనుండి వేకువను గస్తివాని కేకచే మేలుకొనెను. అట్లు ఆవరకన్యతోడిసమాగము సుఖము భగ్నము కాఁగా రాజు కోపంబున ఆగస్తివానిని పట్టణమునుండి తఱిమివైచెను. 'బాటసారి యేమి! అందుకన్నియ చిత్తరు వేమి! సజీవను ఆకన్నియను కలలోఁ గాంచుట యేమి!

కాన ఆకన్య వాస్తవముగా కల దని ఈదైవఘటన తెలుపు చున్నది. కాని, ఆద్వీప మేదో నే నెఱుంగను, ఆసుందరి నెట్లు పొందుదును!' అని తలపోయుచు నారాజు ఎల్లవిషయంబులం దును అరతి పైడమినవాఁడై పరివారము దిగులుపడునట్లుగా మదనజ్వరముచే వేఁగసాగెను. అతనిని కాఁకలకుం గారణ మును ప్రతీహారుఁడు భద్రాయుధుఁడు ఏకాంతమున నడిగెను. మహీపాలుఁడు ఇట్లు ఉత్తర మొసంగెను.—

వినుము చెలికాఁడా, నాకు చిత్రకరుఁడు నగరస్వామి ఆకన్యప్రతిమ నిచ్చిన వృత్తాంతమును నీ వెఱుంగుదువుగదా. ఆచిత్రకన్యను ధ్యానించుచు నేను నిద్రించి కలలో సముద్ర మును దాఁటి అతిసుందరము నొకనగరముం జొచ్చితిని. అందు పలువురు కన్యలు ఆయుధహస్త లుండిరి. వారు నన్ను ప్రమోలం గన్న మాత్రాన కొట్టుకొట్టుఁ డని బిగ్గరగా కోలాహలము చేసిరి. అంతట నొక్కముసలితో నొకతాపసి వచ్చి నన్ను తన యింటిలోనికిం గొనిపోయి సంక్షేపముగా నిట్లు లనియె. 'పుత్రా, ఇదె రాజపుత్త్రి మలయవతి పురుషద్వేషిణి యిచ్చవచ్చినట్లు తిరుగుచు ఇటకు వచ్చియున్నది. కంటి కగపడినమాత్రాన పురు షునెల్ల నామె యీకన్నియలచే చంపించును. నిన్నుం గాచు టకై నే నిటం బ్రవేశపెట్టితిని.' ఇట్లు పలికి ఆతాపసి తత్క్షణమే నాకు స్త్రీవేషము వైచెను. కన్యకలను పరిమార్చుట తగవుగా దని నేనును ఆవేషమున కంగీకరించితిని. అంతలో నారాజకన్య

కన్యకాపరివృతయై యటకే వచ్చినది. ఆసుందరి చిత్తరువున నేఁ గాంచిన యావరకన్యయే, అందులకు నే నాశ్చర్యపడి 'ఆహా! నేను కృతార్థుఁడను, చిత్తరువున నీప్రాణేశ్వరిం గాంచి యిట్లు వెండియు సాక్షాత్తుగాఁ గనుచున్నాను!' అని తలపోయుచుంటిని. ఆరాజపుత్త్రి కన్యకాసమేత ఆతాపసితో 'ఇట నిపు డెవ్వఁడో పురుషుఁడు ప్రవేశింపఁగా మేము కంటిమి?' అని పల్కెను. 'పురుషుఁ డెక్కడ ? నాచెల్లెలికూఁతు రిదే యిపుడే నన్నుఁ జూడ వచ్చినది.' అని తాపసి నన్నుం గానిపించెను. అంత నారాజకన్య నన్ను స్త్రీరూపునైనను గాంచి పురుషద్వేషము మఱచి మదనపరవశయై గగుర్కొని యేమో ఆలోచించుచున్నదియుంబోలె నిశ్చలయై లబ్ధావకాశుఁడైన మదనునిచేత ఒక్కట నెల్లయమ్ములతోను కీలితయుంబోలె చూపట్టెను. క్షణములో తెలివి తెచ్చుకొని రాజకన్య తాపసితో 'అవ్వా, అక్కైన నీకు చుట్టమైనది నాకుమాత్రము చుట్టము గదా ? ఈమెను మాయింటికిం గొనిపోయి, సత్కరించి పంపెదను.' అని పలికి నన్ను చేయిపట్టుకొని తనమందిరమునకుం దోడ్కొనిపోయెను. నేను ఆకన్నియచిత్తము వడసి వల్లె యని కూడఁబోయితిని. ముదితాపసియు విదగ్ధురాలు నాపోక కంగీకరించెను. అట రాజకన్య నన్నుం గూడ నుంచుకొని కన్యకలతో నన్యోన్యవివాహాదివినోదంబులం గ్రీడింపసాగెను. రాకొమరిత నన్ను క్షణమేనియు తనకడనుండి విడువదాయెను, నామీఁద నే

సదా కన్నులు గ్రుచ్చినట్లైనను, నేను లేనిది ఏదియు ఆసుందరికి రుచింపదాయెను, అంత నాకన్యలు రాజకన్యను పెండ్లికొమరితం జేసి నన్ను పెండ్లికుమారునిం జేసి మాకు క్రీడార్థము వివాహము గావించిరి; వివాహానంతరము రాత్రి మమ్ము పడుకగదిలోఁ బ్రవేశపెట్టిరి. అంత నట రాజకన్య నిర్భయముగా నన్ను మెడం గవుంగిలించెను. ఆసమయమున నేను నన్నుం బ్రకటించికొని రాసుతం గవుంగిలించితిని. తనకోరిక నెఱవేఱినందులకు సంతుష్టయై రాకొమరిత నన్నుం గని క్షణము లజ్జావనతవదనయై యుండెను. ఆమోహనాంగిని నాన యెడలించి నేను కామక్రీడకుం దార్చునసమయంబున నిట గస్తివాఁడు పాపాత్ముఁడు అఱచి నాకలకు భంగ మొనర్చెను. కావున భద్రాయుధుఁడా చిత్తరువులోను కలలోను కన్నయామలయువతి లేక యిపుడు నేను జీవితము నొల్లను.—

ఇట్లు రాజు పలుకఁగా ప్రతీహారుఁడు భద్రాయుధుఁడు ఆకల సత్యమైనదిగదా యని యెఱింగి యాతని నోదార్చు నిట్టు లనియె.—'దేవా, సకలము నీకు స్మృతియందుం గలదేని ఆనగరమునెల్ల పటములో వ్రాసి యిమ్ము. అటుపయి నే నుపాయ మారసెదను.' అని హెచ్చరించెను. అంతట రాజు క్షణములో ఆనగరమును ఆవృత్తాంతమును సర్వమును పటమున వ్రాసి యిచ్చెను. ఆచిత్తరువుం గొనిపోయి ప్రతీహారుఁడు అపుడే క్రొత్తగా నొకమఠము కట్టించి అందు దాని వ్రేలఁ

గట్టించెను. ఆమరంబున సత్త్రమున దూరదేశమునుండి వచ్చిన వందుల కెల్ల షడ్రసాహారంబును దోవతులజోడును బాగా రంబును ఒసంగునట్లు కట్టడ చేసెను. ‘ఈచిత్రరువులోని పట్టణము నెఱిఁగినవాఁడు ఎవఁడేని వచ్చినచో వానిని నాకుం దెలుపుఁడు.’ అని సత్త్రాధికృతుల కాజ్ఞచేసెను.

ఈలోపల మల్లెలనెత్తావిబుగులుకొనుమారుతంబును, నీడల సేదదేఱుబాటసారులును, ప్రాచినపాటలంబులును, గలిగిన వేసవికాననమునకు లంబుదశ్యామము గంభీరగర్జితము కేతకోద్దామదశనంబు వర్షాకాలమత్తగజము ఏతెంచెను. ఆసమయంబున విక్రమాదిత్యమహీనాథుని విరహదావానలము ఆతూరుపుగాలికింబోలె వృద్ధినొందెను. అంత నాతనియూడిగంపువారాంగనలలో ‘ఓసి, హారలతా, మంచు చల్లవే, చిత్రాంగీ, ఒడల చందనం బలందవే, పత్త్రిలేఖా, తామరాకు సెజ్జను చలువగొలుపవే.’ అని వాక్కులు వినవాయెను. కొంతవడికి మెఱుపులచే విషమం బయిన యామొగిలుకారు శమిల్లెను గాని విరహజ్వాలంతోడి ఱేనిమదనజ్వరముమాత్రము శమిల్లదాయెను. ‘పాంథులారా, దారి పట్టుఁడు, దయితలు దయితులకు వార్తలు పంపుదురుగాక, వారికిని సమాగమము లగునుగాక.’ అని కలహంసరుతమిషంబున నాజ్ఞాపించుచు విరిసిన తమ్మినెమ్మోముది తెల్లుఁబువ్వునవ్వుది శరత్తు వచ్చెను. ఆసమయంబున దూరదేశమునుండి వచ్చిన యొకనంది ప్రతీహారకృత

మైన యామఠమునకు తత్ఖ్యాతి విని భోజనమునకు వచ్చెను. అతని పేరు శంబరసిద్ధి. ఆతఁడు మఠములో భుజించి దోవతుల జోడు పుచ్చుకొని గోడయందు ఆచిత్రపటమును గాంచి అందలి యానగరముం బరికించి యాశ్చర్యపడి 'అయ్యా, ఈపురమును ఎవరు వ్రాసినారు! దీనిని కన్నవాఁడను నే నొకఁడను, దీని నెవఁడు వ్రాసినాఁడో ఆతఁడు రెండవవాఁడు, మఱి మూఁడవ వాఁడు దీనిం గని యెఱుంగఁడు?' అని యడిగెను. ఆమాటను గొనిపోయి మఠజనులు భద్రాయుధునికి నివేదించిరి. అంత నాతఁడు స్వయముగా వచ్చి యావందిని రాజుకడకుం గొనిపో యెను. 'నీవు వాస్తవముగా ఆనగరమును కంటివా?' అని రా జడుగఁగా శంబరసిద్ధి "దేవా, చూచినాఁడను నేను భూమిం ద్రిమ్మ రుచు మలయపుర మను పేరి యామహానగరమును సముద్రము నకు అవతల దీవి నడుమ. ఆనగరమున మలయసింహుఁ డని రాజు ఏలుచున్నాఁడు. ఆయనకు సాటిలేని సౌందర్యవతి మలయవతి యని కూఁతు రున్నది. ఆమె పురుషద్వేషిణిగా నుండి ఒకప్పుడు కలలో విహారార్థము వెలువడినదై యొకానొకమహాపురుషుం గాంచెను. ఆతనిం గన్నమాత్రాన భయముగొన్నదియుఁబోలె ఆ పురుషద్వేషదురాగ్రహము ఆమె మనస్సునుండి యెటకో పలాయనమాయెను. అంత నాతనిని కలలోనే తనయింటికిం గొనిపోయి వివాహమాడి యామె తనపడుకటింట నతనితోఁ బ్రవేశించినది. అట నాతనితో నామె మదనక్రీడోత్సవము

పొందనున్నంత పసుకటింట నున్న దాసి వేకువను ఆమెను మేలు కొలిపెను. అంత నామె కోపంబున ఆదాసిని వెడల నడిచి, కలలో తాఁ గాంచిన యాప్రియతముని తలంచుకొనుచు విరహాగ్ని చేఁ గ్రాఁగుచు మదనుని బారి కగ్గమై ఉపాయ మేమియుఁ గానక లేచిలేచి మరల సెజ్జయందే అడంగుచుండెను. మూఁగ వలె, గాలి సోఁకినదానివలె, చీఁకటిలో భ్రమం జెందినదాని వలె నుండెను. అడిగినజనమునకు ఏమియు బదులు పల్కదాయెను. అంత నావృత్తాంత మెఱింగి తల్లియుం దండ్రియు కడు నిర్బంధంబుగ నడుగఁగా ఆ ప్రసఖిచే వారికి తన స్వప్న వృత్తాంతము నామె చెప్పించెను. అంతట తండ్రి యోదార్పగాఁ నాకన్య 'ఆఱుమాసములలోఁ గనుక నాతనిం బొందనేని నేను చిచ్చుం జొచ్చెద.' అని ప్రతిజ్ఞ చేసినది. ఇప్పటికి అయిదు నెలలు గడచినవి, ఇఁక నామెకు ఏమి కాఁగలదో ఎవ రెఱుఁగుదురు? ఇది యాపురమున నే నెఱింగిన వృత్తాంతము." అని యుత్తరము చెప్పెను. ఇట్లు శంబరసిద్ధి తార్కాణగా చెప్పఁగా రాజు నిక్క మెఱింగి సంతోషించెను. భద్రాయుధుం డిట్లనియె. 'దేవా, కార్యము నెఱవేఱినది. ఆదేశము దానిరాజుతోఁ గూడ నీవశములోనిది. కావున ఆఱవమాసము ముగియక ముందే అచటికి పోవలసినది.'

ఇట్లు ప్రతీహారుఁడు పలుకఁగా శంబరసిద్ధిని మహాధనములతో సత్కరించి విషయము దెలిపి ముందుంచుకొని విక్ర

మాదిత్య మహారాజు తన సంతాపమును సూర్యకిరణముల యం దును, పాండిమను మేఘములందును, కార్శ్యమును ఏటి నీళ్లయందును, విసర్జించెనో యన నైక్షణము నిరాతంకుం డై, ప్రాణవల్లభంగూర్చి అలంతిదంతుతోఁ దరలెను. సముద్ర మును దాఁటి యానగరముం జేరఁగానే ఆయన కోలాహ లాకుల మయిన మహాజనసంఘమును ఎదుటం గని కత మడిగి 'ఇదె రాజపుత్రి మలయవతి పాణిగ్రాసికానవధి నిండిపోఁగా దయితుఁడు రామింజేసి అగ్నిప్రవేశము సేయుచున్నది.' అని యుత్తరము విని, అతివేగంబున ఆసాద యున్నతావునకుం జని యెను. అతనిం గాంచి యట జనసంఘము దారి తొలఁగఁగా నట రాజకన్యక నేత్రముల కకాలామృతవర్షంబు నా మహా రాజుం గాంచెను. అంత నామె 'ఇతఁడె కలలో నన్ను పెండ్లి యాడిన ప్రాణేశ్వరుఁడు వచ్చినాఁడు, ఇటనే ఈక్షణమే మా నాయనతోఁ జెప్పుఁడు.' అని సకులను ఆజ్ఞాపించెను. వారునుం బోయి వెంటనే ఆవృత్తాంత మామెతండ్రి కెఱింగింపఁగా ఆ రాజు వెతదీఱి పట్టరానిహర్షంబున వినయంబున విక్రమా దిత్యునికడ కేతెంచెను. ఆసమయంబునందు శంబరసిద్ధి యను సర్వజ్ఞుఁడు బాహువెత్తి బిగ్గరగా నిట్లు పఠించెను:—'నిజతేజ స్సాధితభూతగణుఁడా, మ్లేచ్ఛారణ్యదావాగ్నీ జయ. సప్తసాగర సీమమహీమానినీనాథా, దేవా, జయ. విజితసకలరాజ వినత

శిరోధారితశాసనా, విక్రమవారినిధీ, విషమశీల మహీపతీ, విక్రమాదిత్యుఁడా, జయ.' ఇట్లని వంది పఠింపఁగా మలయసింహమహీపతి, ఆవచ్చిన యల్లుని విక్రమాదిత్యునిఁగా నెఱింగి యాతని పాదములం బట్టికొని అతిథిసత్కారములు గావించి తన మందిరమునకు మృత్యుముక్త యయిన కూఁతురు మలయవతింతోఁ గూడం దోడ్కొనిపోయెను. అట నారాజు తాను కృతార్థుఁ డని సంతసించి విక్రమాదిత్యమహారాజునకు ఆకన్యను యథావిధిగా నిచ్చి వివాహముచేసెను. విక్రమాదిత్యమహారాజు, చిత్తరువున నెట్లో కలలోను అట్లే, కలలో నెట్లో తన యొడిలో అట్లే సాక్షాత్తుగా నున్నయాప్రియం గాంచి, ఆయద్భుతము ఉమాపతిప్రసాదంపుఁ గల్పవృక్షంపుఫల మని తలంచెను. అనంతరము రూపుదాల్చిన నిర్వృతింబోని యా మలయవతిం దోడ్కొని సుదీర్ఘ విరహంబుంబోలె సోత్కలికం బయిన వారినిధిని దాఁటి దారి పొడవునను నానోపాయనహస్తు లగురాజుల మ్రొక్కు లందుచు విక్రమాదిత్యమహారాజు తననగరికి ఉజ్జయినికిం బోయెను. చిత్తరువునం గన్నదానిని తనయిచ్చ వచ్చినట్లు నిజముచేసిన యారాజుప్రభావమునకు అచట రాజధానియందు ఆశ్చర్యపడని వా రెవరు, సంతసింపనివా రెవరు, మహోత్సవము చేయనివా రెవరు !

4—వ తరంగము.

అనంతరము విక్రమాదిత్యునిరాణులలో నొకతె కళింగసేన యను నామె సవతులతో నొకప్పుడు మాటలవరుసను ఇట్లు వచించెను.—ఇతఁడు నారూపుగల ప్రతిమను చూచి మదనపరతంత్రుండై బలాత్కారంబునం బట్టి తెచ్చి నన్ను వివాహమాడలేదా ! దీనివిషయ మయిన కథను దేవసేనుఁడను కార్పటికుఁడు నాతో వక్కాణించినాఁడు, మీకు చెప్పెదను వినుండు. నన్ను అవిధిగా రాజు వివాహమాడె నేమి యని దుఃఖితురాలనై యున్న నన్ను ఆకార్పటికుఁడు ఓదార్చి 'దేవీ, వందురకుము, నిన్ను మహారాజు అతిశ్రద్ధతో మహాసంరంభంబున వివాహమాడెను. ఆకథను ఆమూలముగా వినుము.' అని యిట్లు చెప్పెను.— నేను కార్పటికుఁడనుగా నీసామిని కొలుచుచు ఒకప్పుడు అడవిలో దవ్వునందు కోఱలు నిండిననోరు గలిగి చీఁకటిప్రోఁకువలె నల్లనైన యొకగొప్ప వరాహమును రూపుదాల్చి చంద్రకళలను భక్షించుచున్న కృష్ణపక్షమో యన నొప్పుదానిని గాంచి వచ్చి, దేవీ, మహారాజున కెఱింగించితిని. అంతట రాజు కుతూహలంబున వేఁటకుఁ దరలెను. మృగములకానకుం బోయి పులులను లేళ్లను క్షయ మొందించుచు మహారాజు నేఁ దెల్పిన వరాహమును దవ్వులం గాంచెను. కని యచ్చెరువొంది, యేదో కారణసూకరము గాని, సామాన్య సూకరము గాదని తలంచి, ఉచ్చైఃశ్రే

వము పిల్లను రత్నాకర మనుపేరిగుఱ్ఱము నెక్కెను. నడి పగ లింట ప్రతిదినము సూర్యుఁడు ఒకముహూర్తము మింట నిలిచి యుండును. ఆసమయమున అనూరుఁడు సూర్యాశ్వములను స్నాన పానములకై వదలును. ఒకప్పుడు ఉచ్చైఃశ్రవమును వదలఁగా, సూర్యరథమునుండి అది వచ్చి అడవిలో తిరుగుచున్న విక్రమాదిత్యునిగోడిగం గాంచి దానిం గూడి యీరత్నాకరా శ్వమును పుట్టించినది. ఆవాతాశ్వము నెక్కి ఱేఁడు వరాహ మును వేగము మెయి నతిదూరప్రదేశమునకుం దఱుముకొని పోయెను. అట నాసూకరము రాజుకంటికి కగపడక యెటకో పోయెను. ఉచ్చైఃశ్రవముకొడుకయిన యాగుఱ్ఱము వేగమున కంటెను ఆపంది వేగము ఎక్కువ యాయెను. దానిం గనిపట్ట నేరక రాజు తన పరివారము ఎక్కడనో వెనుకఁ జిక్కఁగా, వెంటవచ్చుచున్న నన్నుం గాంచి 'మనము ఎంతదూరము వచ్చితిమో ఎఱుఁగుదువా?' అని యడిగెను. ఆమాటకు దేవ్, నేను 'మహారాజా, మనము మున్నూఱు ఆమడలు వచ్చినా రము.' అని బదులు పల్కితిని. 'అట్లయిన నీవు కాలినడ నెట్లు వచ్చితివి?' అని ప్రభువు అచ్చెరువడి యడిగెను. నేనిట్లుత్తరము చెప్పితిని. 'దేవా, నాకడ పాదలేప మున్నది. ఆవృత్తాంతమును చెప్పెదను వినుము. పూర్వము భార్యావియోగముచేత నేను తీర్థయాత్రకై తరలి దారిలో సాయంకాలమున ఉద్యాన సహితము నొకదేవళమును చేరితిని. అచట ఆరాత్రి గడుపఁ

గోరి లోనఁ జొరఁగా అం దొక స్త్రీ యుండి నా కాతిథ్య మొసంగెను. రాత్రి యామె ఒకపెదవి మింటను రెండవ పెదవి నేలనుగా నోరు దెఱచి ఇట్టినోటిని నీవెందేని కంటివా యని నన్నడిగెను. అంత నేను కత్తి దూసి బొమలుముడిచి కొంకు లేక 'నీ వెందేని యిట్టిపురుషునిం గంటివా?' అని యడిగితిని. అంత నామె సౌమ్యరూపము దాల్చి నాతో 'ఓయి, నేను చండి యనుపేరి యక్షిని, నీధైర్యమునకు మెచ్చితిని. కావున నిపుడు చెప్పుము నీకేమిప్రియ మొనర్తును?' అని పలికెను. అందులకు నేను 'వాస్తవముగా నీవు నాయందు సంతుష్టి వహించితివేని, ఏయుపాయమున నేను సకలతీర్థములను క్లేశము లేకుండ సేవింతునో ఆయుపాయము కాపింపుము.' అని యక్షిని అడిగితిని. అంతట నాయక్షి నాకు పాదలేప మొసంగినది. దాన నేను నఖిల తీర్థములను సేవించితిని, ఇపుడు నీవెంట వచ్చితిని; దాని ప్రభావంబుననే నేను ప్రతిదినము ఈ కానన ప్రదేశమునకు వచ్చి పండ్లయోగిరము భుజించి వెండియు నుజ్జయినికి వచ్చి నిన్నుం గొలుచుచుందును.' ఇట్లని, దేవీ, నేను ప్రభువునకు విన్నవించితిని. ఆతఁడు ప్రసన్నదృష్టులచేత నన్నాతఁడు యోగ్యతగల యనుచరునిఁగాఁ దలఁచిన ట్లగపడినది. నేను వెండియు ప్రభువుతో 'దేవా ఏలినవారు భుజింతురేని మంచిరుచిగల పండ్లం దెచ్చెద.' అని విన్నవించితిని. ప్రభు విట్లనియె. 'నేను భుజింపను, నా కిప్పుడు అక్కఱ లేదు. నీవు

బడలియున్నాఁడవు, కాన నీవు ఏమేని భుజింపుము.’ అంత నే నట నొకదోసకాయను బడసి భక్షించితిని, భక్షించినమాత్రాన నజగరమ నయితిని. దేవీ, అట్లాకస్మికంబుగా నజగరమ నయిన నన్నుం గాంచి విషమశీలమహారాజు విషాదాశ్చర్యముల పాలయి, ఒంటరియై, భూతకేతు నామధేయుని బేతాళుని తలంచుకొనెను; ము న్నాతనిని మహారాజు తాఁ గంటం జూచినమాత్రాన నేత్రరోగమును కుదిర్చి వశపఱుచుకొనెను. ఇప్పుడు తలఁచిన మాత్రాన నా బేతాళుఁడు వచ్చి సవినయంబుగ ‘మహాప్రభూ, నన్నుం దలఁచితివే, ఏమి సేయవలయునో ఆనతిమ్ము.’ అని విన్నవించెను. ఓయి మంచివాఁడా, నా కార్పటికుఁ డీతఁడు ఆకస్మికముగా అజగరమయినాఁడు, ఇతనిని తొంటిస్థితిం బొందింపుము.’ అని రాజు ఆజ్ఞాపించెను. అంతట బేతాళుఁడు ‘దేవా, నాకట్టి శక్తి లేదు. శక్తులు నియతములు, నీరు మేఘంపుఁజిచ్చు నార్పునా?’ అని విన్నవించెను. ‘అటయిన మిత్రమా, ఈ పల్లెకుం బోవుదము, అట నొకవేళ బోయలవలన నిందుల కేదేనుపాయము అలవడవచ్చును.’ అని పలికి మహారాజు బేతాళునితో పల్లెకుం బోయెను.

అట ఆభరణవంతుని రాజుం గాంచి దొంగలు చుట్టవేసికొని అంపవానం గురియసాగిరి. వారిని అయిదువందల మందిని బేతాళుఁడు భూతకేతుఁడు రాజాజ్ఞచే భక్షించెను. మిగిలినవారు పలాయితులై తమ సేనాపతికి ఏకాకికేసరి యను పేరివానికి ఆవృత్తాంతము నివేదించిరి. వాఁడును కోపంబు

దీపింప దండుం దోడ్కొనివచ్చెను. వానిభృత్యులలో నొకఁడు రాజును ఆనవాలుపట్టి వానికిం దెలుపఁగా వాఁడు వచ్చి రాజునకుం బాదానతుఁడై తన్నుం దెల్పుకొనెను. రాజు వానిని బుజ్జగించి, కుశల మడిగి యి ట్లనియె. 'నాకార్పటికుఁడు అడవిలో దోసకాయ తిని అజగర మైనాఁడు, అతనిని ప్రకృతిస్థుం జేయుటకు ఉపాయ మేమని చేయుదుము?' ఈమాట విని సేనాపతి 'దేవా, తమయనుచరుఁ డీతఁడు నాకొమరునికి ఆయజగరమును చూపునుగాక.' అని విన్నవించెను. అంతట నాతనికొమారుఁడు బేతాళునింగూడ నాకడకు వచ్చి ఏదో ఒకయోషధిపసరు నాముక్కునం బిడిచి నన్ను యథాప్రకారము మానుషునిగావించెను. అంత మేము ముప్పురము సంతోషంబున రాజుకడ కేఁగితిమి. రాజు పాదానతునికి నాకు ఆవృత్తాంతము నానతిచ్చెను.

అంతట సేనాపతి ఏకాకికేసరి రాజును వేఁడుకొని ఆయనను ఆయనతో మమ్మును తనయింటికిం గొనిపోయెను. అచట వానియింట బోయతలు నిండి కొలుచుచుండిరి. గోడలు ఏనుఁగుదంతములతో నిర్మింపఁబడినవి యున్నతములు, ఇంటికప్పు పులితోలు; అచట స్త్రీలకు వస్త్రములు నెమలిపురులు, పేరు గురివెందగింజలదండలు, ఏనుఁగుమదమునోడికలు మైపూఁతలు. అచట సేనాపతి పెండ్లాము కస్తూరిగదంబించువలువలు దాల్చినది ముక్తాద్యలంకారవతి రాజునకు స్వయముగాఁ పరి

చర్య లొనర్చెను. అందు జలకంబులాడి యారగించి యారాజు
సేనాపతి పసుచువాఁడుగాను అతనికొమరులు ముదుసళ్లుగాను
ఉంటఁ గాంచి ప్రశ్న చేసెను: 'సేనాపతీ, నా కీయాశ్చర్యమును
తీర్పుము, నీవు పసుచువాఁడవు, ఈనీపుత్త్రులు ముసలివాండ్రు,
ఇది యెట్లు?' ఇట్లు రా జడుగఁగా శబరనాయకుఁడు చెప్పం
దొడంగెను.

దేవా, ఇది యొకగొప్పకథ, వినవలయునేని వినుము.
నేను బ్రాహ్మణుఁడను, నాపేరు చంద్రస్వామి. నేను మున్ను
మాయాపురియందు కాఁపుర ముంటిని. అట నొకకోఁతి నాదారి
కడ్డము నిలిచి నన్నేమియు బాధింపక దీనదృష్టుల నాకు వే
ఱొకదారిం జూపుచుండెను. 'ఇది నన్ను కఱవ లేదు, కావున ఇది
చూపినమార్గాననే పోదునుగాక, దీనియభిప్రాయ మేమో
కనియెదఁగాక.' అని యాలోచించుకొని నేను ఆరెండవదారినే
నడచితిని. ఆక్రోఁతియు నాకు ముందుముందుగా వెనుకకు తిరిగి
తిరిగి నన్ను చూచుచు పోవుచుండెను. కొంతదూర మిట్లేఁగి
యాక్రోఁతి యొక నేరేడుఁజెట్టు నెక్కెను. ఆ చెట్టుపైవైపు
అంతటను దట్టముగా తీఁగలజీబుగా నుండెను. అందు ఆఁడుఁ
గ్రోఁతి తీవచుట్టలలో ఇఱుకుకొని యుంటం గని అందులకుఁ
గదా ఆవానరము నన్నటకుం దెచ్చిన దని యెఱిఁగితిని. అంత
నేను చెట్టెక్కి నాగొడ్డటితో ఆతీవచుట్టలను నఱికివైచితిని.
అంత చెట్టునుండి వానరియు వానరమును దిగి నేనును దిగఁగా,

రెండును నాపాదములు పట్టుకొన్నవి. అనంతరము, మగక్రోంతి ఆడుక్రోంతిని నాపాదములకడనే యుంచి పోయి క్షణములో నొకదివ్యఫలము తెచ్చి నాకిచ్చినది. దానిం బుచ్చుకొని వంటచెఱకుం గొని నేను ఇంటికి పోయి ఆపండు కొంత నేను భక్షించితిని, శేషము భార్య కిచ్చితిని, దానిని భార్య భక్షించినది. దానిం దిన్నందున మాకు ఇరువురకును ముదిమియు రోగములును తొలంగినవి. అనంతరము మాదేశములో కాటకము సంభవించినది. దానిపీడచే నందలిజనులు ఎక్కడెక్కడికో దేశాంతరములకు చెదరిపోయిరి. నేనును క్రమక్రమంబుగా సభార్యుండను ఈదేశమునకు వచ్చితిని. ఇచట కాంచనదంష్ట్రుం డని బోయదొర యుండెను. నేను కత్తికట్టి యతనిగొలువునం గుదురుకొంటిని. వచ్చినదురములయం దెల్ల మునుపుపోవువానిని నన్నుం గాంచి కాంచనదంష్ట్రుఁడు మెచ్చి సేనాపతినిగా నభిషేకించినాఁడు. నేనును ఆప్రభువును ఏకభక్తింతోఁ గొలుచుచుంటిని. అపుత్త్రికుఁ డాయన తనయవసానకాలమున తనరాజ్యమును నాకే యిచ్చెను. ఇట నిప్పటికి నేను రెండువేలయేడువందల సంవత్సరము లున్నాను. ఆపండు తిన్న కారణంబున నాకు ఇప్పటికిని ముదిమి రాలేదు.

ఇట్లు తనవృత్తాంతము చెప్పి భిల్లరాజు ఏకాకికేసరి యాశ్చర్యపడుచున్న విక్రమాదిత్యమహారాజుతో వెండియు నిట్లు విన్నవించెను. 'ఆవానరఫలంబుచే నాకు గలిగిన చిరజీ

వితమునకు ఇపుడు పూర్ణఫలము నీపాదములం గొలుచుటయే. కాన, ఓదేవా, మాయింటికి వచ్చుటచే నాయందు ఏయనుగ్రహమును చూపితివో ఆయనుగ్రహమునకు ఇప్పుడు పరితోషముం జేర్పుము. నాకు క్షత్త్రియభార్యయందు జనించినది కన్యక యొకతె రూపమున సాటిలేనిది మదనసుందరి యనుపేరిది కలదు. ఆకన్యారత్నము, దేవా, నీకడఁగాక ఒండుచో రాజిల్లదు. కావున దానిని నీ కిచ్చెద, యథావిధిగా పెండ్లికమ్ము, నేను నీదాసుఁడను, రెండులక్షలవిలుకాండ్రు నన్నుం గొలుచుచున్నారు.' ఇట్లాతఁడు వేఁడుకొనఁగా రాజు అంగీకరించి శుభలగ్నంబున ఆకన్నియం బరిణయంబాయెను. ఏకాకికేసరి నూఱులొట్టియలపై ముత్తెములు కస్తూరియు నిండుమోఁతగా నరణమొసంగెను. రాజు అచట ఏడుదినములు నిలిచి అనంతరము బోయదండు వెంట రా మదనసుందరిం దోడ్కొని యటనుండి తరలెను.

ఈలోపల రాజును గుఱ్ఱము ఎగవేసికొని పోఁగా దిగులొందియున్న మాదండుతో ప్రతీహారుఁడు భద్రాయుధుఁ డిట్లనియె. 'ఏల బెగ్గిలెదరు? మీదొర త్వరగానే వచ్చును. దివ్యప్రభావుని కాయనకు ఏమియు చెట్ట గలుగదు. ఏమి! మఱచితిరా? ఆయన యొంటరిగా పాతాళమునకుం బోయి సురూపయనునాగకన్యను వివాహమై మరలి వచ్చుటను? ఆవీరుఁడు గంధర్వలోకమున కరిగి గంధర్వరాజుకూఁతును తారావళిని

కొనిరాలేదా!' భద్రాయుధుండు పల్కినయామాటలకు వా రందఱును ఊరడిల్లి అడవి మొగంబున రాజుదారిం గనుపెట్టుచు విడిసియుండిరి. స్పష్ట మయిన దారిని బోయదండుతోఁ గూడ మదనసుందరి పోవుచుండఁగా, గుఱ్ఱ మెక్కి రాజు యథేచ్ఛము గా బేతాళుఁడును నేనును వెంటరా మున్ను గన్నయాయొంటి గానిం గన వేడుక మెయి ఆమునుపటియడవినే ప్రవేశించెను. ప్ర వేశింపఁగానే ఆవరాహము ఎదుట నగపడెను. దానిం జూచి నంతనే రాజు అయిదుబాణములం బరిమార్చెను. బేతాళుఁడు పరువునంబోయి దానిదేహమును చింపఁగా అందునుండి సొబగుఁ డొక పురుషుఁడు వెలువడెను. రా జాశ్చర్యపడి ఎవరవు నీ వని యడుగునంతలో నచటికి నడగొండవంటి దొకమదపుటేనుఁగు వచ్చెను. ఆవన్యగజమును రాజు ఒక్కకోలనే ఆయువు పట్టునం గొట్టి నేలం గూల్చెను. బేతాళుఁడు దానికళేబరమును చింపఁగా అందునుండి దివ్యుఁ డొకపురుషుఁడును సర్వాంగ సుందరి యొక స్త్రీయు వెలువడిరి. వృత్తాంత మడుగనుండిన రాజుతో ఒంటిగాని దేహమునుండి వెలువడిన పురుషుఁడు తన వృత్తాంతము నిట్లని చెప్పందొడంగెను.—'రాజా, మావృత్తాం తము చెప్పెదను వినుము. మే మిరువురమును దేవకుమారు లము, ఇతనిపేరు భద్రుఁడు, నాపేరు శుభుఁడు. మే మిరువురము త్రిమ్మరుచు నొకప్పుడు ధ్యానస్థునిం గణ్వమహామునిం గాంచి, క్రీడార్థము గజసూకరరూపములం దైకొని తెలివి లేక ఆమునిని

భయపెట్టితిమి. అంత నామహర్షి అడవియందు అట్లే గజసూకరములముగా సంచరించుచుండునట్లు శపించి, విక్రమాదిత్య భూపాలునిచే మడియునట్లు శాపాంతము నియమించెను. ఇవ్విధమున మేము మునిశాపమున గజసూరకముల మైతిమి, ఇపుడు నీచే శాపముక్తి నొందితిమి. మాకథ యిది. ఈచెలువ తనకథను తానే చెప్పుకొనునుగాక. నీవు ఈపందిని మెడయందును, ఏనుఁగును వీపునను తాఁకుము, ఇవి నీకు కత్తియు కేడెంబును దివ్యములునవి యగును.' ఇట్లు పలికి రెండవవానితోఁగూడ నాతఁడు దిచ్చు మొగంబాయెను. రాజు చేతితో తాఁకఁగా పందియు నేనుఁగును కత్తియు కేడెంబు నయినవి.

అనంతర మా స్త్రీని రాజు అడుగఁగా ఆమె తనవృత్తాంతము నిట్లు చెప్పెను. నేను ఉజ్జయినిలో ధనదత్తుఁ డనువణిక్పతికి భార్యను; నేను మేడమీఁద నిద్రించి యుండఁగా ఈయేనుఁగు వచ్చి నన్ను ్రమింగి యిటకుం దెచ్చినది. అపుడు దీనియందు పురుషుఁడు లేఁడు, ఇపుడు దీనికడుపుం జీల్పఁగా అందునుండి నాతోఁ గూడ వెలువడినాఁడు.' ఇట్లు విన్నపించుకొన్న యాదీనురాలిని మహారాజు, 'భయపడకు, నిన్ను నీయింట నీభర్తతో నేను చేర్చెదను, భయము లేకుండ నారాణివాసముతోఁగూడఁ జనుము.' అని యోదార్చి, వేఁటమార్గమునం జనుచున్న తన రాణివాసముకడకు బేతాళునిచేత ఆమెను చేర్పించెను. బేతాళుఁడు మరలివచ్చినంతట మాకు ఆకస్మికముగా ఆయడవిలో

గొప్పపరివారముతో నిరువురు రాజకన్య లగపడిరి. నన్ను పంపి రాజు వారిమహాత్తరులను రావించి 'ఎవ రీకన్యలు, ఎటనుండి ఎట కేఁగుచున్నారు ?' అని యడిగెను.

మహాత్తరు లిట్లనిరి. సకలసంపదలకును ఆటపట్టు కటాహా[illegible]ము కలదు. అందు గుణసాగరుఁ డని యన్వర్థనాముఁడు రాజు కలఁడు. ఆయనకు పట్టపుదేవియందు గుణవతి యనుపేరి తనయ జనించెను. ఆకన్య సృజించిన బ్రహ్మదేవునికి తనరూప మునె వెలుఁగు గొల్పునది. ఆకన్యకు సప్తద్వీపేశ్వరుఁడు పతి యగు నని సిద్ధులు ఆదేశించిరి. అంత తండ్రి మంత్రులతో ఆలో చించి 'విక్రమాదిత్యదేవుఁడే నాకన్యకు తగినవరుఁడు ఆతనిం బెండ్లియాడునట్లుగా ఈకన్యను అతనికడకే పంపెదను.' అని నిశ్చయించుకొని ఆమెను పరివారముతోను ధనములతోను సముద్రమందు ఓడయెక్కించి తరలించెను. సువర్ణద్వీపముకడకు రాఁగా ఆయోడను దైవవశంబున రాజకన్యాతత్పరివారసమే తముగా మత్స్య మొకటి మ్రింగెను. విధిగతియుంబోలె పోటు వచ్చి ఆ పెనుమీనును ఆద్వీపంపుగట్టునకుఁ గొనివచ్చి యటం ద్రోచెను. అట నిఱుకుకొని మహామత్స్యము వశము తప్పి పడి యుండెను. దానిం గన్నమాత్రాన జనులు నానాయుధములు కైకొని పఱతెంచి వచ్చి చంపి దానికడుపుం జీల్చిరి. అందు నుండి జనపూర్ణ మయినయాగొప్పయోడ వెలువడియెను. ఆయాశ్చర్యమును విని అచటిరాజు చూడవచ్చెను. చంద్రశేఖ

గుఁడను పేరి వాఁ డారాజు గుణసాగరభూపతికి భావమఱఁది ఓడలో నిజనులవలన వృత్తాంత మెఱిఁగి గుణవతిని తనమేనఁగోడలినిగా గ్రహించి తనయింటికిని గొనిపోయి పంపుడు గావించెను. మఱునాఁడు ఆరాజు తనకూఁతును చంద్రవతిని మున్ను తాను విక్రమాదిత్యమహారాజున కీయ సంకల్పించుకొన్న దానిని గుణవతితోఁగూడ మహావిభవసమేతముగా ఓడ యెక్కించి మంచి ముహూర్తంబున నంపెను. వారే ఈకన్య లిరువురును సముద్రమును దాఁటి యిటకు వచ్చిరి, మేము వారిపరిజనులము. ఇక్కడికి వచ్చినంత మస్తు గొప్పసూకరవారణములు రెండు అడ్డగించినవి. అంతట మే మిట్లు మొఱవెట్టితిమి. 'ఈకన్య లిరువురును విక్రమాదిత్యదేవుని స్వయముగా వరించి వచ్చి యున్నారు; కావున నో లోకపాలకులారా, ఆతనిధర్మముచే మీరు వీరిని రక్షింపుఁడు.' ఆమొఱ విని యా క్రోడకుంజరములు స్పష్టవాక్కున మాతో 'భయపడకుఁడు, ఆరాజును పేర్కొన్న పిమ్మట మీకు భయ మెక్కడిది? ఇచటికే వచ్చియున్న యారాజును మీరు ఇపుడే కాంచెదరు.' అని పలికి ఇటనుండి ఎటకో పోయినవి. ఇది మావృత్తాంతము.

ఇట్లని మహత్తరులు పలుకఁగా, నేను, దేవీ, ఆరాజు ఈతఁడే యని వచించితిని. అంతట వారు మహారాజునకు పాదపతితులై ఆకన్యలను గుణవతీచంద్రవతులను సమర్పించిరి. రాజు బేతాళునిచేత ఆకన్యల నిరువురను మదనసుందరికడకు

ఆమెతోఁ గూడఁ జనుదెంచునట్లుగా పంపెను. క్షణములో బేతాళుఁడు ఆపని నెఱవేర్చి వచ్చి రాఁగా, మా యిరువురతోను, ప్రభువు పైదారిని పోవుచుండెను. మాకు అడవిలో సూర్యుఁ డస్తమించెను. మృదంగనాదము వినఁబడియెను. 'ఈ మృదంగనాద మెక్కడిది!' అని రా జడుగఁగా 'దేవా, ఇట నొక దేవళ మున్నది, దివ్యము, వింతయైనది, విశ్వకర్మ నిర్మించినది. అచటిది యీమృదంగధ్వని, సంధ్యాప్రేక్షణకముది.' అని బేతాళుఁడు చెప్పెను. అంత రాజును నేనును బేతాళుండును కొత్తు కంబున అట కేఁగి గుఱ్ఱమును వెలిం గట్టి లోనికిం బోయితిమి. అందుగరుడరత్నముం జెక్కి చేసినలింగము అప్పుడే పూజ నొందినది యుండెను. దానిమ్రోల దేదీప్యమాన దీపసమూహముతో ప్రేక్షణీయకము జరుగుచుండెను. అట దివ్యరూపలు వరాంగనలు గానగాంధర్వయుక్తము లగునాల్గువిధములవాద్యములతో చాలసేపు నృత్యము సల్పిరి. ప్రేక్ష్యము సమాప్తి కాఁగా నట మే మొకయాశ్చర్యముం గంటిమి; ఏమనఁగా ఆనర్తకీగణమెల్ల స్తంభములలోని బొమ్మలయందు ప్రవేశించి మాయమైనది. గాయకులును వాదకాదులును, చిత్తరువులందలి ప్రతిమలలో లయమొందిరి. దానిం గని రాజు ఆశ్చర్యపడుచుండఁగా బేతాళుఁడు 'ప్రభూ, ఇది విశ్వకర్మ చేసిన యక్షయదివ్యమాయ, సదా ఇరుసంజలయందును ఇది జరుగుచుండును.' అని విన్నపించెను. అంత మేము అటనే లోన తిరుగుచు ఒక్కెడ సప్రశేష

రూపశాలినిని ఒకకంబంపుబొమ్మను గంటిమి. దానిం గన్న మాత్రాన రాజు దానిలావణ్యమునకు మోహ మొంది శూన్యుఁడు స్తబ్ధుఁడునై క్షణము తానును కంబంబునం జెక్కిన వానిపోల్కి నుండెను. 'ఈరూపముతోడి యంగనామణిని సజీవను గాననేని, నాకీరాజ్య మేల, ఈజీవిత మేల?' అని రాజు పల్కెను. 'ప్రభూ, నీకు దుర్లభము కాదు, కళింగ రాజునకు కళింగసేన యని కూఁతురు కలదు. ఆమెం గని రూపకారుఁడు వర్ధమానపురమువాఁడు ఆరూపమును ఘటించు తలంపున ఈ బొమ్మను చేసినాఁడు. కాన, ప్రభూ, ఉజ్జయినికిం బోయి కళింగరాజును అడుగ నంపి గాని విక్రమముచేతఁ గాని ఆకన్యం గైకొమ్ము.' అని వేతాళుఁడు చెప్పెను. రాజు అందుల కంగీకరించెను.

అంతట మేము ఆరాత్రి యటం గడపి పఱువాతె తరలి నడుచుచు, ఒక యశోకవృక్షముక్రింద నిరువురు పురుషులను గంటిమి. వారు భవ్యాకృతులు రాజుం గని లేచి ప్రణమిల్లిరి. 'మీ రెవరు? ఏల యరణ్యమున నున్నారు?' అని రా జడుగఁగా, 'దేవా, వినుము నేఁ జెప్పెదను.' అని వారిలో నొకఁడు ఇట్లనియె. నేను ఉజ్జయినిలో ధనదత్తుఁ డనుపేరివణిక్పుత్త్రుఁడను. ఒకప్పుడు నేను మేడమీఁద భార్యతోఁగూడ నిద్రించితిని. వేకువను మేల్కొని చూచినంత నాభార్య లేదు, మేడలోను లేదు, తోఁటలలోను లేదు. దానిచిత్తము నావిషయమై

మాఱను లేదు. అందులకు అది చేసిన శపథ మొకటి యు
న్నది. ఏ మన, 'నేను పతివ్రతనుగానే యుంటినేని, ఇది వా
డదు.' అని అది నాకు పూదండ నిచ్చియున్నది. అది వాడ
కయ యున్నది. కాన నాప్రాణేశ్వరి ఎట కేఁగినదో, భూతా
దికము లేవేని హరించినట్లో యెఱుఁగను. ఇట్లు తలపోయుచు,
వెదకుచు, ఏడ్చుచు, బిగ్గరగా పేర్కొనుచు, మొఱపెట్టుచు,
విరహాగ్నికి మండుచు నేను భోజనము మాని యుంటిని.
బాధువులు ఓదార్పఁగా, కొంచెము భుజించి అప్పటినుండి
బ్రాహ్మణభోజనములు సేయించుచు దేవాలయంబున నెలకొని
యుంటిని. ఒకప్పుడు అటకు బడలినవాఁడు ఈ బ్రాహ్మణుఁడు
నాకడకు వచ్చినాఁడు. నేను ఈయనను స్నానభోజనములచే
నుపచరించి సేదదేర్చితిని. భోజనానంతరము ఎక్కడివాఁడవు
నీ వని నే నడుగఁగా, ఈయన తాను కాశికడ నొకపల్లెటూరి
వాఁడ నని చెప్పెను. ఈయనంతో నాభృత్యులు నాదుఃఖమును
చెప్పిరి; అంత నీయన నాతో 'మిత్త్రుఁడా, ఏమి నీవు ప్రయ
త్నము మాని యిట్లు క్షీణించుచున్నావు? దుష్ప్రాప మయి
నను ఉద్యోగికి సులువుగా దొరకును. కావున మిత్త్రుఁడా, లే
లెమ్ము, నేను నీకు చెలికాఁడనుజుమా, నీ భార్యను వెదకుద
మురా?' అనియెను. 'ఎట్లు వెదకుదుము? ఏ దిక్కునఁ బోయి
నదో, అది యేమి తెలియదే.' అని నేను బదులాడఁగా, నాతో
వెండియుం బ్రీతితో నీయన పలికినాఁడు.—అట్లు చెప్పకు,

పూర్వము కేసటుం డనువాఁడు భార్యను రూపవతి యనుదానిం గోలుపోయి మరలం గలయు నుపాయము లేక యుండియు కలసెను. ఆకథను వినుము.

పూర్వము పాటలీపురమందు ధనవంతుఁ డగు నొక బ్రాహ్మణునికి కేసటుం డని కొమరుఁడు కామునిమీఱిన రూపు వాఁడు యౌవనవంతుఁడు ఉండెను. అతఁడు తనకుం దగిన భార్యను సంపాదించుకొనఁగోరి తల్లిదండ్రులతోఁ జెప్పక తీర్థ సేవామిషమున నానాదేశములు ద్రిమ్మరుచుండెను. ఒకప్పుడు నర్మదాతీరమునకుం బోవుచు నాతఁడు ఆదారిని పెండ్లికి తరలి పోవుచున్న వారి గొప్పగుంపును గాంచెను. ఆగుంపులో ముసలి బ్రాహ్మణుఁ డొకఁడు దూరమునుండి కేసటునిఁ గని చీలివచ్చి పలుకరించి ఏకాంతమున ప్రణయపూర్వకముగా నిట్లు చెప్పఁ కొనెను. 'అయ్యా, నీవలన నే నొక కార్యము వేఁడుచున్నాను. అది నీకు లీలామాత్రము నాకుమాత్రము దానను మహోపా కారము పూర్ణమగును. చేసెదవేని చెప్పెదను.' కేసటుఁ డనియె; 'అయ్యా, నాకు శక్యమేని, తప్పక చేసెదను, నీకు ఉపకార మగుఁగాక' అంతట ముసలిబ్రాహ్మణుఁడు 'పుత్రా, వినుము, నా కుమారుఁ డొకఁ డున్నాఁడు, కురూపులలో నీ వెట్లుఅగ్రగణ్యుఁ డవో అట్లు వాఁడు కురూపులలో అగ్రగణ్యుఁడు, నల్లని వాఁడు నోటినిండ పండ్లు, చప్పిముక్కు, కాచరలోచనములు, పెద్ద కడుపు, దొడ్డికాళ్లు, చేటచెవులు. అట్టి నాతనయునికై నేను

స్నేహావశంబున సుందరుఁ డని వర్ణించి రత్నదత్తుఁ డను బ్రాహ్మణుని కొమారిత నిమ్మని యడిగితిని. ఆపిల్ల రూపమున అద్వితీయ, దానికి రూపవతి యని పేరు సార్థకము, ఈయిరువురకును ఈదినమే వివాహముహూర్తము. ఇందునిమిత్తమై మేము తరలి వచ్చినారము. నాకుమారునిం గన్నచో వియ్యంకుఁడు పిల్ల నియ్యఁడు, మాయీప్రయత్నము వృథా యగును. ఇందులకు నే నుపాయ మరయుచుండఁగా నీవు దొరకినాఁడవు. కావున నీవు నోట నొప్పుకొన్న నావాంఛితమును శీఘ్రముగా నెఱవేర్పుము; మాతోఁ గూడ వచ్చి ఆపిల్లను పెండ్లిచేసికొని, నా కొమరుని కిచ్చివేయుము. ఆకన్యకు రూపమున నీవు తగినవాఁడవు.' అని ప్రార్థించెను. కేసటుఁ డంగీకరించెను.

అంత నాతనిం దోడ్కొని పడవ లెక్కి నర్మదను దాఁటి వృద్ధబ్రాహ్మణుఁడు పయనము నడచెను. ఒకయూరిం దఱిసి యాతఁడు అనుచరులతోఁ గూడ వెలుపలనే విడిసెను. అప్పుడే మింటితెరువరి సూర్యుఁడును అస్తపర్వతమున విడిసెను. అనంతరము చీఁకటి పర్వఁగా కేసటుఁడు నీరుద్రాగుటకు నీళ్లకడకుం బోయెను. అంత నట ఘోరరూపుఁడు రాక్షసుఁ డొకఁడు లేచి 'కేసటుఁడా, తప్పించుకొని యెటకుం బోయెదవు, నిన్ను భక్షించెదను.' అని పల్కెను. నన్ను భక్షింపకుము, నేను బ్రాహ్మణునికి ప్రతిజ్ఞచేసిన కార్యమును నెఱవేర్చి తప్పకుండ నీకడకు వచ్చెదను.' అని కేసటుఁడు విన్నవించెను.

రాక్షసుఁ డంగీకరించి కేసటుని శపథము చేయించి వదలెను. అతఁడును పెండ్లికొడుకువారిగుంపుఁ గలసికొనెను.

అంతట ముసలిబ్రాహ్మణుఁడు కేసటుని వస్త్రాభరణాంగరాగంబులతోఁ బెండ్లికొడుకుం జేసి తోడ్కొని ఆనగరము ప్రవేశించెను. అచట నానావాద్యములు మ్రోఁగించుచు కేసటుని రత్నదత్తునియింటికి కొనిపోయి పెండ్లియరంగుపై కూర్చుండఁబెట్టెను. కేసటుఁడు తండ్రిచే మహాధనసమేతముగా నీయఁబడిన వరాననను రూపవతిని యథావిధిగా పెండ్లి యాడెను. ఒండొరులకుం దుల్యు లయిన యావధూవరులం గాంచి స్త్రీలెల్ల కరము ఆనందించిరి. రూపవతియు తనకు లభించిన యావరుని అంతసుందరుని వీక్షించి సంతోషించెను. ఆమె చెలులును ఆతనిం గాంచిమారవికార మొందినవారైరి. అది యెల్లం గాంచి కేసటుఁడు, వగలోను వంతలోను మునింగి యుండెను. ప్రియుఁ డాతఁడు రాత్రివాన్పున చింతాకులుఁడై పెడమొగంబు వెట్టి యుంటం గని రూపవతి తాను అసత్యనిద్ర నభినయించి యుండెను. అర్ధరాత్రంబున నాతఁడు ఆమె నిద్రించిన దని తలంచి వెలువడి తనసత్యముం గాచుటకై రాక్షసునికడకుం బోయెను. పతివ్రతారత్నము రూపవతియు ఆవింత యేమో కనంగోరి ఆతనికిం దెలియనీకయే తానును వెంబడి నేఁగెను. కేసటుఁడు రాఁ గాంచి రక్కసుఁడు బళిబళీ, కేసటా, నీవు మహాసత్త్వుఁడ వయ్యా, నీసత్యము పాలించితివి. నీయూరిని పాటలీ

పుత్త్రిమును, నీతండ్రిని దేసటుని, నీవు పవిత్రత నొందించితివి. కావున రా రమ్ము నిన్ను భక్షించెదను.' అని హెచ్చరించెను. ఆమాట విని తత్క్షణము సమీపించి రూపవతి 'రక్కసుఁడా, నన్ను భక్షింపుము, ఇతనిని నాపతిని భక్షింతువేని నాగతి యేమి కాను?' అని యడ్డపడెను. 'నీగతి భిక్షాటనము.' అని రక్కసుఁడు పలికెను. 'మహాసత్త్వుఁడా, స్త్రీకి నాకు ఎవరు భిక్ష యిత్తురు?' అని రూపవతి యడిగెను. నీ వడుగుదువేని నీకు భిక్ష ఎవఁడీయఁడో వానితల నూఱువ్రయ్యలుగా నెగిరిపోవును.' అని రాక్షసుఁడు పలికెను. 'అటయిన నీవే నా కిపుడు భర్తృభిక్ష నొసఁగుము.' అని యామె యాచించెను. ఇయ్యెడ రాక్షసుఁడు తల పగిలి కాలధర్మము నొందెను. అంతట రూపవతి తనచర్యకు ఆశ్చర్యపడుచున్న కేసటుం దోడ్కొని యింటి కేఁగెను. అంతలో రాత్రియు తుదముట్టెను.

మఱునాఁడు త్వరగా భోజనము గావించి ఆపెండ్లి వారు వధూవరులం దోడ్కొని తరలి నర్మదాతీరమునకుం బోయిరి. అట నావృద్ధవిప్రుఁడు పెండ్లికొమారితను రూపవతిని అనుచరసమేతముగా ఓడ యెక్కించి తాను ముఖ్యులతోఁ గూడ వేఱొకనావ యెక్కెను. ఓడవాండ్రను వశపఱుచుకొని ద్రోహచిత్తుఁడు ముసలిబ్రాహ్మణుఁడు కేసటుని ఆభరణాదికములు కైకొని వేఱొకనావ నెక్కించెను. అట్లు వృద్ధబ్రాహ్మణుఁడు వధువుతోను పెండ్లివారితోను ఏఱుదాఁటి పోయెను.

నావికులు ముసలిబ్రాహ్మణునివలన ధనము పుచ్చుకొన్నవారు, కేసటుని నడియేట కడుదవ్వు కొనిపోయి అచట మహాప్రవాహంబున ఓడను ఆతనిని విడిచివైచి ఏటిని అడ్డు ఈది తమ తావునకుం బోయిరి. ఏటిప్రవాహము తరఁగలెగయుచు కేసటుని నావతోఁ గూడం గొనిపోయి వాయువశంబున సముద్రమునొడ్డున వైచెను. అట ఆయుశ్శేషముండుటం జేసి కేసటుఁడు ఊటాడిల్లి యిట్లు తలపోసెను. 'అహాహా ఆబ్రాహ్మణుఁడు నాకుం జేసిన ప్రత్యుపకారము ఇది! ఆతఁడు నిర్ధర్మమూర్ఖుఁడని ఆతనివృత్తమే నాకుం జెప్పలేదా, తనకుమారుని భార్యను ఒరునిచే పెండ్లియాడించి తనకుమారునితోఁ గూర్పువాఁడుగదా ఆతఁడు!' ఇట్లు తలపోయుచు బెగ్గడిల్లి యాతఁడటనున్నంతలో యోగినీచక్రములసంచారముతోఁగూడ రాత్రి వచ్చెను. ఆరేయి నాతఁడు నాలవజామున నిద్రతెలిసి మింట కోలాహలము విని చూడఁగా నొకపురుషుఁడు సుందరాకారుఁడు మింటనుండి జాఱి యతనియెదుటం బడియెను. పడిన యాతఁడు ప్రకృతిం బొందినతర్వాత కేసటుఁ డాతనిని నీవెవరవ్యా యని యడిగెను. 'నీవెవరవో ముందు నాకుం జెప్పుము అనంతరము, నే నెవరనో నీకుం జెప్పెద.' అని నవీనుఁడు పల్కెను. అంతట కేసటుఁ డాతనికి తనవృత్తాంతమును వర్ణించెను. అంత నాపురుషుఁడు 'అటులేని, నీవు నాకు సమానావస్థుఁడవు,

కావున నావృత్తాంతమును చెప్పెదను, మిత్త్రమా, వినుము." అని యిట్లు వక్కాణించెను.

వేణానదీతీరమున రత్నపుర మని నగరము కలదు. అచటివాఁడను నేను, ధనికపుత్త్రుఁడను, బ్రాహ్మణుఁడను, గృహస్థుఁడను, నాపేరు కందర్పుఁడు. నేను ఒకరాత్రి నీళ్లకై వేణలో అడుగుపెట్టి జారి వడిలోఁ బడి ఆరాత్రియెల్ల కడుదవ్వు కొట్టుకొనిపోయి తెల్లవాఱంగానే ఆయుశ్శేషవశంబున నీటిదరిని చెట్లగుబురులో నిఱుకుకొంటిని. కొమ్మలు పట్టుకొని గట్టెక్కి ఊఱడిల్లి ఆసమీపమున మాతృదేవతల గొప్పదేవళంబుం గాంచిపోయి అందుం జొచ్చితిని. అందులోపల స్ఫురించుచున్న మాతృదేవతలం గాంచి నేను భయము తీఱ నమస్కరించి స్తుతించి యిట్లు విన్నవించితిని. 'ఓదేవతలారా, ఈదీనుని మీరు రక్షింపుఁడు, నేనిపుడు మిమ్ము శరణుఁజొచ్చినాఁడను.' ఇట్లు వేఁడుకొని నదీవేగంపుదెబ్బకుం గలిగినయలసతచే మెల్లమెల్లన విశ్రమించితిని. ఆసమయముననే పగలును తుదముట్టెను. అంత నక్షత్రంపుటస్థిమాలలు వైచికొని, వెన్నెలభూతి దాల్చి, తెల్లని నెలపునుకం గేలఁ బూని, రౌద్రి రాత్రితాపసి ఏఁగుదెంచెను. అంతట ఆమాతృదేవతాగణమధ్యంబునుండి యోగినీసమూహము వెలువడి ఒండొరులతో నిట్లు పల్కెను.ఇపుడు మనము చక్రమేళనార్థము చక్రపురమునకుం బోవలయును. ఘాతుకజంతువులు నిండినయిచ్చోట ఈబ్రాహ్మణునికి రక్షణ యెట్లు! కావున

నావికులు ముసలిబ్రాహ్మణునివలన ధనముఁ పుచ్చుకొన్నవారు, కేసటుని నదియేట కడుదవ్వు కొనిపోయి అచట మహాప్రవాహంబున ఓడను ఆతనిని విడిచివైచి ఏటిని అడ్డు ఈఁది తమ తావునకుం బోయిరి. ఏటిప్రవాహము తరఁగలెగయుచు కేసటుని నావతోఁ గూడం గొనిపోయి వాయువశంబున సముద్రమునొడ్డున వైచెను. అట ఆయుశ్శేష ముండుటంజేసి కేసటుఁడు ఊఁటడిల్లి యిట్లు తలపోసెను. 'అహహా ఆబ్రాహ్మణుఁడు నాకుం జేసిన ప్రత్యుపకారము ఇది! ఆతఁడు నిరర్థమూర్ఖుఁ డని ఆతనివృత్తమే నాకుం జెప్పలేదా, తనకుమారుని భార్యను ఒరునిచే పెండ్లియాడించి తనకుమారునితోఁ గూర్పువాఁడుగదా ఆతఁడు!' ఇట్లు తలపోయుచు బెగ్గడిల్లి యాతఁ డట నున్నంతలో యోగినీచక్రములసంచారముతోఁగూడ రాత్రి వచ్చెను. ఆరేయి నాతఁడు నాలవజామున నిద్ర తెలిసి మింట కోలాహలము విని చూడఁగా నొకపురుషుఁడు సుందరాకారుఁడు మింటనుండి జాఱి యతనియెదుటం బడియెను. పడిన యాతఁడు ప్రకృతిం బొందినతర్వాత కేసటుఁ డాతనిని నీవెవరయ్యా యని యడిగెను. 'నీవెవరవో ముందు నాకుం జెప్పుము అనంతరము, నే నెవరనో నీకుం జెప్పెద.' అని నవీనుఁడు పల్కెను. అంతట కేసటుఁ డాతనికి తనవృత్తాంతమును వర్ణించెను. అంత నాపురుషుఁడు 'అటులేని, నీవు నాకు సమానావస్థుఁడవు,

కావున నావృత్తాంతమును చెప్పెదను, మిత్రమా, వినుము. అని యిట్లు వక్కాణించెను.

వేణానదీతీరమున రత్నపుర మని నగరము కలదు. అచటివాఁడను నేను, ధనికపుత్త్రుఁడను, బ్రాహ్మణుఁడను, గృహస్థుఁడను, నాపేరు కందర్పుఁడు. నేను ఒకరాత్రి నీళ్లకై వేణలో అడుగుపెట్టి జారి వడిలోఁ బడి ఆరాత్రియెల్ల కడుదవ్వు కొట్టుకొనిపోయి తెల్లవాఱంగానే ఆయుశ్శేషవశంబున నీటిదరిని చెట్ల గుబురులో నిఱుకుకొంటిని. కొమ్మలు పట్టుకొని గట్టెక్కి ఊరటడిల్లి ఆసమీపమున మాతృదేవతల గొప్పదేవళంబుఁ గాంచి పోయి అందుం జొచ్చితిని. అందులోపల స్ఫురించుచున్న మాతృదేవతలం గాంచి నేను భయము తీఱ నమస్కరించి స్తుతించి యిట్లు విన్నవించితిని. 'ఓదేవతలారా, ఈదీనుని మీరు రక్షింపుఁడు, నే నిపుడు మిమ్ము శరణుఁజొచ్చినాఁడను.' ఇట్లు వేఁడుకొని నదీవేగంపుదెబ్బకుం గలిగినబడలికచే మెలమెల్లన విశ్రమించితిని. ఆసమయముననే పగలును తుదముట్టెను. అంత నక్షత్రంపుటస్థిమాలలు వైచికొని, వెన్నెలభూతి దాల్చి, తెల్లని నెలపునుకం గేలఁ బూని, రౌద్రి రాత్రితాపసి పేఁగుదెంచెను. అంతట ఆమాతృదేవతాగణమధ్యంబునుండి యోగినీసమూహము వెలువడి ఒండొరులతో నిట్లు పల్కెను. ఇపుడు మనము చక్రమేళనార్థము చక్రిపురమునకుం బోవలయును. ఘాతుకజంతువులు నిండినయిచ్చోట ఈబ్రాహ్మణునికి రక్షణ మెట్లు! కావున

ఇతనిం గొనిపోయి ఇతనికి మేలుకలుగునట్టిదొకచోట నుంపుదము, మరల మనము వచ్చునప్పుడు ఇతనిం దెత్తము, ఇతఁడు మనలను శరణుఁజొచ్చినాఁడుగదా.' ఇట్లు కూడఁ బలికికొని యోగినులు నన్నుం గొనిపోయి అలంకరించి ఒకయూర నొక ధనికబ్రాహ్మణునియింట నుంచి యెటకో పోయిరి. అట నేను పరికింపఁగాఁ గన్యావివాహమునకై పెండ్లియరఁగు సిద్ధమై యుండెను, లగ్నమాసన్నమాయెను, పెండ్లికొడుకువారుమాత్రము రాలేదు. అంత నచట దివ్యమయినవరవేషముతో నున్ననన్నుం గాంచి 'వీఁడుగో పెండ్లికుమారుఁడు వచ్చినాఁడు.' అని అచటి వారెల్లం బల్కిరి. అంతట నన్ను వేదికిం గొనిపోయి కన్యను అలంకృతం దోడితెచ్చి గృహస్థుఁడు బ్రాహ్మణుఁడు ఆకన్యను నాకు యథావిధిగా నొసంగెను. 'ఏమి పుణ్యము! మన సుమనకు తగినవరుఁడు దొరకినాఁడు, దానిసౌందర్యము సఫలమైనది.' అని స్త్రీలు ఒండొరులతో ననుకొనిరి. అట్లిచ్చట వివాహమై ఆసుమనతోఁ గూడ మహోపచారంబులచే సుఖితుండనై మేడయందు నేను నిద్రించితిని. అనంతరము నాలవజామున యోగినులు చక్రమేళకమునుండి వచ్చి తమయుక్తిచేత నన్ను ఎత్తుకొని మింటి కెగసిరి. మింటిదారిని వారు పోవుచుండఁగా మఱియొకయోగినీబృందము తారసిల్లి నన్ను హరింపఁ జొచ్చెను. అంత నా రెండుగుములకును నానిమిత్తమై పెనుఁబోరు వాటిల్లెను. ఆయల్లకల్లోలమున నేను తొలియోగినుల

చేతినుండి జాతి యుటుం గూలితిని. నాసుమనను ఎక్కడ పెడ్లిం డైతినో ఆసగరము నెఱుంగను. ఇంక నాగతి యిప్పు డేమి కానున్నదో ఎఱుంగను. ఇట్లు లంగున నాకు విధి యిడినదుఃఖ పరంపర యిప్పుడు నీసమాగంబునం జేసి సుఖపర్యవసాయి యే యయినది.

ఇట్లు పలికినకందర్పుని కేసటుఁడు 'మిత్రా, భయపడకు, ఇఁక యోగినులు నిన్నేమియుం జేయఁజాలరు. నాకడ నట్టి యప్రతిహతశక్తి యున్నది మన మిరువురముం గలసి తిరుగు చుందము, విధి మనకు మేలుసేయును.' అని యూఱడించెను. ఇట్లు వారిద్దరులతో పల్కికొనుచుండఁగా రాత్రి తుద ముట్టెను. తెల్లవాఱఁగానే వారు సముద్రమును దాఁటి తరలి రత్నవదిచెంత భీమపురమునకుం బోయిరి. అట వారానదీతీర మున అలబలము విని పోయి రెండుగట్లనడుమ నిలుకుకొని యున్న మహామత్స్యముం గాంచిరి. అది పోటులో వచ్చి యొడలి పెంపునం జేసి పాటులో నిలిచికొనినది. దాని నానాయు ధములతో జనులు మాంసార్థము చీల్చుచుండిరి. అట్లు పాటితమైన దానికడుపునుండి యొకయంగన వెలువడినది. ఆమెను ఎల్లవారు వింతపడి చూచుచుండఁగా నామె భయంబున ఒడ్డునం జేరినది. ఆమెం గాంచి కందర్పుఁడు పరమానందభరితుఁడై కేసటు నితో 'మిత్రమా, ఇదె నేను పెండ్లి యాడిన యాసుమన, ఈసుం దరికి ఈచేఁపకడుపుకాఁపుర మెట్లు కలిగెనో నే నెఱుంగను. విష

యము బయలుపడువఱకు ఇటనే యూరక యుందము.' అని వచించెను. కేసటుఁడును అందులకు వల్లె యన, నిరువురు నట్లే యుండ, అచటిజను లామెను, 'ఎవరవు నీవు? ఇ దేమి?' అని యడిగిరి. ఆమె యెట్టకేలకు ఇట్టులనియె. 'నేను రత్నాకరపురమున జయదత్తుఁ డను బ్రాహ్మణోత్తమునితనయను, నాపేరు సుమన. రాత్రి నన్నొకభవ్యమూర్తి బ్రాహ్మణకుమారుఁడు అనురూపుఁడు పెండ్లియాడినాఁడు. ఆరాత్రియే నే నిద్రితనై యుండఁగా నాపతి యతఁ డెటకో పోయెను. మానాయన యెంత వెదకించినను ఆయన ఎటను దొరకఁడాయెను. అంత నేను తద్విరహాగ్నిశాంతికై ఈనేటం బడితిని, ఈమీను నన్ను మ్రింగినది, విధివశంబున నిట నున్నాను.' ఇట్లామె పలుకఁగా విని జనసంఘమునుండి యజ్ఞస్వామి యను బ్రాహ్మణుఁడు ముందటికి వచ్చి ఆమెను కవుంగిలించుకొని 'రమ్ము, నాపట్టీ, నీవు నామేనఁగోడలవు, మాయమ్మకు యజ్ఞస్వామి యని తోఁబుట్టువు కలఁడు.' అనెను. ఆమాట విని సుమన మోమెత్తి అతనిం గాంచి మామ యని యెఱింగి కన్నీళ్లు గురియుచు పాదముల వ్రాలెను. క్షణములో ఏడ్పు మాని 'మామా, నాకు సొద పేర్పుము, ఆర్యపుత్త్రుం బాసిననాకు వేఱు గతి లేదు.' అని వేఁడుకొనెను, వలదని యెంత చెప్పినను వినదాయెను. ఆమెచిత్తము నట్లు పరీక్షించి నిశ్చయ మెఱింగినవాఁడై కందర్పుఁడు ఆమె యెదుటికి వచ్చెను. ఆతనిం గాంచి యాధీమతి సుమన ఆనవాలుపట్టి అడుగులం

ద్రెళ్లి యేడ్వం దొడంగెను. లోకులును మామయు అడుగఁగా, అతఁడే తన భర్తయని మనస్విని యుత్తర మిచ్చెను. అంత నెల్లవారును సంతసం బంద యజ్ఞస్వామి యామెను ఆమెపతిని కందర్పుని తన్మిత్రుని కేసటుని మువ్వురను తనయింటికిం గొని పోయెను. అట నామువ్వురును తనుతమ వృత్తాంతములం జెప్పఁగా విని యజ్ఞస్వామి వారిని ప్రీతితోఁ జక్కఁగా నుపచరించెను. కొన్నిదినములు గడచినయనంతరము కేసటుఁడు కందర్పునితో 'వయస్యా, నీప్రియభార్య నీకు దొరకినందున నీవు కృతార్థుఁడ వైతివి. కాన నీవును నీవు భార్యతోఁ గూడ నీరత్నపురమునకుం బొమ్ము. నేను అకృతార్థుఁడను, కాన నాస్వదేశమునకు మరలను, తీర్థయాత్రలే సేయుచు ఈదేహము నుడిగించెద.' అని వచించెను. ఆమాటకు చెంత నున్న యజ్ఞస్వామి యిట్లనియె.

దిగులుగొని యేల యిట్లు పలికెదవు? జీవించియున్న సర్వమును పొందవచ్చును. ఇందులకు నిదర్శనముగా కుసుమాయుధుని వృత్తాంతమును చెప్పెదను వినుము. చండపుర మను నగరమున దేవస్వామి యను బ్రాహ్మణుఁ డుండెను. ఆయనకు కమలలోచన యనుపేర సాటిలేనిరూపవతి యొకకూఁతురును, కుసుమాయుధుఁ డను పేరి శిష్యుఁడు బ్రాహ్మణకుమారుఁడు ఒకఁడును ఉండిరి. ఆశిష్యుఁడును ఆకన్యయు అన్యోన్యానురక్తులైరి. ఒకనాఁడు తండ్రి యాకన్యను మఱియొకవరుని కీయ

నిశ్చయముచేసికొనఁగా, ఆమె సఖీముఖంబున వెంటనే యాతనికి 'మానాయన నన్ను మఱియొకని కీయ నంగీకరించినాఁడు, నీవు నాకు పూర్వసంకల్పితభర్తవు. కావున నీవు నన్ను ఇంట నుండి యుక్తిగా హరింపుము.' అని వార్త పంపెను. అట్లే కుసుమాయుధుఁడు ఆమెను హరించికొనిపోవుటకై సంకేత మేర్పరించి యట నొక వడితత్తడిని సేవకుని ఉంచెను. ఆమె తనయిచ్చప్రకారము వచ్చి ఆగుఱ్ఱము నెక్కెను. భృత్యుఁ డామెను కుసుమాయుధునికడకుం గొనిపోక తాను హరించుటకై మఱి యెటకో కొనిపోయెను. ఆరాత్రియే కడుదూరము హరింపఁబడి కమలలోచన వేకువ నొకనగరముం దఱిసి భృత్యుని 'నీదారి నాభర్త యేఁడి? నన్నాతనికడకుం గొని పోవేమి?' అని యడిగెను. అందుల కాశఠుఁడు విదేశగతను ఏకాకిని నామెను 'నిన్ను నేను పెండ్లి చేసికొనియెదను, ఆతనితో నీ కేమి పని? ఆతఁ డింక నెక్కడ?' అనియెను. అంత నా ప్రజ్ఞావంతురాలు 'నీవు నాకు అత్యంతము ప్రియుఁడవు. నీ వేల యిపుడే వివాహోపకరణములు దెచ్చి నన్నుం బెండ్లి యాడవు?' అని పల్కెను. అందుల కాదుర్మతి యామెను ఊరి యుద్యానవనంబున నుంచి పెండ్లిసంభారములు తెచ్చుటకు బాజారునకుం బోయెను. ఇంతలో నాకన్య ఆతట్టువుపై పలాయితయై ఒకముసలిమాలాకారునియిల్లు సొచ్చి యాతనికి తనవృత్తాంతమును దెలుపుకొనెను. ఆతఁ డామెను సత్కరిం

చెను. ఇంతలో ఆదుష్టభృత్యుఁడు వచ్చి యామె నుద్యానమునం గానక విముఖుఁడై పోయి, తనదొరను కుసుమాయుధునిం గని యాతఁ డడుగఁగా 'అయ్యా, నీవు కవుడెఱుంగనివాఁడవు, కుటిలస్త్రీలచేతలను నీవు కనలేవయితివి. ఆమె తరలి రానే లేదు, నన్ను జనులు గాంచిరి, కొందఱు నన్ను పట్టుకొని గుఱ్ఱమును హరించిరి. నేను ఎట్లో దైవవశంబున తప్పించుకొని పలాయితుండనై యిటకే తెంచితిని.' అని వచించెను. అట్లే యుండును గావలయు నని తలంచి కుసుమాయుధుఁ డూఱకుండెను. ఒకప్పుడు కుసుమాయుధుఁడు తండ్రి పంపున పెండిలి కేఁగుచు దారిలో ఆకమలలోచన యున్న పట్టణమునకు వచ్చెను. అట ఆయుద్యానమందే పెండ్లివారందఱితోను విడిసి యొంటిం జరించుచున్న కుసుమాయుధుని కమలలోచన గాంచి పోయి తాను ఎవనియింట నుండునో ఆ మాలాకారునితో చెప్పినది. ఆతఁడు వచ్చి కాంచి వృత్తాంతముం దెలిపి కుసుమాయుధుని తనయింటికిం దోడ్కొని పోయెను. ఆముసలిమాలాకారుఁడే వివాహోపకరణములం దేఁగా ఆవధూవరులకు చిరకాంక్షితమైన వివాహము ఆక్షణమే నెఱవేఱెను. అంతం గుసుమాయుధుఁడు ఆదుష్టభృత్యుని దండించి, తనకు వివాహమైనను ఏకన్యను వివాహమాడుటకై తాను తరలి వచ్చినాఁడో కమలలోచనాప్రాప్తికారణ మయిన యా రెండవకన్యనుం గూడ వివాహమై ఇద్దఱు పెండ్లికొమారి

తలతోను సంతోషంబున తనదేశమునకుం బోయెను. ఇత్తె
ఱంగున శుభాత్ములకు ఊహ కందని దైవను సమాగమము
కలుగును. అట్లే కేసటుండా, నీవును నీప్రియను త్వరలోనే
పొందుదువు.

ఇట్లు యజ్ఞస్వామి పలుకఁగా అతనియింటనే కందర్ప
సుమనఃకేసటులు కొంతకాల ముండిరి. అనంతరను వారు స్వ
దేశమునకుం దరలి ఒకనాఁడడవిం జొచ్చి అందు అడవియేనుఁగు
పైకొనఁగా ఆగందరగోళములో ఒంటొరుల నెడఁబాసి చెదరి
పోయిరి. వారిలో కేసటుఁడు దుఃఖతుఁడై ఒంటరిగా పోవుచు
క్రమక్రమముగా కాశి చేరి అట కందర్పుం గలసెను. అంత నత
నిం దోడ్కొని కేసటుఁడు తనతావునకు పాటలీపురమునకుం
బోయెను. ఇతనిరాకకు తల్లిదండ్రులు కరము సంతోషించిరి.
అట మిత్త్రు లిరువురును కొంతకాల ముండిరి. కేసటుఁడు
తల్లిదండ్రులకు కందర్పునివృత్తాంతమువఱకును తనరూపవతీ
వివాహవృత్తాంతమును వర్ణించెను.

ఈలోపల సుమన ఏనుఁగునకు వెఱచి పలాయితయై
అడవిలో లోఁతునకుం బోయెను. అంత నామెకు సూర్యాస్త
మయ మాయెను. 'హా! హా! ఆర్యపుత్త్రి, అయ్యో నాయ
నా, అయ్యో అమ్మా,' అని చీఁకటి పడినకొలఁదియు ఆమె
యేడ్చుచు నొకచో దావాగ్ని గని అందు పడం గడంగెను.
ఇంతలో కందర్పుని నభిమానించిన యామోగినులు ఆరెండవ

యోగినీచక్రమును జయించి తమతాఖ్యనకు దేవళమునకుం బో యి అట తమజ్ఞానప్రభావంబున కందర్పునివృత్తాంతంబును ఆతని భార్య అడవిలో చెదరి యేకాకిని యై యుండుటయు నెఱింగి యిట్లు, ఆలోచించుకొనిరి, 'కందర్పుఁడు మగవాఁడు, ధీరుం డు, కావున ఎట్టులేనియు తనమనోరథమును సాధించుకొనును. ఆతనిభార్య అడవిలో నొంటరి యైనది. నిక్కముగా బెగ్గడిల్లి ప్రాణములం గోలుపోవును. కావున నామెను గొనిపోయి రత్న పురంబున కందర్పుని తండ్రికడ వదలుదము. అచట నామె తన సవతితోఁగూడ నుండును.' ఇట్లాలోచించుకొని ఆయోగినులు ఆకాన కేఁగి సుమనం గొనిపోయి రత్నపురంబున వదలిరి. రా త్రి వేగఁగానే సుమన ఆపురంబునం గ్రుమ్మరుచున్నదై జనులు పరుపుపరుపునం బోవుచు 'అదె కందర్పుఁ డనుబ్రాహ్మణుని భార్య పతివ్రత యనంగవతి, పతి యెటకో పోఁగా, వచ్చునను నాశచేత కొంతకాలము నిరీక్షించినదై, అతఁడు రానందున ఆశయెడలి అగ్నిప్రవేశము సేయునదియై వచ్చియున్నది. అత్త యు మామయు దుఃఖితులు కూడ వచ్చి యున్నారు.' అని చెప్పుకొనుచు నుండఁగా విన్నదై తానును ఆసాదకడకుఁ జని అ నంగవతిని 'ఆర్యా, సాహసము సేయకు, నీపతి బ్రతికియున్నాఁ డు.' అని నివారించి ఆతనివృత్తాంతమును ఆమూలముగా చెప్పెను. కందర్పుఁడు తన కిచ్చినయుంగరమును చూపెను. అంత నందఱును ఆమెమాట సత్య మని యంగీకరించి సంతో

పించిరి. అంతట కందర్పునితండ్రి సంతుష్టురాలి నసంగవతిని ఆసుమనను ఇద్దఱను సత్కరించి సంతసంబున నింటికిం గొనిపోయెను. ఇంతలో కందర్పుఁడు సుమనను వెదకుటకై దేశములు ద్రిమ్మరువాఁడై వలదని వారించుచున్న కేసటునితోఁ జెప్పకయే వెలువడెను. అతఁడు పోయినయనంతరము కేసటుఁడును రూపవతి లేమిచే దుఃఖితుఁడై తల్లిదండ్రుల కెఱిఁగింపకయే యిలు వెడలి ఆమెను వెదకుచు దేశములు ద్రిమ్మరుచుండెను. కందర్పుఁడు దేశములు తిరుగుచు దైవవశంబున రూపవతిని కేసటుఁడు పెండ్లియాడిన యానగరమునకు వచ్చెను. అచట జనుల కోలాహలమును విని ఒకని నడిగెను. వాఁడు 'అయ్యా, రూపవతి భర్తను కేసటుని గానమిచే దుఃఖితురాలై ప్రాణత్యాగమునకు సమకట్టినది. అందుల కలకల మిది; ఆవృత్తాంతమును వినుము.' అని రూపవతికి సంబంధించినంతవఱకు కేసటోద్వాహమును రాక్షసభంగమును వర్ణించి వెండియు ని ట్లనియె.

అయ్యా అనంతరము కేసటుని వంచించి ముసలి బ్రాహ్మణుఁడు రూపవతిని తనకొడుకునకై హరించి పయనమాయెను. ఆమెను పెండ్లియాడిన కేసటుఁ డేమాయెనో తెలియరాదు. దారిలో కేసటుని గానక రూపవతి వృద్ధబ్రాహ్మణుని 'ఏమి యిది! యెల్లవారును నడచుచున్నారు, ఆర్యపుత్త్రుఁడు మాత్ర మగపడఁ డేమి?' అని యడిగెను. అందుల కాతఁడు

తనకుమారునిం గానిపించి 'పుత్త్రి, వీఁడుగో నాకుమారుఁడు నీభర్త, చూచుకొమ్ము.' అనెను. అంతట రూపవతి కోపంబు దీపింప నచటివృద్ధులను 'ఈకురూపుఁ డెట్లు నాభర్త? నన్ను నిన్న పెండ్లియాడిన నాపతిం గాననేని నిక్కముగా ప్రాణము లు విడెద.' అని పలికి అన్నపానములు మానివేసెను. అంత వృద్ధవిప్రుఁడు రాజభయంబునం జేసి ఆమెను గొనిపోయి పుట్టి నింటికే తండ్రికడకు పంపినాఁడు. అచట నామె వృద్ధవిప్రుని మాయాప్రయోగమును తెలుపఁగా తండ్రి ఖేదపడి 'అమ్మా, నిన్ను పెండ్లియాడినవాఁడు ఎవఁడో ఎట్లు ఎఱుంగ నగును?' అని యడిగెను. 'నాయనా, నాపతి పాటలీపురమువాఁడు, దేసటుఁ డను బ్రాహ్మణుని కుమారుఁడు, తనపేరు కేసటుఁడు. ఇట్లని నేను రాక్షసుని మాటవలన నెఱంగితిని.' అని పల్కి యామె తనపతికిని రాక్షసునికిని జరిగినవృత్తాంతమును సంపూర్ణముగా వర్ణించెను. అంత నామెతండ్రి పోయి చచ్చిపడియున్న రక్కసుని గాంచి వచ్చి నమ్మకమై ఆదంపతుల సత్త్వమునకు సంతోషించెను. పతి మరల దొరకు నని ఆశ చెప్పి కొమారితను ఓదార్చి తండ్రి కేసటునితండ్రికడకు పాటలీపుత్త్రమునకు వెదక మనుష్యులను బంపెను. వారు పోయి చిరకాలమునకు వచ్చి యిట్లనిరి. "మేము పోయి పాటలీపురంబున దేసటునిం గంటిమి. నీకుమారుఁడు కేసటుఁ డేఁడి అని యడిగితిమి. అంత దేసటుఁడు ఏడ్చుచు, 'అయ్యా, నాకుమారుఁడు కేసటుఁ

డిక్కడ లేఁడు, వాఁడు వచ్చి తనతోఁ గూడ వచ్చిన కందర్పుఁ డను చెలికాఁడు వెడలి పోఁగా తానును రూపవతీవిరహాకారణం బున మాతోఁ జెప్పకయే పోయినాఁడు.' అని యుత్తర మిచ్చెను. విని మేము మరలి యిట కేతెంచితిమి." ఇట్లు వెదకఁ బోయినవారు వచ్చి తెల్పఁగా రూపవతి తండ్రితో నాయనా, ఆర్యపుత్త్రుఁడు నాకు దొరకఁడు, కావున నేను అగ్నిప్రవేశము చేసెదను. భర్తను బాసి, నాయనా, నేను ఎంతకాల ముందును!' అని వాక్రుచ్చెను. ఆమెనిశ్చయమును మార్పను తండ్రివలనం గాకపోయెను. ఆమె యిపుడు వెడలి వచ్చి అగ్ని నుఱుక జతనపడి యున్నది. ఈమెచెలికత్తె లిరువురు తామును అగ్నిప్రవేశము సేయ వచ్చియున్నారు. ఒకతెపేరు శృంగారవతి, రెండవది అనురాగవతి. పూర్వము రూపవతీవివాహం బున ఈ యిరువురును కేసటునిసొబగుం గాంచి కాముబారిం బడి కేసటుని తమకుం బతినిగా సంకల్పించికొనియుండిరిగదా. ఇందుల కయ్యా యీజనకోలాహలము.—

ఇట్లు ఆపురుషుఁడు తెలుపఁగా కందర్పుఁడు వారిసొదల కడకుం బరువునం బోయి దూరమునుండియే కలకలమును నివారించి వడివడిం దఱిసినవాఁడై అట నగ్ని నర్చించుచున్న రూపవతితో 'అమ్మా, ఏల సాహసము చేసెదవు? నీపతి కేసటుఁడు బ్రతికియున్నాఁడు, అతఁడు నామిత్త్రుఁడు, నాపేరు కందర్పుఁడు.' అని వచించి ముసలిబ్రాహ్మణుఁడు మాయచేసి

ఓడలలో నెక్కించి కొనిపోవుట మొదలుగా కేసటవృత్తాంత మెల్లను వర్ణించెను. దాన నమ్మకము కుదిరి రూపవతి తానును ఆచెలులును సంతోషించి తండ్రియింటికిం బోయెను. కందర్పుడును రూపవతీజనకుని వేఁడికోలున సురక్షితుఁడై సూపచరితుఁడై యాతనియింట నిలిచెను. ఇంతలో కేసటుఁడు దేశములు ద్రిమ్మరుచు రత్నపురము చేరెను. అటఁగదా కందర్పునియింట దద్భార్య లిరువురు నున్నారు. ఇతఁడు వీథి నేఁగుచుండగా మేడనుండి కందర్పభార్య సుమన చూచి హర్షంబున నత్తమామలతో 'ఆర్యపుత్రునిమిత్రుఁడు కేసటుఁడు వీఁడుగో వచ్చినాఁడు, ఈయనవలన నొకవేళ ఆర్యపుత్రునివార్త తెలియును, ఈయనను ఈక్షణమే పోయి తెచ్చి సత్కరింపుఁడు.' అని విన్నవించెను. అత్తమామ లోనగువారు పోయి వృత్తాంత మావేదించి కేసటునిం దెచ్చిరి. కేసటుఁడును వచ్చి సుమనను గాంచి సంతోషించెను. విశ్రాంతుఁడై కేసటుఁడు వార డుగఁగా అడవియేనుఁగు కలగుండుపెట్టుట మొదలుగా కందర్పునియు తనయు చరిత్రమును వక్కాణించెను. అట సత్కృతుండై యతఁడు కొలఁదిదినము లుండఁగా పురుషుఁ డొకఁడు కందర్పునివలననుండి జాబు కొనివచ్చెను. 'కందర్పునిచెలికాఁడు కేసటుఁ డనునాతఁడు ఎచట రూపవతి యనునామెను పెండ్లియాడెనో అచట నిపుడు కందర్పుఁ డున్నాఁడు, రూపవతియు నున్నది.' అని యాజాబు తెచ్చినవాఁడు చెప్పెను.

జాబులోఁ గూడ నట్లే యుండెను. అంతట కందర్పుని తండ్రికి కేసటుఁడు తనరూపవతీవివాహవృత్తాంతమును వర్ణించెను. అంత నాతండ్రి పండువుచేసి మఱునాఁడు కందర్పునిం దోడి తెచ్చుటకు దూతను, ప్రియుం గలసికొనుటకు కేసటుని పంపెను. కేసటుఁడును లేఖహారునితోఁగూడఁ దరలి తనభార్య రూపవతి తండ్రియింట నున్న తావునకుం బోయెను. అట కేసటుఁడు సోత్సవను రూపవతని సంతాప మెడలించు మేఘుఁడు చాతకాంగనంబోలె సంభావించెను. చెలికానిం గందర్పునిం గలసికొని కరము హర్షించెను. రూపవతి ప్రేరింపఁగా కేసటుఁడు ఆపూర్వోక్తకన్యలను ఆమెచెలికత్తెల నిరువురను వివాహమాయెను. అనంతరము రూపవతిని, ఆయనురాగవతీశృంగారవతులను తోడ్కొని కందర్పు నామంత్రించి కేసటుఁడు తన దేశమునకుం బోయెను. కందర్పుండును దూతతోఁగూడ రత్నపురంబునకుం బోయి సుమనోనంగవతులను బంధువులను కలసికొనెను. ఇట్లు తమకాంతలను రూపవతీసుమనలను బొంది తమతమదేశమునకుం బోయి కేసటకందర్పులు భోగము లను భవించుచుచు సుఖముండిరి.

ఇవ్విధమువున విరోధి యగువిధి యెడఁబాపినధీరసత్త్వులు మరల ప్రియులతో సమాగమ మొంది అవధి తెలియని విషమదుఃఖములను దాఁటి సేమ మొందుదురు. కావున చెలికాఁడా, త్వరగా లేలెమ్ము, పోయి వెదకుదము, నీభార్యయు

నొకవేళ నీకు దొరకును, దైవగతి యెవని కెఱుక? నేనే మృతిఁజెందినభార్యను మరల సజీవనుగాఁ బొందితిని.—ఇ క్షేమిత్రుఁడు ఈకథ చెప్పి నన్ను, ప్రోత్సాహపెట్టి నాతోఁగూడ రాఁగా, నేను తిరుగుచు ఈచోటికి వచ్చి యిట క్రీడగజేంద్రములం గాంచితిని. అందు గజేంద్రము నాప్రియను, అదేమి వింతయో, వెలిఁ గ్రక్కి వెండియు మ్రింగివేయుం గాంచితిని. అది మొదలు, ఆయేనుంగును వెదకుచుంటిని, అది గనఁబడలేదు, నాసుకృతవశంబున ఫలినవారిపాదము లగపడినవి.

ఇ క్లానణిక్ష్వత్త్రుఁడు చెప్పుకొనఁగా విక్రమాదిత్యమహారాజు గజసంహారలబ్ధను ఆతనిభార్యను సుందరాంగిని తెప్పించి యాతని కిచ్చెను. ఈవిచిత్రసమాగమమునకు వా రిరువురు సంతోషాశ్చర్యంబులపాలై ఒకరివృత్తాంతము నొకరితో చెప్పుకొని శ్రీవిషమశీలసార్వభౌమకీర్తిస్తుతిముఖరితవదను లైరి.

5-వ తరంగము.

అంతట విక్రమాదిత్యమహారాజు ఆవణిక్పుత్త్రునితోఁగూడ నున్నమిత్త్రుని బ్రాహ్మణుని 'ఆర్యా, నీవు మృతి నొందిన భార్యను మరల సజీవనుగాఁ బొందినట్లు వచించితివే, ఆకథ యెట్లో వివరముగాఁ జెప్పుము.' అని యడిగెను. ఆతఁడు కౌతుకమేని విను మని యిట్లు చెప్పఁదొడంగెను.—నేను బ్రహ్మస్థలమునన గ్రహారము వాఁడను, బ్రాహ్మణుఁడను, నాపేరు చంద్ర

స్వామి, నాకు ఇంట రూపవంతురాలు భార్య యున్నది. ఒకప్పుడు నేను మాతండ్రిపంపున పనిమీఁద గ్రామాంతరము పోయియుండఁగా భిక్షార్థము కాపాలికుఁ డొకఁడు వచ్చి నాభార్యం గాంచెను. వాఁడు గాంచినమాత్రాన నాప్రేయసి జ్వరము వచ్చి మృతి నొందెను. అంతట బంధువులు రాత్రివేళ శ్మశానమునకుం గొనిపోయి సొదయం దుంచి నిప్పంటించిరి. సొద ఇంక మండుచుండఁగానే గ్రామమునుండి నేను వచ్చితిని. బంధువులు ఏడ్చుచు జరిగినవృత్తాంతమును నాకుం జెప్పిరి. అంత నేను సొదకడకుం బోయితిని. ఆసమయంబున భుజముపై మంచపుంగోటెని నర్తింపించుచు, ఢమరుకవాద్యమును మ్రోగించుచు నటకు కాపాలికుఁడు వచ్చి సొదపై బూడిద రవంత చల్లెను. దాన నామంట చల్లారి అందునుండి అక్షతశరీర నాభార్య లేచెను. కాపాలికుఁడు తనసిద్ధిప్రభావంబునంజేసి తనవెంట వచ్చుచున్న నాభార్యను దోడ్కొని త్వరత్వరగా నడచెను. నేనును వెంటనే పోవుచుంటిని. వాఁడు గంగయొడ్డున నొకగుహ కేఁగి అందు మంచపుంగోడు నేలనుంచి సంతోషంబున ఆలోనికన్యక లిరువురతో 'తెచ్చుకొనియు మిమ్ము ఎవతె లేనందున నేను కవయలేదో ఆసుందరి యిదె నాకు హస్తగత మైనది, నాప్రతిజ్ఞ యిప్పటికి నెఱవేఱినది.' అని పలికి నాభార్యను వారికిం గానిపించుచుండఁగా నేను వానిమంచపుంగోడ్ని గంగలోఁ బాఱవైచితి, 'ఓరి కాపాలికుఁడా, నాభార్యను

హారింప నుద్యుక్తుఁడవు నీవు ఇఁక నుండవు'. అని మంచపుఁ గోటిసిద్ధియెడలిన యాకాపాలికుని ఆక్షేపించితిని. వాఁడును మంచపుంగోటిని వెదకి కానక శకుఁడు పలాయనపరాయణుఁ డాయెను. నేను వింట విసము పూసినకోలం గూర్చి యేసి వానిం బరిమార్చితిని. పాపసిద్ధిసంతోషముననై శివాగమము నభినయించుపాషండులు మున్నె పతితు లయ్యును వెండియు నిట్లు పడుదురు. అంతట నేను నాభార్యను ఆకడనుకన్నియల నిరువురను తోడ్కొని ఇల్లుసేరితిని. బంధువులెల్ల నాశ్చర్య పడిరి. అచట నాకన్యలు నే నడుగ తమవృత్తాంతము నిట్లు పల్కిరి. 'ఆర్యా, మేము కాశీపురిలో రాజునకును సార్థవాహునికిని తనయలము. నీభార్యను హరించిన సిద్ధియుక్తిచేతనే ఈకాపాలికుఁడు మమ్ము హరించినాఁడు. అదూషితలము మేము ఇపుడు నీప్రసాదంబున ఈపాపాత్మునివలననుండి విడుదల నొందితిమి?' ఆవృత్తాంతము విని నేను ఆమఱునాఁడు వారిని కాశికిం గొనిపోయి బంధువుల కప్పగించి వృత్తాంతముం దెల్పితిని. అటనుండి మరలి వచ్చుచు దారిలో నితని భార్యావియోగిని వణిక్కుమారుని కలసి యిచటికి వచ్చితిని. కాపాలికునిగుహలో దొరకిన మైపూఁతవలన నాదేహమున ఎంతకడిగినను పోక యీనెత్తావి గమగమ వల్చుచున్నది. ఈతీరున మృతిఁజెంది బ్రతికివచ్చిన నాకాంతను నేను మరల పొందితిని. —

ఇట్లు బ్రాహ్మణుఁడు చెప్పఁగా విని విక్రమాదిత్యమహారాజు అతనిని ఆవణిక్కుమారుని ఇరువురను సత్కరించి పంపెను. అనంతరము విక్రమాదిత్యుఁడు గుణవతీచంద్రవతీమదనమంజరులను రప్పించి వారితోఁగూడ తనదండుం గలసికొని ఉజ్జయినీనగరమునకుం బోయెను. అచట గుణవతీచంద్రవతులను వివాహమాయెను. విశ్వకర్మదేవాలయమందు తాను స్తంభమందుఁ గాంచినప్రతిమను స్మరించి ఆప్రతిమ యెవతెదో ఆకన్నియను బడయువాఁడై తజ్జనకుఁ డగుకళింగసేనరాజుకడకు దూతను పంపుమని ప్రతీహారుని కానతి వచ్చెను. ప్రతీహారుఁడు సువిగ్రహుఁ డనుపేరిదూతను రాజుమ్రోలనే సందేశము కఱపి పంపెను. దూతయు కళింగదేశమునకుం జని కళింగసేనుని సందర్శించి యథోచిత మిట్లు వక్కాణించెను:—"భూపాలా, నీకు శ్రీవిక్రమాదిత్యమహారా జిట్లు ఆనతిచ్చుచున్నాఁడు; 'నీవెఱుఁగుదువుగదా, భూమిలో రత్న మేదో అది మమ్ముం జెందవలసినదని, నీకడ కన్యారత్న మున్నది, దానిని మాకు సమర్పింపుము, మాప్రసాదంబున నిష్కంటకముగా చిరకాలము రాజ్య మేలుకొమ్ము.' అని." అంత నా రా జిట్లు బదులు పల్కెను. 'ఎవ రీవిక్రమాదిత్యుఁడు మ మ్మిట్లాజ్ఞాపింపను? మదాంధుఁడు మావలన కన్యను కానుక గోరుచున్నాఁడు, చెపుము జుమా వీఁడు?' అందులకు దూత వెండియు 'ఓయి కళింగరాజా, నీవు సేవకుఁడ వయ్యును నీదొరవిషయంబున నిట్లు బీర

సంవత్సరము రాఁగా ఆతనిభార్య దీర్ఘవిరహకాతరయై దేశాం
తరమునుండి ఆతనికి జాబు పంపినది. వీరచర్యాగతుఁడై రాజు
చాటుననుండి వినుచుండఁగా కృష్ణశక్తి దీపముకడ జాబులోని
యీవాక్యమును చదివెను. 'నాథ, నీవు లేనితఱిని, కఠినహృ
దయురాలనైన నావేఁడినిట్టూర్పులు నిరంతరము వెలు
వడుచున్నవి గాని ప్రాణములుమాత్రము వెలువడవు.' ఇట్లు
మాటిమాటికి కార్పటికుఁడు చదువుకొనుచుండ మహారాజు
విని నగరు సొచ్చి యిట్లు తలపోసెను. 'ఇతనిభార్య బెగ్గడిల్లి
యున్నది. ఇతఁడును కార్పటికవ్రతంబునం జేసి కష్టం గ్లేశ మొం
దినాఁడు, ఈపంద్రెండవయేఁడు ముగిసినంత తనకార్యము నెఱ
వేఱనిచో ప్రాణములు విడుచును, కావున ఇతనివిషయమున
నింక నేను విలంబము సేయఁగూడదు.' ఇట్లాలోచించుకొని
రాజు ఆక్షణమే దాసిని పంపి కార్పటికుని రావించి శాసనము
వ్రాయించి యిట్లాదేశించెను. 'కల్యాణుఁడా, ఓంకారపీఠమా
ర్గంబున నుత్తరదిశకుం బొమ్ము. అట ఈశాసనంబున నే నిచ్చిన
గ్రామము ననుభవింపుము. దానిపేరు ఖండవటకము, అడు
గుచుం బోయి దానిం జేరుము.' విక్రమాదిత్యుఁడు ఇట్లు
ఆదేశించి శాసన మతని కిచ్చెను. కార్పటికుండును తనయనుచ
రులకుం జెప్పక యారాత్రియే వెడలిపోయెను. 'లజ్జాకర
మయిన యొక గ్రామముచే నాకిం కేటిజిగీష? అయినను దొరయా
జ్ఞను జరుపవలసినది.' అని తలపోయుచు సంతుష్టి లే[illegible] నడ

చుచు కృష్ణశక్తి యోంకారపీఠమార్గంబునం బోయి యరణ్యము సొచ్చి అందు పలువురు కన్నియలు ఆడుకొనుచుండఁగాఁ గాంచి 'ఓకన్యలారా, ఇట నెక్కడనేని ఖండవటక మని గ్రామ మున్న దేమో యెఱుఁగుదురా?' అని యడిగెను. 'మే మెఱుఁగము, ఇంక ముందటికిం బొమ్ము, ఇచటికి పదియామడలదూరమున మానాయన యున్నాఁడు, ఆయన నడుగుము, ఒకవేళ ఆగ్రామమును ఆయన యెఱింగియున్న నుండవచ్చును.' ఇట్లు వారు పలుకఁగా కార్పటికుఁడు అట్లే పోయి వారితండ్రిని రాక్షసుని భీషణాకారునిం గాంచి 'ఓయి కల్యాణుఁడా, ఇట ఖండవటక మెచటనో చెప్పుము.' అని యడిగెను. రక్కసుఁడు కార్పటికుని ధైర్యముచే మోహితుఁడై యిట్లనియె. 'అయ్యా, నీ కక్కడ ఏమి పని? అది చిరకాలమునుండి పాడుపడియున్నది. అయినను బోయెదవేని, విను, ఈదారి ముందు రెండుగాఁ జీలును, అందు నీవు ఎడమదారిని పోదువేని ఖండవటకమున ఉన్నతప్రాకార రమణీయ మగురాజవీథి కేగుదువు.' రక్కసుఁ డిట్లు పలుకఁగా కృష్ణశక్తి యారాజవీథిం జొచ్చి పాడుపడి భయంకరంబై యున్న యాదివ్యహర్మ్యనగరముం బ్రవేశించెను. అందు ఏడుప్రాకారములలోపల నున్న రాజమందిరముం బ్రవేశించి, అందు మణికాంచనమయ మగున మేలిమేడ నెక్కి, అట రత్నసింహాసనముం గాంచి దానం గూర్చుండెను. అంతలో బెత్తము కేలం బూని రక్కసుఁడు వచ్చి యాతనిని 'ఓయి మనుష్యుఁడా, ఇట

రాజాసనమున నీవు కూర్చున్నావేమి?' అని యదలించెను. ఆమాట విని కృష్ణశక్తి తెగువతో 'నేను ఇచట దొరను. మీరు నాకు పన్నుగట్టుకాండ్రులు. నన్ను విక్రమాదిత్యదేవుఁడు నాకు శాసనపూర్వకముగా నిచ్చినాఁడు.' అని బదులాడెను. ఉత్తరము విని శాసనమును గని ఆరక్షకుఁడు ఆతని పాదములకు మ్రొక్కి 'నీవు ఇచట రాజవు, నేను నీప్రతీహారుఁడను. విక్రమాదిత్యదేవునియాజ్ఞకు ఎచటను తిరుగులేదు.' అని పల్కి ప్రకృతుల నెల్లను రప్పించెను. అంతట మంత్రులు వచ్చిరి, రాజపరివారము వచ్చినది. చతురంగబలముతో ఆనగరము నిండినది. ఎల్లవారివలనను మ్రొక్కులంది కార్పటికుఁడు రాజోపచారములతో స్నానాదిక్రియలు నెఱవేర్చెను. అట్లతఁడట రాజై 'అహాహా, విక్రమాదిత్యమహీపాలునిప్రభావ మేమో అవాఙ్మనసగోచరముగా నున్నది, ఆప్రభునిగాంభీర్యమహిమ అపూర్వముగా నున్నది, ఇట్టియీరాజ్యము నిచ్చి గ్రామ మని పేర్కొనెనే గదా!' అని అబ్బురపడి తలపోయుచు రాజ్యమేలుచుండెను. అతనిచెలికాండ్రను విక్రమాదిత్యుఁడు ఉజ్జయినిలో పోషించుచుండెను. కొన్నిదినముల కనంతరము కార్పటికరాజు ఉత్కంఠితుఁడై సేనాభరంబున భూమి గ్రక్కదల విక్రమాదిత్యమహారాజు పాదములకు ప్రణామంబు సేయం దరలి వచ్చెను. వచ్చి పాదానతుఁడైన యాకార్పటికరాజుతో విక్రమాదిత్యుఁడు 'నీకు జాబు వ్రాసినభార్యనిశ్వాసములను

పోయి వారింపుము.' అని హెచ్చరించెను. ఇట్లు రాజు హెచ్చరించి పంపఁగా నాతఁ డాశ్చర్యపడి సఖులతోఁ గూడ నిజదేశంబునకుం బోయి దాయాదులం దఱిమి చిరోత్కంఠితను భార్యను ఆనందాంబుధి నోలలార్చి ఉత్కృష్ట మయినరాచసిరి ననుభవించు చుండెను.

ఇట్టి యద్భుతచరిత్రమువాఁడు ఆ విక్రమాదిత్యమహారాజు ఒకనాఁడు పైకి నిక్కఁజూడుచుకొనియున్న వెంట్రుకలతోడి యొకబ్రాహ్మణునిం గాంచి 'ఓ బ్రాహ్మణుఁడా, నీ వేల యి ట్లయితివి?' అని యడిగెను. అంత నాబ్రాహ్మణుఁడు మహారాజుతో తనవృత్తాంతము నిట్లు వర్ణించెను.— పాటలీపురంబున మహాగ్నిహోత్రి అగ్నిస్వామి యని బ్రాహ్మణుఁ డుండెను, నేను ఆయనపుత్త్రుఁడను దేవస్వామిని. నేను దూరదేశమున నొకబ్రాహ్మణకన్యను పెండ్లి యాడి చిన్నపిల్ల యయి నందున తండ్రియింట నే యుంచితిని. జవ్వని యైనంతట దానిం దెచ్చుటకు ఒకసేవకునిం దోడ్కొని గుఱ్ఱ మెక్కి మామ యింటికిం బోయితిని. మామ నన్ను సత్కరించి నాభార్యను గోడిగ నెక్కించి ఒకచేటికను తోడిచ్చి నాతోఁగూడ పంపెను. మేము సగముదారి వచ్చినంతట నాభార్య గోడిగను దిగి నీరుద్రాగుట కని చెప్పి ఏటియోరకుం బోయెను. ఎంతసేపటికిని మరలి రానందున, చూచి రమ్మని నాసేవకునిం బంపితిని. వాఁడును ఎంతసేపటికిని రాకపోఁగా, దానిచేటికను గోడిగం

గావ నిలిపి నేను స్వయముగానే పోయితిని. నేను పోయి చూడఁగా నాభార్య నాసేవకుని భక్షించి అస్థిమాత్రావశిష్టు నిం జేసి రక్తమున దొప్పఁదోగుచున్న మోముతో భయంకర ముగా నుండెను. దానిం గని నేను భయపలాయితుండనై గోడిగ కడకుం బోఁగా చేటిక గోడిగను భక్షించియుండెను. అంతట నేను పలాయితుండనైతిని. ఆభయంబువలం జేసి నాకు ఈయూర్ధ్వరోమకేశత్వము కలిగినది, భయంబును హృదయము నుండి మాయలేదు. ఇవ్విషయంబున ఏలినవారే నాకు గతి.—

ఇట్లాబ్రాహ్మణుఁడు చెప్పుకొనఁగా విక్రమాదిత్యదేవుఁడు తన దానచే నాతనిభయముం బోఁగొట్టెను. 'అహాహా, సాహసికు రాండ్రకు స్త్రీలకు విశ్వాసము లేదు గదా!' అని రాజు పలుకఁగా నచట నొకమంత్రి యిట్లనియె.—దేవా, దుర్జాత లయిన స్త్రీలు అట్టివారే; అందులకీ నిదర్శనమును అగ్నిశర్మ యనుబ్రాహ్మణునికథను ఏలినవారు వినలేదా?

ఈనగరమందే సోమశర్మ యనుబ్రాహ్మణునికి అగ్నిశర్మ యని కుమారుఁడు కలఁడు, ఆతఁడు తల్లిదండ్రులకుఁ బ్రాణస ముఁడు, మూర్ఖుఁడు, ఏవిద్యయు తెలియనివాఁడు. వర్ధమాన పురమున నొకబ్రాహ్మణకన్య నాతఁడు వివాహమాయెను. చిన్న పిల్ల యని దానిని తండ్రి ధనవంతుఁడు పంపక ఇంటనే యుంచు కొనెను. ఆబాలకు యౌవనము వచ్చినంతట అగ్నిశర్మను తల్లి దండ్రులు, 'పుత్రా, ఇంకను నీభార్యను కొనిరావేమి?' అని

హెచ్చరించిరి. ఆమాట విని వారితో చెప్పకయే యా మూర్ఖుఁడు అగ్నిశర్మ ఒంటరిగా భార్యకడకు బయలువెడలెను. ఇట్లు తరలఁగానే వానికి కపింజలము కుడి కేఁగెను, దక్షిణాన్నై నక్క వామమే కూయుచుండెను. ఆమూర్ఖుఁడు అందఱకు చల్లగా బ్రదుకుము చల్లగా బ్రదుకు మని దీవించెను. ఆమూర్ఖతకు శకునదేవత అదృశ్యగా నుండి నవ్వెను. వాఁడు మామ యింటికి పోయి ప్రవేశించుచుండఁగా కపింజల మెడమ కేఁగెను, శివయు అశివంబు పల్కుచు వామ యాయెను. వెండియు నాతఁడు చల్లగా బ్రదుకు మని దీవించెను. అంతట శకున దేవత 'అయ్యో! వీఁ డెంతమూర్ఖుఁడు! అశుభమును శుభ మని సంతసించుచున్నాఁడు! ఆయశుభము సూచించువానిని దీవించుచున్నాఁడు! పాపము, వీని ప్రాణమును నేను గాచెదఁ గాక.' అని తలపోయుచుండఁగా వాఁడు ఇల్లు సొచ్చెను. మామ సంతోషించెను. 'ఏమి, ఒంటరిగా వచ్చితివి?' అని మామయు నితరులును అడుగఁగా 'ఇంట నెవ్వరికిం జెప్పక వచ్చితి' నని యాతఁ డుత్తర మిచ్చెను. అనంతరము ఆతనికి యథోచితముగా స్నానభోజనాదికములు గావించిరి, రాత్రి పడుకటింట నాతనికడకు అలంకరించి భార్యను బంపిరి. దారి నడకబడలికచే నాతఁడు మైమఱచి నిద్రపోయెను. అంతట భార్య తనయుపపతిని దొంగను కొఱుత నున్నవానిం గనఁ బోయెను. అది వాని దేహముం గవుంగిలింపఁగానే, అందుం

ప్రవేశించియున్న భూతము దానిముక్కును తెగఁగొఱికెను. అంత నది భయంబున నింటికిం బఱతెంచి విద్రదితుఁ డగుభర్త చేత ఒఱినుండి పెఱికినకత్తియొకటి పెట్టి బంధువుల కందఱకు వినంబడునట్లుగా 'అయ్యో అయ్యో! చచ్చితిని చచ్చితిని! ఇతఁడు నామగఁడు లేచి నిష్కారణముగా నాముక్కుఁ గోసివైచినాఁడు.' అని మొఱ్ఱవాఁగెను. అంత బంధువులు వచ్చి దానిముక్కు తెగియుండుటం గాంచి అగ్నిశర్మను దుష్టుగుడియ లంతో మోఁదసాగిరి. తెల్లవాఱఁగానే రాజుకడం జెప్పుకొని రాజాజ్ఞచేత నాతని వధింపుఁ డని నిర్దోష భార్యాద్రోహి యని చెప్పి తలారుల కప్పగించిరి. తలవరులు వానిని వధ్యభూమికిం గొనిపోయిరి. అంతట వానిభార్య చేసినరాత్రిచర్యను సాక్షిణిగా నుండినది శకునదేవత యిట్లు తలపోసెను, 'పాపము, అపశకునఫలము వీని కిది ప్రాప్తించినది, మఱి వీఁడు జీవ జీవ యని పలికినందులకు వీనిని నేను చావునుండి తప్పించెద.' ఇట్లాలోచించుకొని ఆదేవత మింటనుండి 'ఇతఁడు నిర్దోషుఁడు బ్రాహ్మణకుమారుఁడు, తలవరులారా ఇతనిం జంపఁదగదు. కొఱుత నున్న దొంగపండ్ల నడుమ ముక్కు ఇఱుకుకొని యున్నది పోయి చూడుఁడు.' అని పలికి ఆతనిభార్యరాత్రిచర్యను వెల్లడించెను. అంత తలవరులు పోయి అట్లే యుండుఁ గాంచి ఆతారాకాణచే ప్రతీహారముఖంబున ఆవృత్తాంతమును ఱేని కెఱింగించిరి. ఱేఁడు అగ్నిశర్మను విడిపించి యింటికిం

బంపి, ఆచెడిపను దానిబంధువులను దండించెను. స్త్రీలు ఇట్టివారు సుమా మహారాజ.—ఇట్లని మంత్రి వచింపఁగా విక్రమాదిత్యమహారాజు అది యట్లే యని యంగీకరించెను.

అంతట నట ఱేని చెంత నున్నమూలదేవుఁడు ధూర్తశిఖామణి యిట్టు లనియె. దేవా, కొందఱు చెడిప లున్నారని లోకములో పతివ్రతలే లేరన వచ్చునా! విషవల్లు లున్నవేని మావితీఁగ లుండవా? నేనే అనుభవించినయీకథను వినుఁడు. పూర్వము నేను శశితోఁగూడ నాగరకస్థాన మయినపాటలీపుత్త్రమునకు అందలి నెఱజాణతనముం గనవేఁడి పోయియుంటిని. అట ఊరివెలుపల కొలన నొకముసలిది వస్త్రము లుదుకుకొనుచుండఁగాఁ గాంచి 'ఇచ్చట పాంథు లెట బసచేయుదురు?' అని యడిగితిని. "ఇట జక్కవలు ఒడ్డునందును, మీలు నీటను, తుమ్మెదలు తామరలందును, బసచేయును, పాంథులబస నిందు నేఁ గని యెఱుంగను.' అని ముసలిది వక్రోక్తిగా నాకు ఉత్తరము చెప్పెను. నేను వెలవెలఁబోయి శశితోఁగూడ నగరములోనికిం బ్రవేశించితిని. అందు ఒకబాలుఁడు గడపకడ గిన్నెలో వేఁడిపరమాన్నముం బెట్టుకొని యేడ్చుచుండం గాంచి శశి 'ఎంతమూర్ఖుఁ డీపిల్లవాఁడు, ఎదుట పెట్టియున్న పరమాన్నమును భుజింపక వృథాగా ఏడ్చుచు శ్రమపడుచున్నాఁడు!' అనియెను. ఆమాట విని ఆబాలుఁడు కన్నులు తుడుచుకొని నవ్వుచు 'మూర్ఖులు మీరు, ఏడ్పువలన నాకు నేమిగుణ

ములు కలవఘ్రా ఎఱుంగరు. పరమాన్నము క్రమముగా చల్లఁబడి తీపెక్కును, నాకు శ్లేష్మ క్షయించును. ఏప్పవలన నాకు ఇవి గుణములు, నేను మౌర్ఖ్యముచేత ఏడువలేదు, మీరు గ్రామ్యులు మూర్ఖులు, అభిప్రాయము నెఱుంగరైతిరి,' అని బదులుపల్కెను. బాలుఁడిట్లు వచింపఁగా మా తెలియమికి మేము లజ్జపడి వింతపడి అటనుండి తొలఁగి అవలి కేఁగితిమి.

అట నొకవరకన్య తన పరివారము నేలనుండఁగా తాను మామిడిచెట్టుపలవ మీఁదం గూర్చుండి మామిడిపండ్లు కోయుచుండం గాంచి 'ఓకల్యాణీ, మాకును ఒకకొన్ని మామిడిపండ్లిమ్ము' అని యడిగితిమి. 'మామిడిపండ్లను మీరు వేఁడివానిని తినెదరా చల్లనివానిని తినెదరా?' అని యాకన్య మమ్ము నడిగెను. ఆయాశ్చర్యము నెఱుంగఁ గోరి నేను 'ముందుగా వేఁడిపండ్లను భుజింతుము, అనంతరము చల్లనిపండ్లను' అని యుత్తర మిచ్చితిని. అంత నాకన్నియ నేలను దుమ్ములో మామిడిపండ్లను పడవైచెను. వానిని మేము నోటిగాలితో ఊఁది దుమ్మొడలించి భక్షించితిమి. అంత నాకన్య పరివారసమేతముగా నవ్వి మాతో 'మొదట మీకు ఆ వేఁడిపండ్ల నిచ్చితిని,అని వేఁడివి గనుకనే మీరు నోటిగాలితో ఊఁది భక్షించితిరి. ఇపుడు చల్లనిపండ్ల నిచ్చెదను, వీనిని మీరు ఊఁదరు, వస్త్రము పట్టుఁడు.' అని పలికి మా వస్త్రములందు మరల కొన్ని పండ్లను వైచినది. వానిం బుచ్చుకొని వెలవెలం బోవుచు ఆతా

ప్రనుండి మే మవలి కేఁగితిమి. అట శశిని కడమసహచరులను ఉద్దేశించి నే నిట్లంటిని. 'ఈపిల్ల నెఱజాణ, దీనిని నేను అవశ్యము పెండ్లియాడవలయును. ఇది చేసినయపహాసమునకు ఈ ప్రతీకారము చేయనేని నాధూర్తత యేక నే మున్నది!' ఇట్లు నేను పలుకఁగా వారు దానితండ్రియిల్లు కనిపట్టిరి. మేము మఱునాఁడు మాఱువేషమున ఎఱుకవడక అతనియింటికిం బోయితిమి. అట నాకన్నియతండ్రి బ్రాహ్మణుఁడు వేదము పఠించుచుం బోయినమమ్ముం బిలిచి మీ రెవ రని యడిగెను. 'మేము మాయాపురినుండి విద్యకై యిట కేతెంచితిమి.' అని యుత్తర మొసంగితిమి. ఆబ్రాహ్మణుఁడు ధనికుఁడు మాతో 'అట్లు లేని, ఇటనే ఈనాలుగుమాసములు మాయింట నుండుఁడు, మీరు దూరదేశాగతులు, నాయం దనుగ్రహము సేయుఁడు.' అని వేఁడెను. 'బ్రాహ్మణోత్తమా, నాలుగుమాసములకడపట మాకోర్కి నెఱవేర్చెదవేని, నీకోరిక నిప్పుడు మేము నెఱవేర్చెదము.' అని వచించితిమి. 'నాకు శక్యమయిన వస్తువు నడుగుదురేని, నేను తప్పక యిచ్చెద.' నని యజ్ఞస్వామి యుత్తర మిచ్చెను. అంతట మేము అతనియింటనే నెలకొంటిమి. నాలుగు మాసములు నిండఁగానే 'అయ్యా, మేము పోయెదము, మున్ను మాకు నీవు ఇచ్చెద నని ప్రతిజ్ఞచేసిన ప్రకారము ఇపుడు మే మడుగుదాని నిమ్ము.' అని యడిగితిమి. 'ఏ మడిగెద రని యాతఁ డడుగఁగా 'మాలో ప్రధానునికి ఈ

కన్యను నీ వీయవలసినది' అని యడిగితిమి. అంత నాబ్రాహ్మణుఁడు తనమాటచే కట్టుపడ్డవాఁడై 'మీరు నన్ను మోసము చేసినారు, అయినను ఇందు దోష మేమి? ఈతఁడు గుణవంతుఁడు,' అని తలపోసి నాకు తనకన్యను యథావిధిగా దానము చేసెను. రాత్రి నేను పరుండుటకు నవ్వుచు పెండ్లికొమారితతో ఆవేఁడి మామిడిపండ్లు చల్లమామిడిపండ్లు నేమైన జ్ఞప్తినున్నవా ?' అని యడిగితిని. ఆమాట విని ఆనవాలుపట్టి యాసుందరి నాతో నవ్వుచు 'ఇట్లే గ్రామ్యులు నాగరకులచే మోసపోవుచుందురు' అనెను. అంతట నేను 'ఓసినాగరకురాలా, సుఖముండుము, గ్రామ్యుఁడను నేను ఇదె ప్రతిజ్ఞాపూర్వకముగా నిన్ను త్యజించిదూరదేశమున కేఁగెదను.' అని బెదరించితిని. అందులకు నాభార్యయు "నిక్కముగా నీకు పుట్టిననాకొమరుని చేత నిన్ను కట్టించి యిటకుం దెప్పింతును' అని ప్రతిజ్ఞ చేసెను. ఇట్లు మేమొండొరులతో ప్రతిజ్ఞలు పట్టితిమి. నాభార్య పెడమొగంబుగం బరుండినది. అది నిద్రించినలేటి దానిప్రేల నాయుంగర మిడివెలువడి నాసహచరులతోఁ గలసికొని దానిజాణతనము పరీక్షించువాఁడనై నానివాసమయిన యీయుజ్జయినీ నగరమున కేతెంచితిని.

ఆ బ్రాహ్మణకుమారియు వేకువ మేల్కాంచి నన్నుం గానక నాపేరు చెక్కిన యుంగరమును తనప్రేలం గాంచి 'ఆ తఁడు నన్ను త్యజించిపోయినాఁడు, ఇంతవఱకు అతని ప్రతిన

నతఁడు నెఱవేర్చుకొన్నాఁడు; నేనును చింత మాని నాప్రతిజ్ఞను పాలించుకొనవలయును. ఈయుంగరమున మూలదేవుఁడని పేరగపడుచున్నది. కావున నిశ్చయముగా మూలదేవుఁడని ప్రఖ్యాతుఁడైనధూర్తుఁ డితఁడే. అతఁడు ఉజ్జయినిలో నివసించు నని చెప్పుదురు. కాన యుక్తిగా నచటి కేఁగి నా కోరిక నెఱవేర్చుకొనియెదను.' అని సంకల్పించి, తండ్రితో 'నాయనా నాభర్త నన్ను ఆకస్మికముగా త్యజించి పోయి నాఁడు, అతనిం బాసి నే నెట్లు సుఖముందును! నేను తీర్థయాత్రలచే ఈపాడుదేహమును అలయించెదను.' అని టక్కు చేసి ఆతఁడొప్పుకున్నను కడఁకమెయి నొప్పించి అటనుండి ధనపరివారసమేతంబుగా బయలువెడలెను. లోకైకసుందరి యామె క్రమముగాఁ బోయి మహావిభవోత్తరం బగుబోగముదానివేషము దాల్చి ఉజ్జయినీనగరము సొచ్చెను. చేయవలసిన విషయంబుం గూర్చి పరివారమునకు గుట్టుగా ఏర్పాటు చేసి తనకు సుమంగల యని పేరు పెట్టుకొనెను. అచట 'కామరూపదేశమునుండి గణిక సుమంగల వచ్చియున్నది, ఎక్కువయీవికి భోగింప నలవడునది;' అని భృత్యులచే ప్రసిద్ధి సేయించెను. దేవదత్త యను పేరి గణికామతల్లి ఉజ్జయినీపురమున ఎదురువచ్చి సుమంగలకు రాజార్హమయినతనమందిర మొకటి ప్రత్యేకముగా బసకై యిచ్చినది. అం దున్న యాసుమంగలకు ముందుగా నామిత్రోమ శశి ఖ్యాతి విని తనవలన ఒకరాత్రికి

బాడిగ గొనవలసిన దని భృత్యముఖంబునం దెలిపెను. 'మా మాటచొప్పున ఏకాముకుఁడు నడచుకొనునో ఆకాముకుఁడు మాకడకు వచ్చును, మాకు బాడిగ అక్కఱలేదు, పశుప్రాయు లయిన యితరపురుషులతోను బని లేదు.' అని ఆభృత్యుని వలననే సుమంగల బదులువార్త పంపఁగా అంగీకరించి శశి రేమొగంబుననే దానియింటికిం బోయెను. అట తొలిద్వారము చేరి తన్నుం దెలుపుకొనెను. ద్వారపాలకుఁడు 'మంచిది మాస్వామిని మాటబడి నడచుకొనుము, నీవు స్నానముచేసియే వచ్చియున్నను, ఇట మరల స్నానము సేయుము, ఒండువగ నీ కిటం బ్రవేశము లేదు.' అనెను. శశి స్నానమున కొప్పుకొనెను. అంతట దాసీజనము వచ్చి యాతనికి నూనె యంటి నలుఁగులు పెట్టి చక్కఁగా స్నానమాడించిరి. దానం దొలిజాము గడచిపోయెను. ఇట్లు స్నానమై యాతఁడు రెండవ వాకిటికడ కేఁగఁగా, అట ద్వారపాలకుఁడు 'స్నాన మాడితివి సరియే, మఱి అలంకరించుకొమ్ము.' అనియెను. వల్లె యని శశి పల్కఁగా దాసీజనము వచ్చి రెండవజాము సయితము గడచి పోవువఱకు కై సేఁత లొనర్చుచుండిరి. శశి మూఁడవద్వారమునకుం బోఁగా ద్వారపాలకులు 'ఆర్యా, భోజనము గావించి లోనికిం బొమ్ము.' అని పల్కిరి. మంచి దని శశి పల్కఁగా, దాసీజనులు నానావిధాహారంబు లతని కొసంగుచు మూఁడవ జాము గడచువఱకు విలంబము గావించిరి. అంత నతఁ డెట్టి

కేలకు. నాలవవాకిటకడకుఁ బోఁగా నట ద్వారపాలకుఁడు 'గ్రామ్యకాముకుఁడా, మరలిపో, ఇట చీవాట్లుతినెదవు, గణికా నవసంగమమునకు నాలవజామఁటోయి కాలము?' అని బెదరించెను. మానిసిరూపెత్తినకాలముచేతనుం బోలె వాకిటి కావలివానిచే నిట్లు తిరస్కారము నొందినవాఁడై విగళిత చ్ఛాయుఁడై శశి వచ్చినదారినే యింటి కేఁగెను.

ఇట్లు సుమంగలానామధారిణినై గణికావేషంబున నుండి యాబ్రాహ్మణపుత్త్రి ఇతరులను పెక్కురను తన్ను వలచి వచ్చిన కాముకుల నెల్ల మోసపుచ్చెను. ఆ ప్రతీతి విని, మహారాజా, కుతూహలంబున నేను దూతం బంపి ఉత్తరము తెప్పించుకొని రాత్రి చక్కఁగఁ గై సేఁతలు సేసికొని దానిమందిరమున కేఁగితిని. ద్వారద్వారముకడ నున్నవారిని ధన మిచ్చి వశపఱుచుకొని త్వరగానే దానిపడుకటింటికడ కేఁగితిని. కాలమునకు వచ్చితినిగాన నన్ను అచటి ద్వారపాలకులు లోనికిం బోనిచ్చిరి. నేను లోని కేఁగి నాప్రియం గంటిని గాని, వేశ్యావేషముచే ఆనవాలు పట్టనేరనైతిని. ఆధూర్త నన్ను ఆనవాలుపట్టి వేశ్యయ పోలె ఎదురు వచ్చి కొనిపోయి మంచంబునం గూర్చుండఁ జేసి యుపచరించెను. ఆలోకైక సుందరితో ఆరాత్రి గడపి దాని యందు నాయనురాగమును నాటి దానియింటినుండి వెడలనేరనైతిని. అదియు నాయందు తన యనురక్తిం గట్టి యపుడు నాపజ్జం బాయదాయెను.

అట్లు అచటనే నే నుండ కొన్ని దినంబులకు సుమంగల గర్భిణి యాయెను, చనుమొనలు నల్లఁబాఱెను. అంత నాజాణ ఒకమాయజాబుం గల్పించి నాచేతి కిచ్చి 'నావార యగురాజు దీనిని నాకు వ్రాసినాఁడు, చదువుము, అనెను. నేను విప్పి యిట్లు చదివితిని. 'శ్రీకామరూపదేశమునుండి శ్రీమంతుఁడు మానసింహమహీపతి సుమంగల నిట్లు ఆజ్ఞాపించుట. ఏమి అటు నింతదీర్ఘకాల ముంటివి? దేశాంతరకుతూహలము మాని శీఘ్రముగా రావలసినది.' నే నిట్లు కమ్మ చదువఁగా సుమంగల నవ్వులునంబోలె 'నేను పోయెదను, నాపై కినియఁదగదు, పరవతిని గదా.' అని మిషపెట్టి తనపాటలీపుత్త్రమునకుం బోయెను. అనురక్తుఁడ నయ్యును పరాయత్త యని తలంచి నేను దాని ననుగమింప నైతిని.

ప్రియయు పాటలీపుత్త్రము చేరి కాలంబున పుత్త్రునిం గనియెను. ఆశిశువు క్రమముగా నెదిగి సకలకళలను నేర్చెను. పండ్రెం డేండ్లప్పుడు ఆ బాలుఁడు ఒకనాఁడు బాల్యచాపలంబునం జేసి తనయీడువానిని దాసీపుత్త్రుని తీఁగతో కొట్టెను. దెబ్బ తిని ఏడ్చుచు దాసేరకుఁడు కోపంబున 'నీయబ్బ యెవరో తెలియరాదు, నీవు నన్నుఁ గొట్టుచున్నావు, అమ్మ పరదేశముల సంచరింపఁగా ఎట్లో పుట్టినవాఁడవు' అని దూఱెను. అంత నాబాలుఁడు లజ్జితుఁడై యింటి కేఁగి తల్లిని 'అమ్మా, మానాయన యెవరు? ఎక్కడ నున్నాఁడు? చెప్పు

మనెను. అంత తన్మాత యాబ్రాహ్మణవృత్తిక్షణము చూచి 'నాపట్టీ, నీతండ్రి మూలదేవుఁ డనువాఁడు. నన్ను వదలి ఉజ్జయినికిం బోయినాఁడు.' అని చెప్పి బాలునికి తనవృత్తాంత మెల్ల వివరించెను. అంతట బాలుఁ డిట్లనియె:—'అమ్మా, అట్లయిన నేను పోయి ఆతనిం గట్టి తెచ్చెదను. నీప్రతిజ్ఞను తుద ముట్టించెదను.' బాలుఁ డిట్లు పల్కి తల్లివలన నా గుర్తులు తెలిసికొని ఈయుజ్జయినికి వచ్చెను.

ఇట నాఱింటకు వచ్చినవాఁడై అందు జూదమాడుచున్న నన్ను తల్లిచెప్పినగుర్తులవలనం గనిపట్టి నేన యని నిశ్చయము చేసికొని, ఱింతలో నివారినెల్ల జూదమాడి గెలువసాగెను. పసి బాలుఁడయ్యును మహాధూర్తుఁ డయి ఎల్లవారిని అబ్బురపుచ్చుచు జూదమున గెలిచినధన మెల్ల యాచకుల కిచ్చివేసెను. ఆబాలుఁడు రాత్రి వచ్చి తనయుక్తిచే నన్ను ఎత్తి దూదిరాశి మీఁద క్షణములో పరుండఁబెట్టి నాక్రింద నుండినమంచమును హరించెను. అనంతరము నేను మేల్కాంచి దూదిరాశిపై నే నుంటం జూచికొని నాక్రిందిమంచముం గానక లజ్జాహాసాశ్చర్యములపాలయితిని. అనంతరము, మహారాజా, నేను మెల్లగా బాజారునకుం బోయి అటనిటం దిరుగుచు ఆబాలునే ఆమంచమునే అమ్మఁజూపుచుండఁగాఁ గాంచితిని. వానిచెంత కరిగి 'ఈ మంచము నెంతవెల కిచ్చెదవు?' అని బేర మాడితిని. బాలుఁ డిట్లనియె. "ఓయిధూర్తశిరోమణీ, ఈమంచము వెలకు రాదు,

అపూర్వాద్భుతవృత్తాంతవర్ణనకు వచ్చుచు.' ఆమాట విని నేని ట్లంటిని.—'అట్లైన నేను నీకు అద్భుతముం జెప్పెద. నీవు దాని తత్త్వ మెఱింగి సత్య మని యొప్పుకొనవలయును. తత్త్వ మెఱుంగ నేరక నసత్య మని పల్కుదు వేని నీవు జారజాతుఁడవుగా నొప్పుకొనవలసినది. మంచమును నాకియ్యవలసినది. ఈనిబంధన కొప్పెదవేని నీకు విచిత్ర మొకటి చెప్పెదను వినుము. పూర్వము ఒకానొకభూనాథుని రాజ్యమున కాటకము రాఁగా, ఆతఁడు నాగములవాహనముల తుంపురుల పెంపులతో పంది పెండ్లామువీఁపున సేద్యము సేయించెను, దానం బండినధాన్యములతో సమృద్ధుఁడై యారాజు జనులకు కలిగినకఱవును తీర్చి లోకపూజితుఁ డాయెను.' ఇట్లు నేను చెప్పఁగానే బాలుఁడు పకపక నవ్వుచు ని ట్లనియె:—'నాగములకు వాహనములు మేఘములు, పంది పెండ్లాము భూమి, వరాహముగా నవతరించిన విష్ణువునకు ఆమె ప్రియతమగదా. భూమిలో మేఘోదకముచే ధాన్యము పండెనేని వింతయేమి?' ఇట్లు పలికి ఆబాలధూర్తుఁడు విస్మయావిష్టుని నన్ను వెండియు 'నీకు నేను ఒక యపూర్వ వృత్తముం జెప్పెద, దానితత్త్వ మెఱింగి సత్య మని యొప్పుకొనియెదవేని, ఈమంచమును నీ కిచ్చెదను, తప్పుదువేని నాకు నీవు దాసుఁడవు గావలయు,' ననియెను. అందులకు నే నంగీకరించితిని. అంతట బాలధూర్తుఁడు 'ఓయి ధూర్త

పతీ, ఇందు పూర్వము ఒకబాలుఁడు పుట్టెను, పుట్టినప్పుడే వాఁడు పాదములబరువుచే భూమిని గ్రక్కదలఁజేసెను. అప్పుడే వృద్ధుఁడై లోకాంతరమున పద ముంచెను.' అని వాక్రుచ్చెను. బాలుఁ డిట్లు పలుకఁగా అందులతత్త్వ మెఱుంగనేరక 'ఇది యసత్యము; ఇందు కొంచె మేనియు నిజము లేదు.' అని నేను పరిహసించితిని. అంతట వెండియు నాబాలుఁడు 'ఏమి హరి వామనమూర్తిగా పుట్టినమాత్రాన చరణాక్రాంతయై భూమియెల్లఁ గ్రక్కదలలేదా? అప్పుడే అతఁడు పెరిఁగి స్వర్లోకమున పద ముంపలేదా? మఱి యోడితివి గదా, ఇఁక నీవు నాకు దాసుఁడవు. మనపందెమునకు ఈబాజాఱులో నున్నవా రెల్లరు సాక్షులు. మఱి నే నెటకుఁ బోదునో అటకు నాతోఁగూడ రమ్ము.' అని వచించి ధీరతమెఱయ చేతితో నాబుజముం బట్టుకొనియెను. అచ్చటివా రెల్ల వానిపక్షముగానే సాక్ష్యము చెప్పిరి. అంత నాతఁడు పందెముప్రకారము నన్ను కట్టివేసి తనయనుచరులతోఁగూడ పాటలీపురమునకు తల్లికడకుం గొనిపోయెను. వాని తల్లియు అట్లు వచ్చినపుత్త్రుం గని నాతో 'ఆర్యపుత్త్రా, నేనును నాప్రతిజ్ఞను నెఱవేర్చితిని, నీకు జనించిన నాకుమారునిచే నిన్ను కట్టించి తెప్పించితిని.' అని పలికి ఎల్లరయెదుట సాధ్వీమణి వృత్తాంతమును వివరించెను. అట్లు తనప్రతిజ్ఞచే కోరిక నెఱవేర్చుకొన్న యాసుందరిని పుత్త్రునిచే లోకనింద తప్పించు

కొన్న దానిని అభినందించి బంధువు లెల్ల పండువుం గావించిరి. ఇట్లు నేను కృతార్థుండనై భార్యతోను ఆకుమారునితోను అచ్చట చిరకాల ముండి అనంతర మీయుజ్జయినికి వచ్చితిని.—

మహారాజా, ఇట్లు, భర్తృభక్తలు కులాంగనలు ఈలోకమునం గలరు, ఎల్లస్త్రీలును దురాచారలే అని చెప్పంగూడదు. ఇట్లు మూలదేవుని యీ కథ విని విక్రమాదిత్యుఁడు మంత్రులతోఁ గూడ సంతోషించెను.

ఇట్లామహారాజు ఆశ్చర్యములను చూచుచు వినుచు సద్వీపను సకలమహిని జయించి యేలుచుండెను.

ఇట్లని సంయోగవియోగముల మాటిమాటియున్న విషమశీలునికథను వర్ణించి కణ్వముని మదనమంచుకావిరహ సమయంబున నాతో వెండియు నిట్లనియె.—"ఇవ్విధంబున ఊహింపరానివై వియోగంబులును సమాగమంబులును ప్రాణికోటికి కలుగుచుండును. కావున నీకును, నరవాహనదత్తుఁడా, త్వరలోనే ప్రియతోడ సమాగమము కలుగును. ధైర్యము దాల్పుము, చిరకాలము భార్యాసచివసమన్వితుండవై విద్యాధరచక్రవర్తిపదము ననుభవింతువు.' కణ్వమహాముని చేసినయీయుపదేశంబున ఊటడిల్లి నేను ఆవిరహకాలమును గడపి క్రమముగా భార్యలను విద్యలను విద్యాధరసామ్రాజ్యమునుం బొందితిని. అది యెల్ల వరదుం డయిన శంభుని యనుగ్రహంబున నా కెట్లు లభించెనో, ముందే మీకు వర్ణితముగదా.

ఇట్లు కశ్యపాశ్రమమున నరవాహనదత్తుఁడు తనకథను చెప్పి మునిజనులను మామను హర్షింపఁజేసెను. వర్షాకాలము వచట పుచ్చి తపోవనగతులను మామను మహర్షులను వీడ్కొని భార్యామంత్రిసమేతుఁడై విమానమెక్కి విద్యాధరసైన్యములతో ఆకాశమును గప్పి నైచుచు తరలి క్షణములో తన నివాసమునకు ఋషభాద్రికింబోయి విద్యాధరేంద్రులనడుమ సామ్రాజ్యభోగమనుభవించుచు మదనమంచుకాదేవితోడను రత్నప్రభాదిదేవులతోడను ఒకకల్పకాల సుఖముండెను.

ఇట్లు పూర్వము కైలాసంబున పార్వతీదేవికి తత్ప్రార్థితుఁడై పరమేశ్వరుఁడు చెప్పిన యీబృహత్కథను శాపవశంబున భూలోకమున కాత్యాయనాదిరూపంబుల నవతరించిన పుష్పదంతాదులు భూలోకంబునం బ్రకటీకరించినారు. 'నా నోట వెలువడిన యీకథను ఎవరు చదువుదురో ఆదరంబున విందురో జ్ఞప్తి నుంచుకొందురో, వారు పాపములం ద్రోచి కృతార్థులై మేటివిద్యాధరులై నాలోకమున వసింతురు.' అని ఈకథకు పరమేశ్వరుఁడాసమయంబున వర మొసంగెను.

విషమశీలలంబకము సమాప్తము.

కథాసరిత్సాగరము సమాప్తము.

శ్రీసాతవాహనునివంశమందు సంగ్రామరాజని యొక భూపాలుఁడు జనించెను. ఆయన కశ్మీరదేశము నేలుచుండెను. అతనికుమారుఁడు అనంతుఁ డనుచక్రవర్తి. ఆయన ప్రౌఢుఁ డను త్రిగర్తరాజుకొమార్తెను సూర్యవతిని వివాహమాయెను. ఆసూర్యవతీదేవి కశ్మీరమండలమున నానాదేశసముద్భూతవిప్రశతసేవ్యములుగాను రత్నభృతములుగాను ఆశోపగతార్తిహారులుగాను కట్టించినమఠములకు లెక్క లేదు. ఆమె వితస్తానదీతీరమందు కట్టించిన దేవాలయములు పెక్కులు గలవు. ఆమె అసంఖ్యమణిహేమకృష్ణాజినద్రవిణపర్వతగోసహస్రదానములు ఎన్నియేని చేసెను. ఆమెకుమారుఁడు కలశదేవుఁడు, ఆయన కుమారుఁడు శ్రీహర్షదేవుఁడు. ఆపుత్రపౌత్రులు గలిగిన యాదేవి నిరంతరము శాస్త్రశ్రవణపరిశ్రమమునందుండుటచే ఆమెకు చిత్తవినోదార్థము నానాకథామృతమయ మయిన యీబృహత్కథాసారసంగ్రహమును బ్రాహ్మణోత్తముఁడైన రామదేవుని కుమారుఁడు సోమదేవుఁడు కథాసరిత్సాగర మనుపేర రచియించెను.

ఈ యాంధ్రకథాసరిత్సాగర గద్యప్రబంధము
వేదము - వేంకటరాయశాస్త్రిచేత
విరచింపఁబడినది.